వారం
గత వారంలోని ముఖ్యాంశాల మేళవింపు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 305 పేజీలు : 10+4 వెల : 6.50

పలువురు కార్పొరేషన్ చైర్మన్ల రాజీనామాలు 3లో
టిఎస్‌పిఎస్సీ చైర్మన్‌గా ప్రొ.కోదండరామ్? 6లో

# తేలీతేలని సిఎం?

## కాంగ్రెస్‌లో ఏకాభిప్రాయం రాకపోవడంతో ప్రమాణస్వీకారం వాయిదా

### నిర్ణయాధికారం అధిష్ఠానానికి అప్పగింత
### డికె శివకుమార్ హుటాహుటిన ఢిల్లీకి పయనం
### సోనియాతో ఖర్గే, కెసి వేణుగోపాల్ భేటీ


సోమవారం హైదరాబాద్‌లో సిఎల్పీ సమావేశంలో మాట్లాడుతున్న డికె. చిత్రంలో రేవంత్, భట్టి తదితరులు

**హైదరాబాద్, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి ఎంపిక వ్యవహారం ఉత్కంఠతకు తెరలేపింది. సిఎల్‌పి నేత ఎంపిక చేసే బాధ్యత అదిష్ఠానంకు గెలిచిన ఎమ్మెల్యేలు ఇచ్చారు. సిఎల్‌పి నాయ కుడు ఎవరనేది ఇంకా అధిష్ఠానం ప్రకటించలేదు. సిఎం పేరు అదిగో ఇదిగోఇప్పుడే తొందరలోనే ప్రకటిస్తాం. ఏడుగంటలకు ప్రమాణ స్వీకారం వుంటుంది అని హడావిడిచేశారు. సిఎం ఎవరనేది అదిష్ఠానం ప్రకటించకుండా వాయిదా వేసింది. ఏఐసిసిపరిశీలకుడు కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్‌తో పాటు నలుగురు ఎఐసిసి పరిశీలకులను ఢిల్లీకి రమ్మని హైకమాండ్ పిలవడంతో వారు వెళ్ళిపోయారు. టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డివైపు కాంగ్రెస్ అదిష్ఠానం మొగ్గుచూపిందని ఆయన పేరు ప్రకటన లాంఛనమే అని తొలుత ప్రచారం జరిగింది. తూర్పుజగ్గారెడ్డి మినహా కాంగ్రెస్ పార్టీలోని హేమాహేమీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందటంతో ముఖ్యమంత్రి కుర్చిని ఆశించే ఔత్సాహికుల సంఖ్య ఎక్కువైంది. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సిఎం రేసులో ముందంజలో వుండగా మిగితా నాయకులు ఎన్నిల ప్రచారకార్యక్రమంలో తమ నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమై ముఖ్యమంత్రి పరుగు పందెంలో వెనకబడినారు. రేవంత్‌రెడ్డి 63నియోజకవర్గాలలో 87 సమావేశాలలో పాల్గొని ప్రచారం చేశారు.రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికేను కలిసినట్లు ప్రచారం జరుగుతుండటంతో సిఎల్‌పి సమావేశంకు ముందు కాంగ్రెస్ సీనియర్లు ఉత్తమ్ కుమార్‌రెడ్డి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భట్టివిక్రమార్క, ≫2

# లోక్‌సభకు ముందస్తు?



## 3 రాష్ట్రాల ఘన విజయంతో దూకుడుపై ఉన్న బిజెపి
### హిందీ కీలక రాష్ట్రాలన్నీ కైవసం
### దేశంలో 41% జనాభా ఆ పార్టీ వైపే మొగ్గు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** హిందీబెల్ట్‌లోని కీలక రాష్ట్రాలను భారతీయ జనతాపార్టీ కైవసం చేసుకోవడంతో ఇదే జోష్‌లో సార్వత్రిక ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధం అవుతోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలను ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మెజార్టీస్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. దీనితో దేశంలో ఇపుడు 12రాష్ట్రాలు బిజెపి పరిధిలో ఉంటే కేవలం మూడు మాత్రమే కాంగ్రెస్ అధీనంలో ఉన్నాయి. దేశజనాభాలో 41శాతం బిజెపికే మొగ్గుచూపిస్తున్నట్లు తేలింది. అలాగే 50శాతం జనాభా కూటమి ప్రభుత్వాలకు మద్దతునిస్తున్నారు. ఇపుడు ఈప్రజలనుంచే 2024సార్వత్రిక ఎన్నికలకు మరింత మద్దతు సమీకరించేందుకు యోచిస్తోంది. ఈజోష్‌లోనే లోక్‌సభకు నిర్వహించే ఎన్నికలను మరింత ముందుకు తెస్తే మరిన్ని స్థానాలు గెలుచుకోవచ్చన్న భావన కూడా బిజెపి నేతల్లో వ్యక్తం అవుతోంది. ఇదే అంశంపై బిజెపి హైకమాండ్‌కూడా కసరత్తులుచేస్తోందని వినికిడి. బిజెపి పాలనలోనే ఉన్న మధ్యప్రదేశ్‌ను నిలబెట్టుకోవడం సహజమే అయినా కాంగ్రెస్ పాలనలోని రెండు రాష్ట్రాలను బిజెపి కైవసం చేసుకోవడంపైనే ఇపుడు బిజెపికి ప్రజల్లో మరింత పట్టుపెరుగుతోందన్న భావన పెరుగుతోంది. ఇదే తరుణంలో లోక్‌సభకు ఎన్నికలు మరింతముందుకుతెస్తే జోష్‌లో ≫2

# ఓటింగ్ శాతం పెరిగిన బిజెపి



## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క బిజెపికి మాత్రమే ఓటింగ్ శాతమే పెరిగిందని కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. దాదాపు 14 శాతం ఓటు బ్యాంకును కైవసం చేసుకున్నట్లు వివరించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికలతో పోలిస్తే తమ ఓటు బ్యాంకు వందశాతం పెరిగిందన్నారు. ఎనిమిది స్థానాల్లో విజయం సాధించామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మంచి ఫలితాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేసిందన్నారు. రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ కాంగ్రెస్ అధికారం కోల్పోయిందన్నారు. తెలంగాణనూ కాంగ్రెస్ పార్టీకి పెద్ద మెజారిటీ ఇవ్వలేదన్నారు. కామారెడ్డిలో ముఖ్యమంత్రి, కాబోయే ముఖ్యమంత్రిని ఓడించి చరిత్ర సృష్టించామన్నారు. వెంకటరమణారెడ్డి ఐదేళ్ల పోరాటమే ఈ ఫలితం పట్ల జాతీయ నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. 2024 కేంద్రంలో అధికారంలోకి వచ్చి మోడి హాట్రిక్ సృష్టిస్తారు. నిరాశను దరి చేరనీయకుండా పట్టుదలతో మా లక్ష్యం కోసం ముందుకు సాగుతాం అన్నారు. అధికార కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా బిజెపి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. ఈఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తామన్నారు. వచ్చే ఐదేళ్ల ≫2

# ముంచుతున్న 'మిచౌంగ్'!


చెన్నై ఎయిర్‌పోర్టులో భారీగా చేరిన వరద నీరు


చెన్నైలో వరదనీటిలో కొట్టుకుపోతున్న కార్లు

## తెలంగాణలోని 13 జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్

### ముంచెత్తనున్న వాన, దాదాపు 50 కి.మీ. వేగంతో ఈదురు గాలులు
### ఆంధ్ర, తమిళ కోస్తా అతలాకుతలం
### చెరువును తలపించిన చెన్నై ఎయిర్‌పోర్టు
### తమినాట భారీ వర్షాలకు ఏడుగురి మృతి

**హైదరాబాద్ / విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన మి చౌంగ్ తుపాన్ ప్రభావం కారణంగా తెలంగాణలో ఒక మోస్తరు నుండి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ తుపాను ప్రభావంతో రెండు రోజు పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 13 జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. తెలంగాణలో ప్రధానంగా కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, నల్లగొండ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే వీలుందని, ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసినట్లు వెల్లడించింది. ఈజిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు, గంటలకు 40 కిలో మీటర్ల నుండి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేసింది. అలాగే రాష్ట్రంలోని భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు, గంటకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలలతో కూడిన వర్షాలు కురిసే వీలుందని తెలియచేసింది. అలాగే 5వ తేదీన రాష్ట్రానికి ఆరెంజ్ అలెర్ట్ ఉంటుందని పేర్కొంది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సూర్యాపేట్ జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు, ≫2



# మిజోరంలో జడ్పీఎం హవా

## 27 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటుకు రెడీ

**ఐజ్వాల్, డిసెంబరు 4:** ఈశాన్య రాష్ట్రం మిజోరమ్‌లో ప్రాంతీయ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. బిజెపి, కాంగ్రెస్‌లను వెనక్కినెట్టి జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్(జడ్‌పిఎం) అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసే మెజార్టీ స్థానాలు గెలుచుకుంది. మొత్తం 40 స్థానాల్లో 27 స్థానాలను జడ్‌పిఎం గెలిచింది. ముందునుంచి ఫ్రంట్‌రన్నర్‌గా ఉన్న మిజోనేషనల్ ఫ్రంట్‌కు 10స్థానాలుమాత్రమేలభించాయి. బిజెపికి రెండు స్థానాలురాగా కాంగ్రెస్ ఒకే ఒక్క స్థానంలో గెలిచి తన ఉనికిని కాపాడుకుంది. 21స్థానాల మెజార్టీ మార్కును జడ్‌పిఎం దాటి ఎక్కువ స్థానాలు సాధించడంతో ఇపుడు ఈశాన్య రాష్ట్రంలో జడ్‌పిఎం ప్రభుత్వం రాబోతోంది. రెండుపర్యాయాలు రాష్ట్రాని పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఒకే ఒకనకస్థానం లభించి అందరినీ ఆశ్చర్యపరిచింది. మాజీ ఐపిఎస్ అధికారి అయిన జడ్‌పిఎం చీఫ్ ముఖ్యమంత్రి అభ్యర్థి లాల్దుహోమా, స్టార్ ఇండియన్ ఫుట్‌బాలర్ జెజెలాల్‌పెఖ్లువాలు కూడా విజేతలుగా నిలిచారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జెఓరాంతంగా తన ఐజ్వాల్‌ఈస్ట్ వన్ సీటును కోల్పోయారు. డిప్యూటి చీఫ్ మినిష్టర్ తాన్లుయియా, కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు లాల్‌స్వాతావంటివారు ఓటమి పాలయిన వారిలో ఉన్నారు.

# కొత్త సర్కార్‌కు సహకరిద్దాం


ఫామ్‌హౌస్‌లో సోమవారం కొత్త ఎమ్మెల్యేలతో భేటీ అయిన కెసిఆర్. చిత్రంలో పోచారం

## ఎమ్మెల్యేలతో బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయన్ని కలిసిన కొత్త ఎమ్మెల్యేలు, నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్4:** కొత్త ప్రభుత్వానికి మనం సహకరిద్దామని బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీశ్రేణులకు దిశానిర్దేశంచేశారు. అసెంబ్లీఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలు సోమవారం మధ్యాహ్నం తర్వాత ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెలిచిన ఎమ్మెల్యేలను కెసిఆర్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల ఫలితాలపై సమీక్షించారు. ప్రజా తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించి,ప్రజాసేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిద్దామని, ఏం జరురుగుతుందో వేచిచూద్దామని సూచించారు. రాజ్యాంగ బద్దంగా జనవరి 16వ తేదీ వరకు మన ప్రభుత్వం కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ ప్రజల తీర్పు నేపథ్యంలో హుందాగా తుప్పుకున్నట్లు చెప్పారు. త్వరలో తెలంగాణభవన్‌లో పార్టీసమావేశం ఉంటుందని, ఫలితాలపై సమీక్షఉంటుందని వెల్లడించారు. త్వరలో పార్టీశాసనసభ పక్ష నేతను ఎన్నుకుందామన్నారు. కెసిఆర్‌ను కలిసిన వారిలో హరీశ్‌రావు, తలసానిశ్రీనివాస్ యాదవ్, సబితాఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, దానం నాగేందర్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, కడియంశ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేశ్,డాక్టర్ సంజయ్, సునీతాలక్ష్మారెడ్డి, లాస్యనందిత, చింతాప్రభాకర్,ప్రకాశ్‌గౌడ్, ఎంపీరంజిత్‌రెడ్డి,ఎమ్మెల్సీలు,ఇతరు నేతలుఉన్నారు.ఈసందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం నుంచి మూడోసారి విజయం సాధించిన బిఆర్ఎస్ అధినేతకు ఒంటేరు ప్రతాప్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

**తెలంగాణ భవన్ కేంద్రంగా ప్రజలకు అందుబాటులో ఉంటాం: కెటిఆర్**

పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ అనేక అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గుర్తు చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ముఖ్యనేతలు, కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో వారు సమావేశమయ్యారు. ఎన్నికల ఫలితంగా ప్రజలు మరో పార్టీకి అవకాశం ఇచ్చినా... బిఆర్ఎస్ గౌరవ ప్రదమైన స్థానాలను కట్టబెట్టుకుందని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష బాధ్యతను విజయవంతంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యేలు, నేతలతో చెప్పారు. బిఆర్ఎస్ నాయకత్వంపై సానుకూల స్పందన వస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోతుందని అనుకోలేదంటూ అన్ని వర్గాల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయని పార్టీ నేతలు కెటిఆర్ దృష్టికి తెచ్చారు. త్వరలోనే బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని వారికి కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ కేంద్రంగా ప్రజలకు అందుబాటులో ఉంటామని ≫2



2లో గుండెపోటుతో జనగామ జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మృతి

# ముగిసిన 'కోడ్'

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్4:** తెలంగాణలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఎత్తివేసింది. ఎన్నికల ప్రక్రియ ముగియడంతో తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్,రాజస్తాన్,చత్తీస్‌గఢ్‌లోనూ ఎన్నికలకోడ్‌ను ఈసీ ఎత్తివేసింది. దీంతో అసెంబ్లీ ఎన్నికలకోడ్ ముగిసినట్లయింది. తెలంగాణ ఎన్నికలకు అక్టోబర్ 9న షెడ్యూల్ వెలువడిన సంగతి తెలిసిందే. నవంబర్ 3న ఎన్నికల ప్రకటన జారీ కాగా. 10వ తేదీ వరకు నామి నేషన్ పత్రాలను స్వీకరించారు. 13న నామినేషన్ పత్రాల పరిశీలన జరగింది. 15న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 30న పోలింగ్ జరిగింది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఇలా దాదాపు రెండు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఫలితాలు వెలువడం తో ఎన్నికల కోడ్ ఎత్తివేసినట్లు ఈసీ ప్రకటించింది. ఎత్తివేత తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో,బిఆర్ఎస్ 39 స్థానాల్లో,బిజెపి 8 స్థానాల్లో,మజ్లీస్ 7 స్థానాల్లో సిపిఐ ఒక స్థానంలో గెలుపొందాయి.

# సాగర్ వద్ద పూర్వస్థితిని పునరుద్ధరించండి

## కెఆర్ఎంబిని కోరిన తెలంగాణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్4:** నాగార్జునసాగర్ వద్ద నవంబర్ 28కి ముందున్నపరిస్థితిని పునరుద్దరించాలని తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కెఆర్ఎంబీ) చైర్మన్‌కు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ సోమవారంనాడు లేఖ రాశారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సాగర్‌ను తెలంగాననే నియంత్రించాలని ఈఎన్సీ పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా నవంబర్ 28వ తేదీకి ముందున్న పరిస్థితిని పునరుద్దరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణాబోర్డుకు విజ్ఞప్తిచేశారు.డ్యాంవద్ద సిఆర్పీఎఫ్ బలగాల మోహరింపునకు తెలంగాణ ప్రభుత్వం సహకరించినట్లు తెలిపారు.

# 3వ అసెంబ్లీ ఏర్పాటుకు సిద్ధం


సోమవారం గవర్నర్ తమిళిసైకి ఎమ్మెల్యేల జాబితా అందజేస్తున్న సిఇఒ వికాస్‌రాజ్

## గెజిట్ నోటిఫికేషన్ జారీ
### గెలిచిన 119 మంది అభ్యర్థుల జాబితాను గవర్నర్‌కు సమర్పించిన సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్4:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ముగియడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మూడో శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. గవర్నర్ తమిళిసైకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్‌రాజ్, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాశ్ కుమార్ నేతృత్వంలోని బృందం ఈ గెజిట్‌ను అందజేసింది. గెలుపొందిన 119ఎమ్మెల్యేల జాబితాను కూడా గవర్నర్‌కు వికాస్‌రాజ్ అందజేశారు. 119మంది ఎమ్మెల్యేల ఎంపికను గవర్నర్ ధృవీకరించారు. ఈమేరకు రాష్ట్ర కేబినెట్ చేసిన సిఫార్సుల మేరకు రెండో శాసనసభను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రద్దు చేశారు. ఈమేరకుగవర్నర్ సర్క్యులర్‌ను జారీచేశారు. అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు రాజ్‌భవన్‌కు వెళ్లి,ప్రస్తుత అసెంబ్లీరద్దు తీర్మాన పత్రాన్ని గవర్నర్‌కు అందించారు.దీంతో తెలంగాణ మూడో అసెంబ్లీ ఏర్పాటైంది. ఇక రాష్ట్రంలో కొత్త ముఖ్యమంత్రికి సంబంధించిన ప్రమాణ స్వీకార ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది. ఈసీ బృందం గవర్నర్‌ను కలవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం కూడా గవర్నర్‌ను కలిసి కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన వారి పేరును గవర్నర్‌కు నివేదించి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. తర్వాత సిఎల్పీ నేతకు డిజిగ్నేటెడ్ సిఎం హోదా ఇచ్చి ప్రమాణ స్వీకారానికి గవర్నర్ ఆహ్వానిస్తారు. మరోవైపు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కోసం రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కార్యక్రమం కోసం అవసరమైన టెంట్లు, కుర్చీలు సహా ఇతరత్రా సామాగ్రిని ఇప్పటికే తరలించారు. జిఏడి. ఆర్ అండ్ బీ, జిహెచ్ఎంసీ సహా ఇతర శాఖల అధికారులు అవసరమైన కసరత్తు చేశారు.



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సిఎల్పీ సమావేశం దృశ్యం

# తేలీతేలని సిఎం?

≫ దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో డికె శివకుమార్ భేటీ అయ్యారు. రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికెను కలిసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ భేటి అనంతరం వీరంతా సిఎల్పీ సమావేశం కోసం ఎల్లా హోటల్‌కు బయలు దేరారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక బాధ్యత ఇస్తూ సిఎల్పీ తీర్మానం చేయగానే ఈ అంశంను ఏఐసిసి పరిశీలకులు మల్లికార్జునఖర్గేకు తెలిపారు. సిఎం అభ్యర్థి పేరును హైకమాండ్ వెంటనే ప్రకటిస్తుందని ఆ వెను వెంటనే సాయంత్రం ఏడుగంటలకు ముఖ్యమంత్రితో పాటు నలుగురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని హడావిడి చోటు చేసుకుంది. మరోవైపు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం ఏర్పాట్లు చకచక జరిగింది. టెంట్లు, మైకులు కుర్చీలు పెద్ద ఎత్తున రాజ్‌భవన్‌కు చేర్చారు. సాధరణ పరిపాలన శాఖ ఆర్‌అండ్ బి, జిహెచ్ఎంసి అధికారులు ప్రమాణస్వీకారానికి అవసరమైన హంగులు ఏర్పాటుచేశారు. సిఎం ప్రమాణస్వీకారం వాయిదా పడిందని తెలియగానే డిజిపి, ప్రోటోకాల్, ఇండస్ట్రీ ఇతర శాఖల అధికారులు రాజ్‌భవన్‌నుంచి వెళ్ళి పోయారు. సోనియాగాంధీ ఇంట్లో జరిగే పార్లమెంటు వ్యూహరచన సమావేశం కంటే ముందే సిఎం అభ్యర్థి ప్రకటన వెలువడుతుందని ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన వెలువడలేదు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే సందిగ్ధత కొనసాగుతోంది. రేవంత్‌రెడ్డి తోపాటు మంత్రులుగా సీతక్క, భట్టివిక్రమార్క, ప్రమాణస్వీకారం చేయనున్నారనే వార్తలతో మాజీ పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అలక బూనారు. తనకు ఇప్పుడే మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారని ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో పార్లమెంటు వ్యూహరచన సమావేశంలో తెలంగాణ అంశమే చర్చకు రాలేదని జయరాం రమేష్ తెలిపారు. ఏఐసిసి పరిశీలకులు ఢిల్లీకి రాగానే వారితో చర్చిస్తారని రమేష్ విలేకరులకు తెలిపారు. పరిశీలకుల తో సంప్రదింపులు జరిపి అధిష్టాన నిర్ణయం ప్రకటిస్తారు. పార్లమెంటు వ్యూహరచన సమావేశం అనంతరం తెలంగాణ అంశంపై మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్ సోనియాగాంధీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఇంతలో ఓవైపు రేవంత్‌రెడ్డి అభిమానులు కూడా పెద్ద ఎత్తున సాయంత్రం ఐదున్నర వరకు రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. సిఎం ప్రమాణస్వీకారం వాయిదా పడిందని తెలియడంతో సిఎం రేవంత్ అంటూ నినాదాలు చేస్తూ అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రాజ్‌భవన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు బలవంతంగా ఖాళీ చేయించాల్సి వచ్చింది. రాజ్‌భవన్ వద్ద కార్యకర్తలు హంగామా సృష్టించారు వారిని అదుపు చేయడం పోలీసులకు కూడా కష్టమైంది. ఏఐసిసి సిఎల్పీ నేత ఎవరనేది తేల్చలేదు. మంగళవారం ఉదయం వరకు ఉత్కంఠత నెలకొనే అవకాశం వుంది. సిఎం ఎవరనేది తేల్చేందుకు శివకుమార్ వెంట నలుగురు ఏఐసిసి పరిశీలకులు ఢిల్లీ వెళ్లారు. కాగా, సిఎల్పీ నాయకుడి పేరు ప్రకటన ఆలస్యం కావడమంటూ ఏమిలేదని కాంగ్రెస్‌కు ఒక విధానం వుంటుందని తెలంగాణ ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే మీడియాకు తెలిపారు. ఎమ్మెల్యేల అభిప్రాయం ఏఐసిసి అధ్యక్షుడికి తెలిపాం. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సరైన వ్యక్తిని ఎంపిక చేసి ప్రకటిస్తారని ఠాక్రే తెలిపారు.

**తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ 7న ప్రమాణస్వీకారం?!**

తెలంగాణ ముఖ్యమంత్రిగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ పేరును అధిష్ఠానం ఖరారు చేసిందని ఈనెల 7న ఉదయం 10గంటలకు ప్రమాణస్వీకారం చేయబోతున్నారని రేవంత్ సన్నిహితవర్గాలు చర్చించుకుంటున్నాయి. మంగళ,బుధవారాలు మంచి రోజులు కావని డిసెంబర్ 7న పూర్తి మంత్రి మండలితో ఆయన కొలువుదీరనున్నారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణ సిఎల్పి నేత ఎంపిక మంగళవారం జరిగే అవకాశం వుందని జైరాం రమేష్ ఢిల్లీలో విలేఖరులకు తెలిపారు.

## విశాఖలో ఉధృతమైన హోరుగాలులు

### ఎగసిపడుతున్న అలలు

**తీరం వెంబడి గంటకు 80 నుంచి 100 కి.మీల వేగంతో గాలులు**

**విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచాంగ్ తుపాను ప్రభావం విశాఖను అలుముకుంది. ఈ తుపాను వాయుగుండం ప్రభావంతో గాలులు ఆదివారం రాత్రి నుంచి ప్రారంభమయ్యాయి.ఆదివారం తుపాను బలపడడంతో గాలులు తీవ్రత అధికమైంది. గాలుల తీవ్రత ఆదివారం రాత్రి నుంచి హోరున వీస్తూనే ఉన్నాయి. సోమవారం నాటికి తీవ్ర తుపానుగా మారడంతో ఈదురుగాలులు తీవ్రత మరింత పెరిగింది. ప్రస్తుతం గంటకు 45-55 కి.మీ.ల వేగంతో జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులు వీస్తున్నాయి. సోమవారం ఉదయం నుంచి గాలులు తీవ్రతతో చలి వాతావరణం నెలకొంది. పగటి పూట మేఘాలు ఆవరించాయి. తీరం వెంబడి బలమైన గాలులు వీయడంతో సముద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి. మంగళవారం వీటి వేగం 80నుంచి 100 కి.మీలకు చేరుకుంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. మరోవైపు మిచాంగ్ తుపాన్ మంగళవారం తీరాన్ని దాటనున్నది. అనంతరం అది ఉత్తరాంధ్ర వైపు కదులుతుంది. ఆరవ తేదీవరకు తీవ్రవాయుగుండం, వాయుగుండం, అల్పపీడనంగా క్రమంగా బలహీన పడుతూ ఉత్తరాంధ్ర వరకు పయనించనున్నదని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావం కూడా విశాఖపై ఎక్కువగానుంటుంది. తుపాన్ ప్రభావంతో సోమవారం నుంచి ఉమ్మడి జిల్లాలో వర్షాలు ప్రారంభమయ్యాయి. ఐఎండీ నివేదిక ప్రకారం సోమ, మంగళ, బుధవారాల్లో విశాఖతోపాటు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఈదురుగాలులకు చలిగాలులు కూడా తోడై శీతల వాతావరణాన్ని ఉధృతం చేస్తోంది. మరో వైపు సముద్రంలో వేటవేటకు బోట్లు తీరానికి చేరుకుంటున్నాయి. బలమైన ఈదురుగాలులతోపాటు అలలు ఎగిసి పడుతున్నందున వేటకు వెళ్లవద్దని ఇప్పటికే ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వేట సాగిస్తున్న బోట్లన్నీ సోమవారంనాటికి తీరానికి చేరుకున్నాయి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 248920
2nd Prize Rs.7000/- 75115
3rd Prize Rs.3500/-
13745 16263 25460 31186 35192
40229 45086 49130 64553 70306
4th Prize Rs.200/-
1760 3041 4027 4913 5362 6496 7322
7613 8702 9001
5th Prize Rs.100/-
1447 1638 1651 3301 3878 3918 6057
7182 7675 7907
6th Prize Rs.50/-
0005 1895 3460 5140 6722 8091 9318
0191 2006 3648 5348 6953 8165 9436
0212 2014 3870 5635 6998 8181 9459
0243 2113 4007 5747 7102 8285 9569
0458 2236 4054 5811 7171 8356 9656
0484 2297 4188 5849 7199 8624 9803
0738 2356 4311 5886 7204 8682 9854
0957 2543 4467 5889 7208 8700 9889
0982 2629 4613 5978 7375 8718 9895
1034 2643 4756 6129 7481 8780 9908
1094 2865 4768 6175 7945 8817
1288 2932 4813 6256 7961 8987
1629 2933 4831 6355 8019 9025
1680 3020 4981 6538 8029 9216
1766 3310 5048 6541 8062 9233

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 391978
2nd Prize Rs.7000/- 26209
3rd Prize Rs.3500/-
07268 07350 19096 27016 34503
42550 44929 46424 51770 60252
4th Prize Rs.200/-
0268 2036 3264 6148 7112 7387 7435
7682 9384 9970
5th Prize Rs.100/-
0728 1580 1769 3589 5021 6950 7543
7561 8502 9251
6th Prize Rs.50/-
0072 2463 3587 4716 6269 7823 9016
0124 2628 3614 4812 6530 8047 9049
0205 2647 3650 4985 6555 8172 9090
0776 2683 3675 5368 6741 8175 9132
0915 2795 3699 5437 6879 8201 9255
0964 2837 3933 5532 6999 8302 9391
1142 2899 3956 5617 7007 8355 9710
1200 3026 3974 5623 7017 8427 9724
1528 3049 4047 5709 7089 8448 9858
1577 3168 4057 5741 7326 8459 9964
1586 3282 4258 5749 7336 8702
2018 3314 4461 5884 7372 8703
2094 3453 4499 5967 7575 8795
2132 3461 4607 6038 7660 8832
2146 3549 4624 6219 7750 8887

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 449273
2nd Prize Rs.7000/- 78595
3rd Prize Rs.3500/-
07997 26979 39125 41786 51810
53939 57310 69870 99107 99138
4th Prize Rs.200/-
0072 0238 0699 1988 2119 3132 5132
7723 8392 8556
5th Prize Rs.100/-
0222 0405 1052 1993 2173 6287 6365
8759 8992 9740
6th Prize Rs.50/-
0070 2020 3432 4664 5779 7129 8722
0399 2203 3545 4844 5824 7139 8921
0488 2223 3796 4915 5863 7174 8952
0685 2242 3890 4925 5948 7328 9074
0763 2375 3893 4942 5979 7512 9147
0842 2514 3913 4973 6001 7701 9187
0933 2638 3972 5030 6106 7709 9281
1003 2734 3996 5296 6193 7735 9345
1021 2736 4085 5349 6391 7765 9370
1229 2783 4276 5448 6488 7890 9450
1311 2792 4301 5518 6545 8017
1631 2869 4411 5546 6600 8285
1797 3016 4431 5682 6714 8324
1940 3262 4463 5689 6844 8344
1971 3337 4573 5767 7079 8621

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 779365
2nd Prize Rs.7000/- 62557
3rd Prize Rs.3500/-
27047 30899 35149 36779 51489
70347 72187 74822 82223 97154
4th Prize Rs.200/-
0234 0896 1296 1743 6481 6807 7342
7968 9059 9520
5th Prize Rs.100/-
1106 1877 2358 2820 2967 3160 4970
6774 8008 9003
6th Prize Rs.50/-
0118 1688 2966 4994 7382 8437 9697
0279 1717 3289 5073 7399 8609 9706
0295 1896 3393 5210 7487 8746 9716
0309 2015 3773 5585 7553 8867 9753
0313 2131 3797 5708 7565 8946 9767
0387 2144 3826 5720 7600 9122 9825
0599 2179 4038 5812 7814 9132 9868
0804 2238 4139 5977 7831 9158 9891
0807 2346 4180 6099 7868 9356 9934
1221 2386 4185 6120 7895 9402 9961
1356 2428 4301 6134 8021 9418
1389 2669 4403 6550 8099 9436
1464 2795 4462 6993 8108 9443
1498 2822 4727 7127 8301 9626
1682 2915 4864 7159 8320 9650

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 561852
2nd Prize Rs.7000/- 19920
3rd Prize Rs.3500/-
09198 11567 31083 32588 55372
66875 76993 81649 84782 97751
4th Prize Rs.200/-
2716 2816 2967 6306 7332 7467 7837
8587 9130 9787
5th Prize Rs.100/-
0276 2886 2941 3226 4026 6823 7889
8865 9140 9921
6th Prize Rs.50/-
0085 1547 3590 4554 5901 7706 9072
0218 1591 3694 4741 6120 7968 9120
0330 1602 3695 4776 6236 8040 9141
0595 1690 3822 4883 6345 8118 9377
0749 1702 3867 5022 6604 8338 9398
0759 1746 3869 5129 6748 8376 9461
1101 1895 3957 5198 6780 8483 9541
1122 1924 3982 5240 6841 8590 9646
1229 1931 3990 5296 6886 8869 9760
1288 1970 4196 5421 6887 8872 9818
1305 2460 4201 5432 6912 8928
1374 2561 4222 5548 7030 8987
1454 2609 4231 5560 7240 8993
1478 2710 4375 5614 7546 9019
1488 3543 4542 5759 7688 9058

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 831467
2nd Prize Rs.7000/- 17470
3rd Prize Rs.3500/-
03902 07060 07120 31291 70250
75351 76047 81731 83239 84221
4th Prize Rs.200/-
0645 2521 5014 5168 6455 6964 7520
8123 8323 8745
5th Prize Rs.100/-
2312 2501 3749 3797 4286 5521 7731
8470 8558 8586
6th Prize Rs.50/-
0009 1757 2983 4362 5501 7148 9060
0278 1790 2991 4590 5595 7270 9200
0301 1793 3077 4638 5654 7700 9215
0325 1879 3080 4665 5846 7789 9365
0417 1892 3207 4708 6067 7797 9388
0458 2310 3252 4787 6167 7819 9577
0711 2383 3349 4823 6269 7943 9829
0765 2427 3526 4835 6311 8012 9898
0811 2510 3781 5011 6383 8177 9929
0959 2577 3893 5085 6386 8288 9953
1316 2687 4023 5090 6388 8292
1393 2781 4143 5139 6746 8851
1402 2785 4202 5336 6767 8936
1425 2848 4204 5424 6805 9038
1680 2864 4297 5456 7133 9053

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 746103
2nd Prize Rs.7000/- 22589
3rd Prize Rs.3500/-
05681 30584 34392 64744 65503
66421 85559 89113 91929 96544
4th Prize Rs.200/-
0913 2159 3073 4578 4962 5339 5990
6400 7657 9378
5th Prize Rs.100/-
0435 1009 1208 2681 4243 5018 6891
7368 8027 8672
6th Prize Rs.50/-
0057 1263 2547 4136 5629 7626 9354
0155 1311 2850 4229 5667 7761 9477
0229 1355 2881 4263 5850 7782 9595
0380 1765 3019 4527 6030 8024 9628
0381 1795 3110 4549 6240 8079 9646
0406 1821 3197 4628 6288 8229 9721
0592 1849 3233 4638 6444 8283 9776
0653 1903 3354 4683 6517 8383 9782
0684 2029 3398 4913 6813 8428 9790
0838 2047 3410 4973 6906 8649 9959
0855 2102 3445 5011 6943 8665
0943 2112 3624 5278 7052 8776
1096 2333 3896 5436 7139 8940
1168 2349 4027 5540 7174 9137
1216 2418 4029 5572 7425 9189

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 697522
2nd Prize Rs.7000/- 07545
3rd Prize Rs.3500/-
03031 11741 17628 39277 57410
60051 62027 85291 92283 95586
4th Prize Rs.200/-
0394 0454 2202 2236 3125 4189 6168
7245 9926 9990
5th Prize Rs.100/-
0187 1265 2637 2930 3565 5304 7098
7748 7827 8243
6th Prize Rs.50/-
0085 1980 3240 4849 6998 8025 9249
0288 2013 3342 4895 7088 8087 9269
0369 2016 3467 5042 7108 8110 9336
0389 2060 3492 5151 7120 8131 9362
0408 2112 3607 5488 7144 8500 9536
0453 2124 3880 5618 7336 8626 9558
0580 2139 3940 5664 7387 8661 9694
0609 2173 4234 6151 7438 8667 9729
0626 2191 4255 6238 7473 8684 9768
0632 2379 4406 6285 7477 8775 9974
0656 2718 4411 6287 7592 8905
0686 2901 4617 6315 7719 8952
0853 2943 4696 6337 7901 9015
1309 3184 4706 6391 7951 9056
1508 3210 4782 6861 7959 9065

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 128413
2nd Prize Rs.7000/- 24963
3rd Prize Rs.3500/-
06062 08952 21304 27572 43366
46160 59701 67544 75811 82956
4th Prize Rs.200/-
0170 0455 0747 0878 2513 5004 6351
7231 7795 8891
5th Prize Rs.100/-
0418 4014 4040 4171 4544 6544 6576
6898 8779 9224
6th Prize Rs.50/-
0173 1542 3634 5140 6934 8265 8999
0240 1612 3679 5329 7013 8454 9206
0255 1835 3886 5349 7071 8455 9241
0597 1991 3957 5356 7083 8474 9419
0614 2555 4013 5433 7313 8506 9426
0708 2653 4019 5645 7333 8509 9437
0718 2662 4036 5691 7342 8596 9473
0724 2819 4056 5763 7476 8649 9545
0768 2853 4277 5932 7577 8651 9555
0800 2914 4282 6072 7768 8711 9620
0869 2980 4468 6370 7811 8725
0929 3026 4503 6483 7874 8738
1067 3322 4532 6677 7970 8776
1397 3426 4624 6753 8089 8796
1501 3478 5072 6873 8196 8873

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 938924
2nd Prize Rs.7000/- 54517
3rd Prize Rs.3500/-
02404 10551 37776 54294 61331
63811 64627 72946 93423 98991
4th Prize Rs.200/-
1487 2032 2207 2410 2783 3219 4422
5663 6016 6583
5th Prize Rs.100/-
1281 4218 4748 5415 5636 5931 7277
7279 7978 9487
6th Prize Rs.50/-
0346 1935 3454 4389 5746 7309 8312
0546 1940 3578 4421 5754 7360 8494
0603 1992 3938 4550 5785 7405 8709
0735 2081 3947 4615 5799 7534 8729
0758 2095 3951 4682 5800 7567 8868
0973 2172 4008 4691 5838 7664 8956
0985 2535 4049 4902 6003 7726 9254
1025 2554 4135 5051 6142 7743 9296
1050 2620 4198 5104 6242 7954 9337
1242 2745 4267 5174 6312 7987 9678
1245 2860 4271 5444 6459 8001
1403 2868 4287 5533 6508 8010
1417 2948 4342 5660 6756 8016
1561 2955 4372 5681 6926 8047
1738 3110 4375 5714 7004 8225

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 187749
2nd Prize Rs.7000/- 76852
3rd Prize Rs.3500/-
19238 19750 21182 21404 32169
32597 32798 43591 54722 65937
4th Prize Rs.200/-
0420 0781 0945 2267 2304 3215 3525
3881 9807 9893
5th Prize Rs.100/-
0663 1335 1359 2247 2650 2812 3590
8629 8734 9843
6th Prize Rs.50/-
0001 1638 2595 4653 6662 7967 9372
0099 1639 2697 4680 6706 8008 9395
0101 1782 2804 4715 6930 8009 9425
0110 1862 2897 4753 6942 8038 9538
0169 1866 2913 4797 6957 8308 9575
0204 1902 2985 4973 6977 8314 9705
0364 2027 3052 5039 7093 8348 9721
0422 2056 3251 5086 7119 8400 9773
0443 2074 3379 5303 7135 8495 9813
0648 2305 3538 5471 7232 8684 9925
0871 2386 3725 5477 7391 8686
1121 2403 3729 6113 7464 8993
1158 2423 3836 6277 7707 9143
1323 2428 3856 6464 7884 9310
1396 2480 3976 6628 7932 9341

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 475453
2nd Prize Rs.7000/- 86387
3rd Prize Rs.3500/-
18700 29592 31703 42241 53435
64215 75700 86843 97205 97999
4th Prize Rs.200/-
0040 1114 2203 2459 3591 3860 5278
5642 6648 8243
5th Prize Rs.100/-
1564 2616 5178 5637 5663 5878 7311
8112 8712 8917
6th Prize Rs.50/-
0108 1568 3226 4646 6278 7273 9002
0473 1815 3305 4721 6303 7278 9059
0480 1844 3436 4951 6503 7489 9061
0686 1846 3554 5022 6515 7558 9183
0716 2108 3762 5201 6530 7564 9184
0852 2136 3834 5364 6579 7678 9209
0853 2154 4063 5383 6681 7792 9213
0945 2223 4105 5387 6683 8014 9214
0956 2344 4130 5388 6759 8088 9264
1016 2512 4259 5399 6820 8403 9434
1037 2595 4290 5657 6923 8436
1118 2623 4405 5697 6943 8461
1193 2652 4436 5969 7135 8537
1250 3104 4551 5987 7222 8925
1397 3111 4578 6187 7253 9000

# గుండెపోటుతో జనగామ జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మృతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తేలిన కొన్ని గంటల్లోనే జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. జనగామ జిల్లాపరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి (48) గుండెపోటుతో సోమవారం సాయంత్రం మరణించారు. తీవ్ర అస్వస్థతకు గురైన సంపత్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో ఆయన అభిమానులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. సంపత్‌రెడ్డి 1975లో చిల్పూర్ మండలం రాజవరంలో జయపాల్‌రెడ్డి-సుకన్య దంపతులకు జన్మించారు. ప్రస్తుతం పాగాల సంపత్‌రెడ్డి జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పటికే పార్టీ ఓటమి భారంతో ఉన్న పార్టీ శ్రేణులకు సంపత్‌రెడ్డి మరణవార్త వారిని షాక్‌కు గురిచేసింది. నేడు ఆయన స్వగ్రామం చిల్పూర్ మండలం రాజవరంకు కేసీఆర్ రానున్నారు. ప్రాథమిక విద్యను రాజవరంలో పూర్తిచేసి 8,9వ తరగతులను హన్మకొండలో చదివాడు. 10వ తరగతి, ఇంటర్ స్టేషన్‌ఘన్‌పూర్‌లో చదివి బీకాం హైదరాబాద్‌లో చదివి హన్మకొండలో ఐటీఐ చేశాడు. కాంట్రాక్టర్‌గా మారి కొంతమందికి ఉపాధి కల్పించాలనే భావనతో ప్రత్యేకంగా ఐటీఐ కోర్సు తీసుకున్నారు. కాంట్రాక్టర్‌గా జీవితాన్ని ప్రారంభించిన సంపత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొని ఇప్పటి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉద్యమ సమయంలో పలుసార్లు జైలుకు కూడా వెళ్లాడు. ఐతే ఇదే మండలం నుంచి 2019లో జడ్పీటీసీగా పోటీచేసి గెలిచి జనగామ జడ్పీచైర్మన్‌గా పీఠం ఎక్కారు. అనంతరం హన్మకొండకు ఇల్లు కట్టుకుని కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. అదే క్రమంలో 2022లో పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డిని నియమించింది. ఈయన ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన జనగామకు రావడంలో సంపత్‌రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఆయన మరణం జిల్లా ప్రజలందరిని కలచివేసింది. భార్య సుజాత, కుమార్తె సంజనారెడ్డి ఉన్నారు.కాగా, 2012లో సంపత్‌రెడ్డికుమారుడు సాయి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఇప్పుడు సంపత్‌రెడ్డి మరణం జిల్లాప్రజలను తీవ్రంగా కలచివేసింది.

# ఓటింగ్ శాతం పెరిగిన బిజెపి

≫ క్రియాశీల, నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తామన్నారు. కేంద్ర, బిజెపిపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్లు ఫాంహౌజ్‌కు వెళ్లారు. ఢిల్లీకి వెళ్లి అధిష్టానానికి అన్ని విషయాలు వివరిస్తాం అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశ భవిష్యత్తును నిర్ణయించేవి. పార్లమెంటు ఎన్నికల కోసం ప్రతి ఒక్కరి సహాయం తీసుకుంటామన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో విజయం సాధిస్తామనే విషయంలో దేశంలో ఎవరికి ఎటువంటి అనుమానం లేదన్నారు. 2018లో ఒక సీటు సాధించి, 6.9శాతం ఓట్లతో ఉన్నటువంటి బిజెపి, ఐదు నెలల్లో నాలుగు పార్లమెంటు స్థానాలకు 19శాతం ఓటింగ్ శాతం పెంచుకుని నాలుగు ఎంపి సీట్లను గెలచుకుందన్నారు. అదే పట్టుదలతో పార్లమెంటు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలు ఒక నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలే బిజెపి గుండె చప్పుడుగా వినిపించే పార్టీగా బిజెపి పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఏ విధంగా అంకిత భావంతో పనిచేశామో, అదేవిధంగా పనిచేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందని, ఎటువంటి వివక్ష చూపకుండా ముందుకెళ్తామన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును బిజెపి పార్టీ గౌరవిస్తుందన్నారు. మేము ఐదేళ్లుగా చేసిన పోరాటం కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరినప్పటికీ అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో అద్భుతమైన ఫలితాలు తీసుకొచ్చే విధంగా పనిచేస్తామన్నారు. త్వరలో అన్ని స్థాయిలో సమీక్షలు నిర్వహించుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు.

# కొత్త సర్కార్‌కు సహకరిద్దాం

≫ ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టులో అభ్యర్థుల ప్రకటన వెలువడిన దగ్గర నుంచి 100 రోజులుగా పార్టీ నాయకులు,కార్యకరర్తలు ఎంతో కృషి చేశారని కెటిఆర్ పేర్కొన్నారు. వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికలో ఆశించిన ఫలితం రాలేదని నిరాశ చెందారని, ఓటమికి గల కారణాలను లోతుగా విశ్లేషించి దానిపై శ్రద్ధ పెడతామని తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రతిపక్ష హోదా ఇచ్చారని, ఆ బాధ్యతను సరిగా నిర్వహిస్తామని కెటిఆర్ వెల్లడించారు. అధికారం ఇస్తే ఎంత బాధ్యతగా ఉన్నామో... ఓడిన తర్వాత కూడా అంతే బాధ్యతగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కెటిఆర్ అభినందనలు తెలిపారు. పదేళ్లలో బిఆర్ఎస్ అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టిందన్నారు.



సోమవారం ఫాంహౌస్‌లో కెసిఆర్‌తో సమావేశమైన బిఆర్ఎస్ తాజా ఎమ్మెల్యేలు

## వారం - వర్జ్యం

తేది : 05-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
అష్టమి రా.12.37, పుబ్బ రా.3.37, వ.రా.9.35-11.24, దు.ఉ.8.36-9.21, 2) రా.10.04-11.32
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** వాస్తవ పరిస్థితులను బేరీజు వేయడంలో నిర్ణయాలు తీసుకొనడంలో వెనుకటి చురుకుదనం లోపిస్తుంది.

**వృషభం:** డాక్యుమెంట్స్ లోపాలను గుర్తించి నష్టపోకుండా జాగ్రత్త పడతారు. వాహన యోగం.

**మిథునం:** న్యాయ నిపుణుల సలహాలు అవసరమవుతాయి. పొదుపు పథకాలకు గండి పడుతుంది.

**కర్కాటకం:** క్రిమినల్ కేసులకు సంబంధించి పరోక్షంగా ఇబ్బందులు ఎదురవుతాయి.

**సింహం:** ప్రతి విషయాన్ని సూక్ష్మదృష్టితో పరిశీలిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు

**కన్య:** మీ ఆలోచనలు సవ్యమైన దారిలో ఉండటం వలన ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయి.

**తుల:** సన్నిహిత మిత్రులతో కలిసి నూతనమైన వ్యాపారాన్ని మొదలు పెట్టడానికి సమాలోచనలు సాగిస్తారు.

**వృశ్చికం:** మీ పై ప్రచారంలో ఉన్న అపవాదులను రూపుమాపుకునే ప్రయత్నాలకు గాను శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు.

**మకరం:** మీ మిత్రవర్గంలోని ఒకరితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**కుంభం:** మెరుగైన జీవితాన్ని సాగించడానికి అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తారు. యోగా చేయండి.

**మీనం:** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో‌లి, హైదరాబాద్

# ముంచుతున్న 'మిచౌంగ్'!

≫ గంటకు 40 నుండి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు, జనగామ్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడా గంటకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగతంతో పాటు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. జనజీవనం పూర్తిగా స్తంభించింది. పలు రైళ్లను రద్దు చేశారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలోని ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. రహదారులు ఏరులై పారుతున్నాయి. రోడ్డు మార్గంలో వర్షం నీరు ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. నెల్లూరు తదితర ప్రాంతాల్లో సుమారు పది గంటల నుంచి విద్యుత్‌కు అంతరాయం కలిగింది. రోడ్లపై చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్థంభాలు ఈదురుగాలులకు వంగిపోయాయి. పంటచేలల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వయంగా తుఫాను పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేక కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎన్ఆర్ఎఫ్ బృందాలు ప్రజలకు సహకరించడంలో నిమగ్నమయ్యాయి. నెల్లూరు, బాపట్లతో పాటు పలు ప్రాంతాల్లో సముద్రం సుమారు కిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చెన్నైకి 90 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన తుఫాను ప్రస్తుతం గంటకు పది కిలోమీటర్ల వేగంతో ముందుకు సాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. తీవ్ర తుఫాను ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణాచ, పశ్చిమగోదావరి జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. నెల్లూరుకు సమీపంలోని స్వర్ణముఖి నది పొంగిపొర్లడంతో బ్యారేజీ గేట్లను ఎత్తివేశారు. కొన్ని గేట్లు మొరాయించడంతో వరద నీరు గేట్లపై నుంచి ప్రవహిస్తోంది.

## తమినాట భారీ వర్షాలకు ఏడుగురి మృతి

**చెన్నై, డిసెంబరు 4:** తమిళనాడు కోస్తాను భీభత్సంచేస్తున్న మిచౌంగ్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు తమిళనాడులో ఇప్పటివరకూ ఏడుగురు మృతిచెందారు. 2015 నాటి భారీ వరదలతర్వాత అంతటి భారీ వర్షం ఇపుడే చూస్తున్నట్లు స్థానికులు పేర్కొనకంటున్నారు. ఒక్క చెన్నై నగరంలోనే ఐదుగురుచనిపోయారు. వైదనయనాథన్ ఫ్లై ఓవర్ కింద 70 ఏళ్ల వ్యక్తిమృతదేహాన్ని గుర్తించి ప్రభుత్వ స్టాన్లీ ఆసుపత్రికి తరలించారు. మరో గుర్తుతెలీని 60 ఏళ్లవ్యక్తిని ఫోర్‌షోర్‌ఎస్టేట్ బస్ డిపో వద్ద గుర్తించారు. దిండిగల్ జిల్లాకు చెందిన పద్మనాభన్ భారీ వర్షాలకు విద్యుదాఘాతానికి లోనయి చనిపోయాడు. ఆతని మృతదేహాన్ని రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. పాండియన్ నగర్‌లో 70 ఏళ్ల గనేశన్ అనే వ్యక్తి ఆతని ఇంటివద్ద తిరుగుతుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. 37 ఏళ్ల మనోహరన్ అడయార్‌ప్రాంతంలో భారీ వర్షాలకు ఒక చెట్టుకూలిపడి మృతిచెందాడు. మరో ఇదనదరు కనతూరులోని ఒక ఇంట్లో నివసిస్తున్న గెస్ట్ వర్కర్లు కూడా చనిపోయారు. కనతూర్‌లో వర్షాలకు ఒక గోడ కూలిపోవడంవల్లనే ఈ ఇద్దరు చనిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. భారీ వర్షాల కారణంగా ప్రభుత్వం మంగళవారం శెలవుదినంగాప్రకటించింది. ఎయిర్‌పోర్టును మూసివేసారు. రన్‌వేపైకి వర్షపునీరు వచ్చిచేరింది. లోతట్టుప్రాంతాలన్నీ చెరువుల్లా మారిపోయాయి. పార్క్‌చేసిన ఉంచిన వాహనాలు ఒక్కొక్కటిగా కొట్టుకునిపోతున్న దృశ్యాలు అనేకం.

## మంత్రులెవరన్నదానిపై చర్చోప చర్చలు

### కుల సమీకరణ, సీనియారిటీ ఆధారం

### ఎవరికి వారే లెక్క వేసుకుంటున్న వైనం

**హైదరాబాద్,డిసెంబర్4,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గెలుపొందటంతో మంత్రి పదవుల కోసం ఔత్సాహికుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ మేరకు పలువురు డికెను కలిసినట్లు ప్రచారం జరుగుతోంది. సిఎల్‌పి సమావేశంకు ముందు సిఎల్పీ నేత ఎవ్వరనే విషయంలో కాంగ్రెస్ సీనియర్లు ఉత్తమ్ కుమార్‌రెడ్డి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో డికె శివకుమార్ భేటి అయ్యారు. మంత్రులు పదవులు మాత్రమే కాదు ఉపముఖ్యమంత్రి పదవికి కూడా కాంగ్రెస్‌లో అభ్యర్థుల సంఖ్య పెరుగుతోన్నది.ఉప ముఖ్యమంత్రి రేసులో ఆరుగురు నేతలు పోటీపడుతున్నారు. ముఖ్యంగా సామాజిక వర్గాల వారిగా డిప్యూటీ సిఎంలు నియమించే ఛాన్స్ వుంది. ఒక్కరి కంటే ఎక్కువ మందికి డిప్యూటీ సిఎం ఇచ్చే అవకాశం ఉంది. సిఎం అంశం తేలిన తరువాత డిప్యూటీ సిఎం ఎంపిక తేలనుంది. గిరిజన మహిళ సీతక్క, దామోదర రాజనర్సింహ,షబ్బీర్ అలీతో పాటు 8 మంది వరకు పోటి పడుతున్నారు. కుల సమీకరణ, సినియారిటీ ఆధారంగా మంత్రి పదవులు సర్దుబాటు చేయాలన్న చర్చ జరుగుతోంది. సిఎం రేస్‌లో లేని వారు మంత్రి పదవులైనా ఇవ్వండీ అంటూ అధిష్ఠానంపై వత్తిడి చేయనున్నారు.

# లోక్‌సభకు ముందస్తు?

≫ ఉన్న కేడర్ మరింత కార్యోన్ముఖులవుతారని బిజెపి అంచనావేస్తోంది. అదే సమయంలో ఇండియా కూటమిలో కూడా అభిప్రాయభేదాలు పొడసూపుతున్నాయి. కాంగ్రెస్ వైఫల్యాలవల్లనే మూడు రాష్ట్రాల్లో ఓటమి పాలయిందని కూటమి సభ్యపార్టీ టిఎంసి బాహాటంగానే ఆరోపించింది. ఆరవ తేదీ కూటమి సమావేశానికి ఈ ఓటమి దృష్ట్యా కొన్ని పార్టీలు హాజరుకావడంలేదని కూడా తెలుస్తోంది. మూడు రాష్ట్రాల విజయం ఓపక్క జోష్ నింపుతుంటే మరోపక్క విపక్ష ఐక్యకూటమిలో లుకలుకలు, అభిప్రాయబేధాలుకూడా కొంత తమకు సానుకూలం అవుతాయన్న భావన ఎన్డీయే వర్గాల్లో వ్యక్తం అవుతోంది. అందువల్లనే లోక్‌సభ ఎన్నికలను మరికొంత ముందుకుతెస్తే పార్టీపరంగా ఎన్డీయే కూటమికి ఎంతో లాభదాయకం అవుతుందన్న అంచనాలు హైకమాండ్ వద్ద నేతలుప్రస్తావిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. కేవలం మూడు రాష్ట్రాల విజయంతోనే ముందస్తుకు వెళ్లడం శ్రేయస్కరం కాదని, మరికొన్ని రాష్ట్రాల్లో పార్టీకేడర్ స్తబ్దత వీడలేదని మరికొందరునాయకులు హైకమాండ్ దృష్టికి తెచ్చినట్లు సమాచారం. ఈనేపథ్యంలో విక్టరీ జోష్‌లో ఉన్న బిజెపి ముందస్తుకు వెళుతుందా లేక యధాప్రకారమే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం అవుతుందా అన్నది పార్టీ కేడర్‌కు అంతుబట్టకుండా ఉంది.

# తెలంగాణలో ప్రారంభమైన రాజీనామాల పర్వం

## వినోద్‌రావు, రమణాచారి తదితరుల రాజీనామా

## అదేబాటలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రభుత్వం మారడంతో కార్పొరేషన్ల చైర్మన్ల రాజీనామాల పర్వం ప్రారంభమైంది. ఆదివారం తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇప్పటి వరకు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఆయా కార్పొరేషన్లు, సంస్థలకు చైర్మన్లుగా ఉన్న వారు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. ఈమేరకు సీఎస్‌కు రాజీనామా లేఖలు పంపారు. సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి బోయినపల్లి వినోద్‌రావు ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా ఉన్న దేవులపల్లి ప్రభాకరరావు తన పదవికి రిజైన్ చేస్తున్నట్లు ప్రకటించారు. 2014 జూన్ 5న జెన్‌కో సీఎండీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రభాకరరావును అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ట్రాన్స్‌కో ఇంచార్జిగా నియమించింది. ప్రభుత్వం మొదట ప్రభాకరరావును రెండేళ్ల పదవీ కాలానికే సీఎండీగా నియమించింది. ఆ తరువాత తన పదవీ కాలాన్ని పొడిగిస్తూ వెళ్లింది. తాజాగా బీఆర్ఎస్ ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఇక మరోవైపు, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహాదారుగా ఉన్న రమణాచారి కూడా తన పదవికి రాజీనామా చేశారు. అలాగే, ఇంటెలిజెన్స్ ఓఎస్డీ ప్రభాకరరావు సైతం రాజీనామా చేశారు. ఆయన గత కొన్నేళ్లుగా ఆ పదవిలో కొనసాగుతున్నారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు తన పదవికి రాజీనామా చేశారు. పదవీ విరమణ తరువాత టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా ఉన్న ఆయనను నోటిఫికేషన్ తరువాత ఎన్నికల కమిషన్ తప్పించింది. ఇక అదే బాటలో దూదిమెట్ల బాలరాజు యాదవ్, రవీందర్ సింగ్, డా.వాసుదేవ రెడ్డి, మన్నే కృషాంక్, గెల్లు శ్రీనివాసయాదవ్, పల్లె రవికుమార్, జగన్‌మోహన్‌రావు, అనిల్ కుర్మాచలం, గజ్జెల నగేశ్, మేడే రాజీవ్ సాగర్, ఆంజనేయులు గౌడ్, సతీష్ రెడ్డి, రామచంద్రనాయక్, గూడేరి ప్రవీణ్, వాల్యానాయక్‌తో పాటు మరికొందరు ఉన్నారు. అలాగే, సోమ భరత్, జూలూరు గౌరీశంకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తమ పదవులకు రాజీనామాలను సమర్పించారు. కాగా మంగళవారం మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్లు రాజీనామాలు చేయనున్నట్లు సమాచారం. సిపిఆర్వో వనం జ్వాల నర్సింహారావు, సిపీఆర్వోలు రమేశ్ హాజారే, మిట్టా సైదిరెడ్డి రాజీనామాలు చేశారు. సిఎం వ్యక్తిగత ప్రధాన సలహాదారుగా కొనసాగుతున్న సోమేశ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ రాజీనామా చేసే యోచనలో ఉన్నారు.

# ఏడు స్థానాలు దాటని మజ్లిస్ పార్టీ

## రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్‌లో మళ్లీ ఘోరపరాభవం

## ఇతరచోట్ల బిఆర్ఎస్‌కు మద్దతుపై ఫలించని వ్యూహం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మజ్లిస్ పాచికలు పారలేదు. తమకు వున్న ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు అదనంగా రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలోనూ గెలుపొం దాలని ఆ పార్టీ ఆశపడ్డా చివరకు భంగపాటు తప్పలేదు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ముస్లింలు బిఆర్ఎస్‌కు ఓటు వేసేలా ప్రచారం చేసినా చాలాచోట్ల ఇది కూడా ఫలించలేదు.

మజ్లిస్ పార్టీ గురించి తెలిసిందే. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా చక్రం తిప్పుతున్న ఈ పార్టీ ఉమ్మడి ఎపి హయాం నుంచి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో వున్నా త మకున్న పట్టును అలాగే కొనసాగించింది. దశాబ్దంన్నర క్రితం మజ్లిస్‌లో తిరుగుబాటు చేసిన ఆ పార్టీ సీనియర్ నేత అప్పటి చాంద్రాయణగుట్ట ఎంఎల్ఎ అమానుల్లా ఖాన్ కొంతకాలం ఆ పార్టీకి కునుకులేకుండా చేసినా ఆయన మరణం తరువాత మళ్లీ మజ్లిస్ హవా సాగుతూనే వుంది.

ఒకప్పుడు ఒక ఎంఎల్ఎ వుండగా నేడు ఈ స ఒఖ్య ఏడింటికి చేరింది, పాతబస్తీలో మజ్లిస్ పార్టీదే పట్టు అనడంలో అతిశయోక్తి లేదు. ఇదే సమయంలో పాతబస్తీలో ముస్లిం ప్రజానికంతో పాటు హిందువుల్లోనూ ఆ పార్టీకి మంచి ఓటు బ్యాంకు వుంది. బల్దియా ఎన్నికల్లో అనేకచోట్ల మజ్లిస్ పార్టీ హిందువులను పోటీలో దింపి గెలిపించు కుంది. ప్రస్తుతం ఆ పార్టీ నుంచి చార్మినార్, యాకూత్‌పురా, బహదూర్‌పురా, చాంద్రాయణ గుట్ట, కార్వాన్, నాంపల్లి, మలక్‌పేట్ నియోజక వర్గాలకు ఎంఎల్ఎలుగా వున్నారు. ఇదే సమయంలో హైదరాబాద్ ఎంపిగా ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసి వున్నారు. పార్టీ డిప్యూటీ నేత అక్బరుద్దీన్ ఓవైసి చాంద్రాయణగుట్ట ఎంఎల్ఎగా వుంటూ మజ్లిస్ ఫ్లోర్ లీడర్‌గా కొన సాగుతున్నారు. నగరంలోని 15 అసెంబ్లీ నియోజికవర్గాలలో ఏడు స్థానాలు ఆ పార్టీవే కావడం గమనార్హం. అయితే కొంతకాలంగా మజ్లిస్ పార్టీ మరో రెండు అసెంబ్లీ స్థానాలపై కన్నేసింది. ఇందులో శివార్లలోని రాజేంద్రనగర్ కాగా నగరంలోని జూబ్లీహిల్స్.

ఈ రెండు సెగ్మెంట్లలో బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలు వున్నారు. కొన్ని కారణాల వల్ల ఈ ఇద్దరు ఎంఎల్ఎలపై మజ్లిస్ పార్టీ గుర్రుగా వుంది. రాజేంద్రనగర్ నియోజికవర్గంలో ముస్లిం ఓటర్లు గణనీయంగా వుండడంతో ఆ స్థానాన్ని సాధించాలని దశాబ్దంన్నర కాలంగా మజ్లిస్ ప్రయత్నిస్తున్నా విజయం లభించడం లేదు. ఇదే నియోజికవర్గం పరిధిలోని శాస్త్రీపురంలో ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసి వుంటుండడంతో ఈ సెగ్మెంట్‌లో ఎలాగైనా విజయం సాధించాలని మజ్లిస్ వ్యూహాలు రచిస్తున్నా ఇవేవి వర్కవుట్ కావడం లేదు. రాజేంద్రనగర్ ఎంఎల్ఎ ప్రకాష్ గౌడ్ తమ మాటను ఖాతరు చేయడం లేదని, జూబ్లీహిల్స్ ఎంఎల్ఎ మాగంటి గోపీనాథ్ తమను దిక్కరిస్తున్నారనే కారణంతో మజ్లిస్ పార్టీ వరుసగా రెండవసారి కూడా తమ అభ్యర్థులను పోటీలో దింపినా రెండుసార్లు కూడా ఘోర పరాభవం తప్పలేదు. రాజేంద్రనగర్ సెగ్మెంట్‌లో మజ్లిస్ పార్టీకి ఐదున్నర వేల ఓట్లే రాగా జూబ్లీహిల్స్‌లో ఏడు వేల 827 ఓట్లకే ప రిమితం అయ్యింది. ఈ రెండు చోట్ల ఆ పార్టీ డిపాజిట్లు గల్లంతయ్యాయి. ఇలా వరుసగా రెండవసారి కూడా రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్‌లో పాగా వేయాలని ఆశించిన మజ్లిస్ భంగపాటుకు గురయ్యింది. ఇక ఆ పార్టీ గెలుపొందిన ఏడు స్థానాలలో నాంపల్లిలో కేవలం రెండు వేల పైచిలుకు మెజారిటీ మాత్రమే సాధించింది. ఒక దశలో అక్కడ ఆ పార్టీ ఓడిపోతుందని అనిపించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ లీడింగ్‌లో వున్నా చివరకు వెనుకబడి పోయారు. కార్వాన్, యాకూత్‌పురాలోనూ ఒక దశలో బిజెపి లీడ్‌లో వచ్చి మజ్లిస్ పార్టీకి వణుకు తెప్పించింది. మొత్తం మీద తమకు గతంలో వున్న ఏడు స్థానాలను తిరిగి దక్కించుకోవడంలో మజ్లిస్ విజయం సా ధించినా కొత్త స్థానాల్లో పాగా వేయాలన్న సంకల్పం నెరవేరలేదు. ఇక దీని తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఇతరచోట్ల బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచేందుకు మజ్లిస్ నిర్ణయించింది. దీనిపై ఆయా ప్రాంతాలలోని తమ పార్టీ కార్యకర్తలను బిఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేయాలని కోరింది. ముస్లిం ప్రజలను కూడా బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరింది. అయితే ఇవేవి పూర్తిగా ఫలించలేదు. ముస్లిం ఓట్లు ఎక్కువగా వున్న పలు నియోజికవర్గాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా బిఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారు. ఆఖరుకు సిఎం కెసిఆర్ పోటీచేసిన కామారెడ్డి సెగ్మెంట్‌లో కూడా ముస్లిం ఓటర్లు చెప్పుకోదగ్గ సంఖ్యలో వున్నా అక్కడ కూడా కెసిఆర్‌కు ఓటమి తప్పలేదు. ఇక్కడ బిజెపి గెలుపొందింది. ఇదే సమయంలో మరికొన్నిచోట్ల ముస్లిం ఓటర్లు బలంగా వున్నచోట్ల బిజెపి అభ్యర్థులు గెలుపొందారు. మొత్తం మీద ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ వ్యూహాలు ఫలించలేదు. తమకు ఇదివరకున్న ఏడు స్థానాలను సాధించడంలో సఫలమైనా పార్టీని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఆశలు ఫలించలేదు.

# రావెల్లిలో కుప్పకూలిన శిక్షణ విమానం



కుప్పకూలిన శిక్షణ విమానం దృశ్యం

**మనోహరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లి గ్రామ శివారులో సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో దుండిగల్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన శిక్షణ విమానం సాంకేతిక లోపంతో పెద్ద శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలింది. స్థానికుల కథనం ప్రకారం కుప్ప కూలడంతో ఒక్కసారిగా భారీ మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పైలెట్, కో పైలెట్ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. వారిలో ఇండియాకు చెందిన అభిమాన్యరాయ్, మరో విదేశీ పైలెట్ ఒకరు ఉన్నట్లు తెలిసింది. ప్రమాద విషయాన్ని తూప్రాన్ పోలీసులు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అధికారులకు తెలపడంతో వారు మరో హెలికాప్టర్‌లో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు జరుపుతున్నారు. సంఘటన స్థలానికి తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, సిఐ శ్రీధర్, ఎస్ఐలు చేరుకొని ప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

## విమాన ఘటనపై స్పందించిన ఎయిర్‌ఫోర్స్

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన హోర విమాన ప్రమాదంపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్పందించింది. ఈ మేరకు ఎయిర్ ఫోర్స్ అధికారులు విమాన సంఘటనపై ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న సాధారణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం పిసి 7 ఎంకె 11 విమానం ప్రమాదానికి గురైంది. విమానంలోని ఇద్దరు పైలెట్లు చనిపోయినట్లు గుర్తించామని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు స్పష్టం చేశారు. ఈ విమాన ప్రమాద సంఘటనలో ఇతరుల ఆస్తి, ప్రాణాలకు మాత్రం ఎటువంటి నష్టం జరగ లేదని వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీని ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు.

# ఇంటెలిజెన్స్ ఓఎస్‌డి, టాస్క్‌ఫోర్స్ మాజీ ఓఎస్‌డి రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడంతో వివిధ విభాగాల్లో ఛైర్మన్లు, డైరక్టర్లుగా వున్న వారు సోమవారం వరుసగా రాజీనామాలు చేయసాగారు. ఈ క్రమంలో నిఘా విభాగంలో నక్సలైట్ల కార్యకలాపాలను అణచివేసేందుకు ఏర్పాటైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) ఓఎస్‌డిగా వున్న డాక్టర్ ప్రభాకర్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డిగా పనిచేసిన రాధాకిషన్ రావు కూడా తమ రాజీనామాలు ఉన్నతాధికారులకు సమర్పిం చారు. ఇందులో డాక్టర్ ప్రభాకర్ రావు 1991 గ్రూప్ వన్ అధికారి కాగా ఆయన మూడేళ్ల క్రితం పదవీ విరమణ చేశారు. అయినప్పటికీ ఎస్ఐబిలో ఓఎస్‌డిగా కొనసా గుతున్నారు. నక్సలైట్ల కార్యకాలపాలను అణచివేయడంలో ఆయనకు విశేష అనుభవం వుంది. అనేక నక్సల్స్ ఆపరేషన్లకు ఆయన నాయకత్వం వహించారు.

గతంలో ని ఘా విభాగం ఐజిగా పనిచేసిన నవీన్ చంద్ పదవీ విరమణ చేసిన సమయంలో అదే విభాగంలో ఐజి హోదాలో వున్న ఐపిఎస్ అధికారి రాజేష్ కుమార్‌ను కాదని అప ్పటికే పదవీ విరమణ చేసి ఓఎస్‌డిగా వున్న డాక్టర్ ప్రభాకర్ రావును కెసిఆర్ సర్కారు నిఘా విభాగం బాస్‌గా నియమించడం సంచలనం రేపింది. విశ్రాంత అధికారిని నిఘా విభాగం బాస్‌గా నియమించడం దేశంలో అదే తొలిసారి. ఇక టాస్క్‌ఫోర్స్ డిసిపిగా, ఓఎస్‌డిగా ఆరేళ్లకు పైగా పనిచేసిన రాధాకిషన్ రావు 1989 బ్యాచ్ ఎస్ఐ. మూడేళ్ల క్రితం ఆయన టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సమయంలో పదవీ విరమణ పొందగా సర్కారు అక్కడే ఓఎస్‌డిగా నియమించింది. రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల నోటిఫి కేషన్ వెలువడిన తరువాత కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం రాధాకిషన్ రావును గత నెలలో అక్కడి నుంచి బదిలీ చేసింది.

ఉమ్మడి హైదరాబాద్ రేం జికి చెందిన రాధాకిషన్ రావు పోలీసు శాఖలో సమర్థుడైన అధికారిగా పేరొందారు. కాగా డాక్టర్ ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు పదవీ విరమణ చేసిన తరువాత కూడా పోలీసు శాఖలో కొనసాగుతుండడంపై పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అనేక సందర్భాలలో అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువు తీరనున్న వేళ ఇద్దరు అధికారులు రాజీనామా చేశారు.

# కొత్త ఎమ్మెల్యేలలో 80 మందిపై కేసులు

## 64 మందిపై క్రిమినల్ కేసులు

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికైన ఎంఎల్ఎలలో 80 మందిపై పోలీసు కేసులున్నాయని, ఇందులో 64 మందిపై క్రిమినల్ కేసు లున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంఎల్ఎలుగా పోటీచేసే వారిపై కేసులుంటే వారికి టికెట్లు ఇవ్వరాదని సుప్రీం కోర్టు చెబుతున్నా అన్ని పార్టీలు గెలుపు గుర్రాల వేటలో ఈ విషయాన్ని మరచి పోతున్నారని ఆయన వెల్లడించా రు. రాష్ట్రంలో కొత్తగా ఎంఎల్ఎలుగా ఎన్నికైన వారిలో 64 మందిపై క్రిమినల్ కేసులుండడం సాధారణ విషయం కాదని, ఇదే సమయంలో 16 మందిపై ఉద్యమ స మయంలో నమోదైన కేసులు, కోడ్ ఉల్లంఘన కేసులున్నాయని ఆయన తెలిపారు. 2018 ఎన్నికల్లో గెలుపొందిన ఎంఎల్ఎలలో 65 మందిపై మాత్రమే కేసులుండగా ప్రస్తు త ఎన్నికల్లో గెలుపొందిన వారిలో 80 మందిపై కేసులున్నాయని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఇక పార్టీల వారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 64 మందిలో 50 మందిపై నేరచరిత్ర వుండగా, బిఆర్ఎస్ నుంచి 39 మంది గెలుపొందగా వీరిలో 19 మందిపై కేసులున్నాయని, బిజెపి నుంచి గెలుపొందిన ఎనిమిది మందిలో ఏ డుగురిపై కేసులున్నాయని, మజ్లిస్ నుంచి గెలుపొందిన ఏడుగురిలో నలుగురిపై కేసులున్నాయని ఆయన తెలిపారు. ఈసారి ఎన్నికల్లో గెలుపొందిన వారిలో 90 మంది ఎంఎల్ఎలు కోటి రూపాయల నుంచి 50 కోట్ల రూపాయల వరకు, 16 మంది 50 నుంచి వంద కోట్ల రూపాయల వరకు, ఆరుగురు వంద కోట్ల రూపాయలకు పైబడి ఆస్తులు కలిగి వున్నారని, కేవలం ఏడుగురు మాత్రమే పెద్దగా ఆస్తులులేని వారుగా వున్నారని ఆయన తెలిపారు.




వార్త

మౌనంగా భరించడం కంటే, పోరాడి ఓడటం మేలు.
- ఆర్థర్ ప్రోక్లో

# భారతావనిలో పౌష్టికాహారలేమి?

భారత్‌లో గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారత్‌లోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెబుతున్నాయి. ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరు,యేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈ భూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది ప్రభుత్వాలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వకపోతే ఆ పాపం పాలకులదే. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా పర్వాలేదు ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారు? అర్హులకు ఎంతవరకు అందిస్తున్నారో? అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా పోషకాహారలోపం పెచ్చరిల్లిపోతున్నది. ఇటీవల ప్రపంచ ఆహార విధాన నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2021లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు డెబ్బై ఏడుకోట్లకు చేరింది. 2014తో పోలిస్తే 34 శాతంఅధికం. భారత్‌లో పోషకాహారం ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-21 మధ్య కాలంలో అఫ్ఘానిస్థాన్‌లో ముప్పైశాతం, భారత్‌లో పదహారుశాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా పోష కాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు 1975లోనే ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకం (ఐసీడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం,తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పైశాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో 19 శాతం ఎత్తుకు తగిన బరువులో లేరు. 32శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటు న్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్, అసోం, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగాఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల నుండి 49యేళ్లవరకు ఉన్న బాలికలు, మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. భారత్‌లో 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు ఎన్నోసార్లు వెల్లడించాయి. పౌష్టికాహారలోపాన్ని అధిగమించేందుకు 2024 నాటికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందిస్తామనిప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నిరోధించేందుకు మూడు వేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేకమైన పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. పథకాలు, ఉద్దేశాలు అన్నీ సక్రమంగా ఎంతో సంతృప్తినిచ్చే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డుస్థాయిలో పెరిగిపోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చూసుకున్నా ముప్పైకోట్ల టన్నులకుపైగా దిగుబడులు వస్తున్నాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికీ తిండిగింజలు అందించలేకపోతున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో పారిశుధ్యసౌకర్యాలు లేకపోవడం వల్ల అంటు వ్యాధులకు కేంద్రంగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం వారికి పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాడో 'కాగ్' చురకలు అంటించింది. అయితే నివేదికలను పట్టించుకున్నవారే లేరు. మాతాశిశు సంక్షేమంపై జరుగుతున్నది నిర్లక్ష్యానికి మచ్చుతునకే పౌష్టికాహార లోపం. ఒక పథకం రూపొందించి దాని అమలుకు వ్యవస్థను ఏర్పాటు చేసినా వాటిపై సక్రమ పర్యవేక్షణకు ఎలాంటి పటిష్టమైన ఏర్పాట్లు చేయకపోవడంవల్ల వచ్చే నష్టాలు అన్నీఇన్నీకావు. ఇవి పాలకులకు తెలియందికాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే లక్ష్యాలను చేరుకోవడం సులువు అవుతుంది. దీనికి పాలకుల చిత్తశుద్ధి అవసరం. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే లక్ష్యసాధన కష్టసాధ్యమే అవుతుంది. అందుకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరం ఉంది.

మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కాని, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం.




డైనిస్‌డై డెరాట్

ప్రతి ఒక్కరికీ తనను గురించి ఇతరులు ఏమి చెబుతున్నారో తెలిస్తే, ప్రపంచంలో మనకు నలుగురు మిత్రులు కూడా మిగలరు.



బ్లెయిస్ పాస్కల్

## ప్రజావాక్కు



### తగిన బుద్ధి చెప్పారు

ప్రపంచంలో అతిపెద్దప్రజాస్వామిక దేశంమనది. నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థ దానికి ఆధారం. ప్రజా తీర్పే శిరోధార్యం. అయితే ప్రస్తుత దేశవ్యాప్త రాజకీయాలలో పార్టీ ఫిరాయింపుదార్లు ఎక్కువవుతున్నారు. ఒక పార్టీ గుర్తు మీద పోటీ చేసి, గెలిచి తదనంతరం నైతికత అనేదే లేకుండా స్వార్థ ప్రయోజనాలు, డబ్బుకు అమ్ముడుపోవడమే పనిగా కొంత మంది అభ్యర్థులు ఆయారాం, గయారాం రాజకీయాలు చేస్తూ పార్టీలు మారుతున్నారు. వీరివల్ల ప్రజాతీర్పుకే గ్రహణం పడుతుంది.సిద్ధాంతాల భావజాలం తుంగలో తొక్కి అవాకాశ వాద రాజకీయాలు చేసే ఇటువంటి అభ్యర్థులను బహిష్కరించాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో రాజ్యాధికారానికి మూలం ప్రజలే అన్న విషయం గుర్తించాలి. ఈగోడ మీద పిల్లులని ప్రోత్సహించే నాయకులకు రాజకీయపార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. పార్టీ ఫిరాయింపుల చట్టానికి పటిష్టమైన సవరణ తీసుకువచ్చి దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని సుస్థిరం చేయాలి.

-సుగంధ శ్రీనివాస్, ఊటూర్, కరీంనగర్‌జిల్లా

### ప్రాణాలకే ప్రమాదం

ప్రస్తుతకాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏ చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్ మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్‌దుకాణాల్లో తెచ్చుకుని వేసుకుంటున్నారు. అలాగే యాంటిబయటిక్స్ వినియోగం పరిమితికి మించి పెరుగుతూ వస్తోంది.వీటివల్ల తాత్కాలికఉపశమనం లభించిన దీర్ఘ కాలికంగా నష్టాలేఎక్కువగా ఉన్నాయి.అలాగే వీటి వినియోగం వల్ల శరీరంలో యాంటీబయటిక్స్ నిరోధకత పెరిగి మందులకు లొంగని బ్యాక్టీరియాఏర్పడి ప్రాణాలుకోల్పోవలిసి వస్తోంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ప్రత్యేక కోర్టులు అవసరం

రెండువేల పదహారు వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రంలోని వివిధ వైకల్యాలతో బాధపడుతున్న వికలాంగులు వివిధ రకాలైన వివాదాలు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకకోర్టులను ఏర్పాటు చేయాలి. వికలాంగులకు సంబంధించిన భూములను ఇతరులుఆక్రమించడం, దాడులు చేయడం, దౌర్జన్యాలుచేయడం, దూషించడం జరుగుతుంది. వికలాంగుల కుటుంబ సమస్యలు,సివిల్,క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు అవసరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చేయెత్తి జై కొట్టిన ఓటర్లు

చేతులతో కారును నెట్టివేసి చేయెత్తి జై కొట్టిన తెలంగాణ ఓటర్ల అత్యంతజాగరూకత, విజ్ఞతతో కాంగ్రెస్‌పార్టీకి తమను పాలించే అధికారం ఓటుద్వారా ఇవ్వడం ఒక గొప్పమార్పు.ప్రభుత్వ పని తీరు,సంక్షేమ పథకాలఅమలుతీరు, అభివృద్ధితో అవినీతి పెరగడం,పౌరులకు స్వేచ్ఛ లేకపోవడం,పోలీసులతో అణచివేత, ఎంతటి గొప్పనాయకుడినైనా అధికార, పోలీసుబలగంతో హింసించడం, శాసనసభ్యులు, మంత్రుల అహంకార ప్రవర్తన, ప్రగతి భవన్‌తలుపులు సామాన్యులకు మీడియా వారికి మూసుకుపోవడం, నిరుద్యోగుల పరీక్షల వల్ల మానసిక ఆవేదన మొదలగు వాటితో బిఆర్ఎస్ ఐదుసంవత్సరాల దీర్ఘ సెలవు ప్రజలు తమ ఓటు ద్వారా నిర్ణయించారు.ఎన్నుకున్న కాంగ్రెస్‌పార్టీ కూడా అత్యంత జాగ్రత్తగా ప్రభుత్వాన్ని ప్రజల కోసం నడిపించాలి. అవినీతి, బంధుప్రీతి, స్వార్థరహితంగా, లేకపోతే వారికి కూడా దీర్ఘసెలవు లభించగలదు. ప్రజలు జాగరూకతతో ఉన్నారు. ఇదివరకటిలాగ కాదు. తెలంగాణఓటర్లు విజ్ఞత ప్రదర్శించారు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### యువతకు ఆదర్శం

సొంత గడ్డపై క్రికెట్ వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లి వండేల్లో యాభై శతకాలుసాధించడం ద్వారా సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించడం జరిగింది. దీని ద్వారా ఇండియా ఖ్యాతి విశ్వవిఖ్యాతి అయ్యేలా చేశాడు.రెండు దశాబ్దాలుగా మొక్కవోని దీక్షతో జట్టుకు ప్రాతినిధ్యం వహించగలిగాడంటే అందుకు విరాట్‌లోని పట్టుదల, ఫిట్‌నెస్, క్రమశిక్షణలే కారణం. ఆ లక్షణాలే విరాట్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాయి. రెండో ఇన్నింగ్స్‌లో విలువైన పరుగులు చేస్తూ ఛేజ్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. వండే క్రికెట్ చరిత్రలో సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అనేక రికార్డుల్ని కింగ్ కోహ్లి సునాయాసంగా అధిగమించి, కొత్త రికార్డులు నెలకొల్పాడు.అతనుయువతరానికి ఆదర్శప్రాయుడు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### తెలంగాణ ఉద్యమకారుల మనవి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన 119 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించడం చాలాసంతోషకరం.జూన్ రెండు 2014వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను వారి ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను పరిశీలించి ముఖ్యమంత్రి నూతనంగా మొదటి సంతకం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇది నిరుద్యోగుల విజయమా?

**కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధా నమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహా బూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరు ద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు.దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి.**



సంపతి రమేష్ మహారాజ్

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ మూడు లక్ష్యాలపై తెలంగాణ ఏర్పాటైంది. రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువత పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రంలో మన ఉద్యోగాలు మనకే వస్తాయని అప్పటి ఉద్యమ నేతగా ఉన్న కెసిఆర్ విద్యార్థులు, యువతలో భారీగా ఆశలు రేకెత్తించారు. ప్రత్యేక రాష్ట్రం అనంతరం కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఈ తొమ్మిది సంవత్సరాల అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగార్థులు అనేక రూపాల్లో అసంతృప్తికి లోనయ్యారు. ముఖ్యంగా సమయానికి ఉద్యోగ ప్రకటనలు రాకపోవడం, నియామకాలు తరచూ కోర్టు కేసులతో ఆగిపోవడం, టిఎస్పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీ కావడం వంటివి యువతను విస్మయానికి గురిచేసింది. పేపర్ల లీకేజీలపై వేసిన సిట్ విచారణలో వందకుపైన నిందితులుగా తేలడం గమనార్హం. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు గుండెకాయ వంటి టిఎస్పీఎస్సీ పారదర్శకత విషయంలో యువత పెద్దఎత్తున ఆందోళన చేసింది. అయినప్పటికీ ప్రభుత్వం కంటితుడుపు చర్యలకే పరిమితమయింది. అంతేకాకుండా ప్రభుత్వంలోని అగ్రశ్రేణి మంత్రులు, ఎమ్మెల్యేలు నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడం, చులకనగా మాట్లాడటం జరిగింది. దీంతో నిరుద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య అంతరాలు పెరిగాయి. యువత నైరాశ్యంలోకి వెళ్లింది. వాస్తవంగా ప్రభుత్వ ఉద్యోగంకోసం యువత గత పది సంవత్సరాల నుంచి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ చదివారు. మరోవైపు తమ పిల్లలు మంచి ఉద్యోగం సాధించాలని తల్లిదండ్రులు పడిన కష్టాలు అన్నీఇన్నీకావు. పరీక్షల తీర్పుతో కన్నబిడ్డల బాధచూడలేక తల్లడిపోయారు. ఇన్నాళ్లు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీల్లో ప్రధానంగా చర్చ జరిగింది.తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ప్రజలు సైతం మార్పురావాలని కోరుకున్నారు. ఇదే అంశం అధికారపార్టీ పరాజయానికి కారణమైనదని మేధావివర్గాల అంచనా.గత యేడాది మార్చిలో 80,039 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం వరుస నోటిఫికేషన్లను టిఎస్పీఎస్సీ, పోలీసు నియామక మండలి విడుదల చేశాయి. ఈ క్రమంలో టిఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారం నియామకాల ప్రక్రియలను కీలక మలుపు తిప్పాయి. దీని తర్వాత రాష్ట్రంలోని కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి వంటి ప్రధాన రాజకీయ పార్టీలు నిరుద్యోగుల అంశంపై ప్రభుత్వంపై గళమెత్తాయి. అనంతర పరిణామాలతో బిఆర్ఎస్‌పట్ల నిరుద్యోగ యువతలో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు నోటిఫికేషన్ రావడంతో ఆ వ్యతిరేకతను తమవైపు తిప్పుకొనేందుకు అన్ని



పార్టీలు ప్రయత్నించాయి. మరోవైపు పట్టణాల్లో చదువుతున్న నిరుద్యోగులు గ్రామాలకు చేరి ఓటు చైతన్యం చేశారు. తమకు ఉద్యోగాలు ఇచ్చే పార్టీలకే ఓటు వేయాలని తల్లిదండ్రులను తమ కుటుంబ సభ్యులతో అభ్యర్థించారు. ఓటుతో తమ బిడ్డల జీవితాలను చక్కదిద్దుకోవాలని ఆలోచించారు. ఎన్నికల సమయంలో తెలంగాణవ్యాప్తంగా చేపట్టిన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్ర కూడా యువతను మరింత ఆలోచింపచేస్తున్నది. దీనికి కాంగ్రెస్ నాయకత్వం వహించడం మరింత బలాన్ని చేకూర్చింది. దీంతో రాష్ట్రంలో మెజారిటీ నిరుద్యోగ యువత, వారి కుటుంబాలు ఓట్లు కాంగ్రెస్ గెలుపునకు కారణమైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీలన్నీ కూడా నిరుద్యోగుల అంశాన్ని ఎత్తుకున్నాయి. అయినప్పటికీ నిరుద్యోగులకు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినంత భరోసా మిగతా పార్టీలు ఇవ్వలేకపోయాయి. గతంలో సైతం కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు, ఉద్యోగులకు మేలు జరిగిందని పలువురు భావించారు. మరోవైపు ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన సిపిఎస్ రద్దు ప్రకటన సానుకూలంగా మారింది. ఈసారి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారాయి. రెండు శాతం కన్నా తక్కువ ఓట్లతో అధికార పార్టీ ఓడిపోయినది. అనగా ఇందులో నిరుద్యోగులు, ఉద్యోగులే ఉంటారని విశ్లేషకులు అంచనా. వీరిని విస్మరిస్తే ఎలా ఉంటుందో తెలంగాణ ఎన్నికల సరళి స్పష్టం చేస్తుంది. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నియామకాల్లో తీవ్ర జాప్యం జరిగిన సంగతి అందరికీ తెలిసింతే. ఈ తరుణంలో నియామకాల అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. గత కొన్ని నెలల క్రింద ప్రతిపక్షాలు సైతం ఇదే అంశంపై ప్రభుత్వంపై పోరాడాయి కూడా. ఇప్పుడు నియామకాల అంశం ప్రధాన ప్రచార అస్త్రంగా మారాయి. ప్రధానంగా తెలంగాణ యువత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుకున్నది. అంతేకాకుండా వివిధ కేటగిరిలో పోస్టుల సంఖ్యను పెంచడం, ఉద్యోగ నియామకాలలో పారదర్శకత లాంటివి ప్రధాన డిమాండ్లుగా యువత అన్ని రాజకీయ పార్టీల ముందుంచాయి. దీని కనుగుణంగా కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధానమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరుద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు.దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి. దీనికి అనుగుణంగా నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడాలి. గెలిచిన అభ్యర్థులు స్వలాభం కోసం పార్టీలు మారే సంస్కృతిని విడనాడాలి. ప్రకటించిన హామీలను సరిగా అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. ముఖ్యంగా ఉద్యోగ నియామకాలతో యువతను సమర్థ మానవ వనరులుగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి సమపాలల్లో నడవాలి. అప్పుడే వారిని ప్రజలు విశ్వసిస్తారు. ●

# అసలైన జాతి నిర్మాతలు వలసకార్మికులే!

ఐ.ప్రసాదరావు

మనం రోజు అనేక సందర్భాల్లో సినిమా నటులను, సెలబ్రిటీలను, రాజకీయ నాయకులను, పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలను తరచూ గౌరవిస్తూ ఉంటాం. కొన్నిసార్లు వారు చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డులు ప్రదానం చేస్తూ ఉంటారు. కానీ ప్రజలకు, దేశ అవసరాలకు అనుగుణంగా నిర్మించే వివిధ టన్నెల్స్, బ్రిడ్జీలు, జాతీయ రహదారులు, రైల్వేలైన్లు, అందమైన భవనాలు, పెద్ద పెద్ద కంపెనీలు, విగ్రహాలు వంటి నిర్మాణాల్లో కీలకపాత్ర పోషించేది వలసకార్మికులే. వీరిని గుర్తించేది ఎవరు? దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి సగటున 35 నుంచి 40 శాతం మంది ప్రజలు వివిధ ప్రాంతాలకు వలస వెళుతూ వివిధ నిర్మాణాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. దీనికి ప్రధానకారణం ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఆ ప్రభుత్వాలు ఉచితాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచకపోవడమే. దీంతో పొట్టచేత పట్టుకుని, కుటుంబ సభ్యులను వదిలి ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల మంది దేశంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర,కేరళ, న్యూఢిల్లీ, బెంగళూరు, చెన్నై, పంజాబ్, హైదరాబాద్ వంటి రాష్ట్రాలకు, నగరాలకు వలస వెళుతున్నారు. ముఖ్యంగా బీహార్, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఈ వలసలు ఎక్కువగా ఉంటున్నాయి అని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో వలస కార్మికులు ప్రయాణ సమయాల్లోనే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఎంత బాధాకరం. వీరి కుటుంబాలకు రక్షణ, భద్రత ఏది? వలస కార్మికులతోటే దేశ ప్రగతి జరుగుతుంది. అద్భుతమైన కట్టడాలు ఆవిష్కరింపబడుతున్నాయి. మనదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుతోంది. గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహం, వివిధ జాతీయ రహదారులు, నూతన పార్లమెంట్ భవనం, తీగల వంతెనలు, సొరంగాలు, ఆనకట్టలు, బ్రిడ్జీలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిటలు, గ్రీన్ బిల్డింగ్స్, అద్దాల భవంతులు, స్టూడియోలు ఇలా అనేక నిర్మాణాల్లో వలసకార్మికులు పాత్ర చిరస్మరణీయం. కానీ ఈ వలస కార్మికులను



కేవలం కూలీవారిగా మాత్రమే యజమానులు, సంస్థలు ప్రభుత్వాలు చూస్తున్నాయి. వీరి భద్రతకు, వేతనాలకు సరైన చట్టాలు అమలు చేయడం లేదు. ముఖ్యంగా ప్రమాదం సంభవించినప్పుడు సరైన పరిహారం, కుటుంబ సభ్యులకు భద్రత కల్పించడం లేదు. ఇంటర్ స్టేట్ మైగ్రేట్ వర్క్‌మెన్ యాక్ట్ 1979లో వచ్చింది. ఈ చట్టం ప్రకారం వలస కార్మికులకు నివాసం, సరైన వేతనాలు, ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు, పిల్లలకు విద్యవైద్యం వంటివి సమకూర్చాలి. కానీ ఇవి ఏమైన సక్రమంగా అమలు జరగడం లేదు. కొవిడ్ కాలంలో 2020-21సంవత్సరకాలంలో వలస కార్మికులు వెతలు, మన అందరికీ కన్నీళ్లు తెప్పించింది.నేటికీ మన కళ్లముందు కదలాడుతుంది. నేడు సిల్క్యారా టన్నెల్ ఉత్తరకాశీలో సుమారు పదుల సంఖ్యలో వలసకార్మికులు చిక్కుకుని ఉన్న సంఘటన మనఅందరిలో ఆందోళన కలిగించింది. ప్రస్తుతం దేశమంతటా వారందరూ క్షేమంగా బయటపడాలని కోరుకున్నారు. ప్రజలు కోరుకున్నట్లే కార్మికులందరూ క్షేమంగా బయటపడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఉన్నకోట్ల వలస కార్మికుల భద్రత కోసం పదునైన చట్టాలు తయారుచేయాలి.వారి వేతనాల కోసం, కుటుంబ సభ్యుల విద్య,వైద్యం కోసం, ఆర్థిక భరోసా కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశప్రజలకు అవసరమయ్యే వివిధ నిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల పాత్ర మరువలేనిది. నిజమైన జాతి సంపద నిర్మాతలుగా వీరిని గుర్తించాలి. గౌరవించాలి. భవన నిర్మాణాల్లో, వ్యవసాయ రంగంలో, ఇటుక బట్టీల్లో, ప్రమాదకరమైన పరిశ్రమల్లో వీరు అందిస్తున్న సేవలు మరువలేనివి. దేశ జాతీయ ఉత్పత్తిలో వీరి పాత్ర ముఖ్యమైనదిగా అందరూ భావించాలి. శ్రీశ్రీ చెప్పినట్లు 'తాజ్ మహల్' సౌందర్యానికి కారుకులైన శ్రామికులను మరువరాదు. అలాగే నేడు ఈ 21వ శతాబ్దంలో దేశానికి, ప్రజలకు అవసరమైన వివిధనిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల సేవలు సదా కొనియాడదగినవి. వారే నిజమైన జాతి నిర్మాతలు అని గ్రహించాలి. వారి భద్రత కోసం ఇకనైనా మంచి నిర్ణయాలు పాలకులు తీసుకుంటారు అని ఆశిద్దాం. ముఖ్యంగా ప్రతీరాష్ట్రం ఆయా రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే వలస కార్మికులు అనే మాట కనుమరుగు అవుతుంది. ●

# వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ సాధ్యమేనా?

డి.జె.మోహనరావు

నవంబరు 29న జరిగిన కేంద్ర కేబినెట్లో వ్యవసాయ రంగంలో వినియోగం కోసం మహిళా సంఘాలకు డ్రోన్‌లను అందచేస్తామని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో డ్రోన్ల అవశ్యకత, ఉపయోగాల గురించి పరిశీలిస్తే సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థూలజాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది. ప్రస్తుతం ఈరంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అనుకూలత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం,అధిక రసాయన మందులు వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరుల లేమి మొదలైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు. భారతదేశంలో డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయంలో ఉపయోగించడం సామాజిక, ఆర్థికపరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. నేల విశ్లేషణ, వ్యవసాయ రసాయనాలు, పంట పర్యవేక్షణ, నీటిపారుదల నిర్వహణ, పంట ఆరోగ్యం అంచనా, పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో-ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులలో డ్రోన్లు ఉపయోగపడతాయి. రైతుల సమయం, శ్రమ, నీటి ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి,పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలుకల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు, తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిమాణంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీనికి అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంట వేయడం, సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు, ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. యేటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడు



తుంది. నానో, యూరియా, నానోడిఎపిలను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇవి కొత్తరకాలైన ఎరువులు, ఇవి సాంప్రదాయక వాటి కంటే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైనవి. ఈ ఎరువులు పంట ఉత్పాదకతను ఎనిమిది శాతం నుండి 25 శాతం పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50-70 శాతం తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు, ఇతర రసాయనాలను పంటలపై కచ్చితమైన, సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృధాను తగ్గించడానికి, రైతులు, పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది.పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా,అనుకూలమైన రీతిలో రవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీనివల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు. రైతులకు వారి పంటల వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూ వివాదాలను పరిష్కరించడానికి, భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు పంటల నాణ్యత, పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు. కూలీల లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటిని తాకడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పురుగులు లేదా జంతువుల కాటు వంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో డ్రోన్ల హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల, దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది. ఐదు లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు. డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా, సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి, రైతుల లాభాలను పెంచడానికి సహాయపడుతుంది. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందచేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంబించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను, విముఖతను సృష్టించవచ్చు. డ్రోన్ సాంకేతికత,సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే వ్యవసాయ రంగంలో వచ్చే సమస్యలను అధిగమించడమేకాక భారత దేశంలోని లక్షలాది మంది రైతుల జీవితాన్ని ఇవి మారుస్తాయి. ●

# ముంచెత్తిన 'మిచౌంగ్' తుపాను



**చెన్నై, డిసెంబరు 4:** బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలను చుట్టుముట్టింది. భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు ఉత్తరకోస్తాలోని చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, నాగపట్టణం, కడలూరు, తిరువళ్లూరుజిల్లాలు ఈ తుపాను వర్షాలకు అతలాకుతలం అయ్యాయి. చెన్నై నగరంలోని అనేక లోతట్టుప్రాంతాలు వర్షపునీట మునిగిపోయాయి. నెల్లూరు మచిలీపట్టణం మధ్య మంగళవారం మధ్యాహ్నానికి తీరం దాటుతుందన్న హెచ్చరికలతో కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నాయి. మీనంబాక్కంలో 196 మిల్లీమీటర్లు, నుంగంబాక్కంలో 154.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా సోమవారం మూతపడ్డాయి. ప్రైవేటు కంపెనీలు కూడా తమతమ ఉద్యోగులను ఇంటి నుంచే పని విధానానికి అనుమతించాలని ప్రభుత్వం కోరింది. సుమారు ఐదు వేలకుపైగా సహాయ శిబిరాలను కోస్తాజిల్లాల్లో ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నప్పటికీ భారీ వర్షంతో పార్కింగ్‌చేసిన కార్లు కూడా వర్షపునీటిలో కొట్టుకునిపోవడం కనిపించింది. మిచౌంగ్ తుపాను సమసనయలను అధిగమించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం అయిందని, భద్రతాప్రమాణాలను ప్రజలు పాటించాలని ముఖ్యమంత్రి కోరారు.

## తమిళకోస్తాలో కుండపోత వర్షం

కేవలం అత్యవసరాలకు మినహాయించి ప్రజలు ఎవ్వరూ బయటకు రావద్దని కోరారు. వ్యాసర్పాడి, బేసిన్‌బ్రిడ్జిని భారీ వర్షాల కారణంగా రాకపోకలు నిలిపివేసారు. దీనివల్ల ఆరురైళ్లను రద్దుచేసారు. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌నుంచి కోయంబత్తూరు, మైసూరు పోయే రైళ్లకు విఘాతం కలిగింది. రద్దుచేసిన రైళ్లప్రయాణీకులకు పూర్తిమొత్తం రీఫండ్ చేస్తామన్నారు.

మొత్తం 14 సబ్ వేలను కూడా మూసి వేసారు. వీటిలో ఎక్కువ వర్షపునీరు నిలిచిపోవడమే కారణమని తేలింది. మొత్తం 12 దేశీయ రూట్ల విమానాలు నాలుగు అంతర్జాతీయ విమానాలు కూడా రద్దుయ్యాయి. అలాగే బయటినుంచి వచ్చే ఆరు అంతర్జాతీయ విమానాలను బెంగళూరుకు బదలాయించారు. చెన్నై ఎయిర్‌పోర్టురన్‌వేను సోమవారం మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది ఎన్డీఆర్ఎఫ్, తొమ్మిది ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తుపాను పీడిత విల్లుపురం, మైలాదుత్తురై, నాగపట్టణం, తిరువళ్లూరు, కడలూరు, చెంగల్‌పట్టు జిల్లాల్లో సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి.

చెన్నై బయట ఉన్న చెంబరమబాక్కమ్ రిజర్వాయరునుంచి నీటిని డిశ్చార్జి చేస్తున్నారు. 1500 క్యూసెకులవరకూ విడుదలచేసారు. దీనివల్ల లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీటిని కూడా బయటకు పంపించేందుకు వీలవుతుందని అంచనా.



# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

## 13 మంది మృతి

**ఇంఫాల్,డిసెంబరు 4 :** ఇరు జాతుల మధ్య వైరం కారణంగాఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.కొద్ది రోజుల క్రితం శాంతి పునరుద్ధరణలో భాగంగా తిరుగుబాటు వర్గంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి.దీంతో ఘర్షణలు తగ్గుతాయని భావించారు.కాని సోమవారం తెంగ్నౌపాల్ జిల్లా సైబాల్ సమీపంలోని లీతు గ్రామంలో రెండు తెగలకు చెందిన జనం మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒకరినొకరు కర్రలు, రాళ్లతోకొట్టుకున్నారు. తుపాకులతో కాల్చుకున్నారు. 13 మంది మృతి చెందారు. అయితే, ఈ ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన వారు లీతూ గ్రామానికి చెందిన వారు కాదని అధికారులు ప్రాథమిక విచారణలో తేలింది. వేరే ప్రాంతం నుంచి వచ్చి ఈ గ్రూపు గ్రామంలోని మరో తెగకు చెందిన గ్రూపుతోఘర్షణకు దిగిందని భద్రతాధికారులు చెప్తున్నారు. స్థానికులు కాకపోవడంతో మరణించిన 13 మంది ఎవరనేది ఇంకా గుర్తించలేదు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఈ ఏడాది మే 3న మణిపూర్‌లోని మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణలు కొన్ని నెలలపాటు కొనసాగాయి.

ఈ హింసాత్మక ఘటనల్లో మొత్తం 182 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50వేల మంది నివాసాలను కోల్పోయారు. ఈ ఘర్షణల కట్టడి కోసం ఆ రాష్ట్రంలో భారీగా బలగాలను మోహరించారు. ఇంటర్నెట్ సేవలపై కూడా నిషేధం విధించారు. ఇటీవలే పరిస్థితి అదుపులోకి రావడంతో ఇంటర్నెట్ సేవలను తిరిగి పునరుద్ధరించారు. ఇంతలోనే మళ్లీ తెగల నడుమ ఘర్షణలు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది.




# కొండచరియలు విరిగిపడి 47 మంది మృతి

**టాంజానియా,డిసెంబరు 4 :** కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షల కారణంగా తూర్పు ఆఫ్రికా అతులా కుతులమవుతోంది. ఉత్తర టాంజానియాలో కురిసిన వర్షానికి వరదలు సంభవించాయి. రాజధాని డోడోమాకు ఉత్తరాన 300 వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కటేష్ పట్టణంలో మొన్నభారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా సంభవించిన వరదల ధాటికి కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ ఘటనలో సుమారు 47మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 85 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. టాంజానియా అధ్యక్షురాలు సమియా సులుహు హాస్సన్ ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న కాప్ 28 పర్యావరణ సదస్సుకోసం ఆమె దుబాయ్ వెళ్లారు. ఇక దేశంలోని ప్రస్తుత పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను కాపాడేందుకు తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# మ్యూనిచ్‌ను ముంచెత్తిన హిమపాతం

## స్తంభించిన జనజీవనం

**మ్యూనిచ్,డిసెంబరు 4 :** ఐరోపాలోని పలు దేశాల్లో విపరీతమైన మంచు కురుస్తోంది. హంగేరీ, స్వీడన్,జర్మనీ, స్విట్జర్లాండ్,ఎస్టోనియా, ఆస్ట్రియా, చెక్ రిపబ్లిక్ దేశాల్లో గత కొన్ని రోజులుగా భారీగా హిమపాతం కురుస్తోంది. రహదారులపై దట్టంగా మంచు పేరుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా జర్మనీలో మంచు తుఫాను కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఇక్కడ నిత్యం రద్దీగా ఉండే మునిచ్ విమానాశ్రయం పూర్తిగా మంచులోకూరుకుపోయింది. దీంతో 760 విమాన సర్వీసులు రద్దయ్యాయి. మొదట 2,3తేదీలలో విమానాల రాకపోకలను నిలిపివేశారు.

మూనిచ్ నగరంలోని బస్సులు, రైలు సర్వీసులు కూడా పూర్తిగా నిలిచిపో యాయి. ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌ను మూసి వేసినట్లు జర్మనీ జాతీయ రైల్వే కంపెనీ వెల్లడిం చింది. దీంతో ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో పెద్ద సంఖ్యలోప్రజలు చిక్కుకుపోయారు. మంచు తుఫాను ప్రభావంతో జర్మనీలోని చాలా ప్రాంతాలో విద్యుత్ సరఫరా కూడాఆగిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక స్విస్ ఆర్థిక రాజధాని జ్యురిచ్‌లోకూ ఇదే పరిస్థితి.పలు విమా నాలు అధికారులు రద్దు చేశారు. తీవ్ర హిమపాతం కారణంగా ప్రముఖ పుట్‌బాల్ లీగ్ బుండెస్లిగలో బెరిన్ మునిచ్- యూనియన్ బెర్లిన్ మధ్య రెండవ తేదీన మ్యాచ్ కూడా హిమపాతం కారణంగా రద్దయింది. మ్యాచ్ ఆరంభానికి ముందేఐదున్నర గంటల ముందే మంచు తీవ్రంగా కురవడంతో భద్రత రీత్యా ఆటను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మ్యాచ్‌ను త్వరలో మళ్లీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# చౌహాన్‌కు మేలుచేసిన 'లాడ్లీ బెహనా'



**భోపాల్, డిసెంబరు 4:** మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ముచ్చటగా ఐదుసార్లు అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఈసారి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేపట్టిన సంక్షేమకార్యక్రమాలేనని తెలుస్తోంది. ప్రత్యేకించి మహిళలకోసం ఏర్పాటుచేసిన లాడ్లీ బెహనా పథకం ఈ ఎన్నికల్లో చౌహాన్‌కు ఎంతో మేలుచేసింది. మహిళా ఓటుబ్యాంకు మొత్తం బిజెపికే పట్టంకట్టారు. లాడ్లీ బెహనా పథకంతో మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా నిలదొక్కుకునేందుకు ఉపకరిస్తుంది. ఈపథకమే ఇపుడు బిజెపిగెలుపునకు మాస్టర్‌స్ట్రోక్‌గా పనిచేయడంతోపాటు ఐదోసారి సీఎంగా చౌహాన్ పగ్గాలుచేపట్టేందుకు దోహదంచేసింది. ముఖ్యమంత్రి లాడ్లీబెహనా పథకం ఈఏడాది మార్చినెలలోనే ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈపథకం కింద 23-60 ఏళ్లమధ్యఉన్న మహిళలు ప్రతినెల వారి బ్యాంకు ఖాతాలకు వెయ్యిరూపాయలు చొప్పున పొందుతారు. ఈ మొత్తంక్రమేపీ మూడువేల రూపాయలు పెంచుతామని బిజెపి ప్రకటించింది. మహిళలను ఆర్థిక స్వతంత్రులుగాచేయడమే ఈ పథకం లక్ష్యమని వారి ఆరోగ్యం, పౌష్టికాహార అవసరాలను కూడా తీరుస్తుందని చౌహాన్‌ప్రభుత్వం ప్రకటించింది. వివాహితలు, 23-60 ఏళ్లమధ్యలో ఉన్న మహిళలు ఈపథకానికి అర్హులు. వితంతువులు, విడాకులు పొందినవారు, ఒంటరి మహిళలు వంటివారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. వారి వార్షిక ఆదాయం 2.5 లక్షలకు మించి ఉంటేవారు అర్హులు కాదు. ఈ పథకం కింద రాష్ట్రంలో 1.25 కోట్లమంది మహిళలు ఎంపికయ్యారు. వారికి 99శాతం పథకం సొమ్ము ఖాతాల్లో జమచేసారు. కేవలం 100 రోజుల్లోనే ఇదంతా పూర్తి చేస్తారు. ఇందుకోసం వందలాదిగా శిబిరాలు ఏర్పాటుచేసి మహిళల రిజిస్ట్రేషన్ పూర్తిచేసారు. ఆధార్ డేటాబేస్‌తో ఈపథకం పూర్తిచేసినట్లు ఎంపి రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఎండి అభిజిత్ అగర్వాల్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లో 23 వేల పంచాయతీలు,ఏడువేలకుపైగా వార్డులున్నాయి. మూడునెలల్లోనే 40 మంది సభ్యుల బృందం ఈ ప్రకరియను పూర్తిచేసింది. ఏటా పెంచుకుంటూ మూడువేల రూపాయలకు పెరుగుతుందని చెప్పారు. ఎన్నికల సంవత్సరంలో ఈపథకం చౌహాన్‌కు, బీజేపీకి బాగా ఉపయోగపడింది. 15-49 ఏళ్లమధ్యవయసు మహిళలు 23 శాతం మంది ఉన్నారు. 55శాతం మంది మహిళల్లో రక్తహీనత కనిపిస్తున్నది. వీరందరికి సంక్షేమం దృష్ట్యా ఇలాంటి పథకాలు ఉపకరిస్తాయని నిపుణులుచెపుతున్నారు. 40శాతం మహిళలకు సొంతంగా జాయింట్‌గా ఇళ్లున్నాయి. 38.5 శాతం మందికి సొంతంగా మొబైల్ ఫోన్లు ఉన్నాయి. కార్మికశక్తిలో పట్టణగ్రామీణప్రాంతాల్లో గణనీయంగా పనిచేస్తున్నారు. ఈపథకం కేవలం మహిళల కోసమేనని ప్రవేశపెట్టిన చౌహాన్ ప్రభుత్వం ఆ పథకం ఫలాలను ఎన్నికల్లో సాధించింది.

# హమాస్ స్థావరాలపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్




**హమాస్, డిసెంబరు 4 :** ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులను ప్రారంభించింది. నిన్న ఒక్క రాత్రే వందల కొద్దీ హమాస్ స్థావరాలపై దాడులు చేసింది. మరోవైపు గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన కీలక సభ్యుల బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనుంది. హమాస్‌తో యుద్ధాన్ని పునఃప్రారంభించిన తర్వాత ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను ఏ మాత్రం తగ్గించలేదు. నిన్న రాత్రి దాదాపు 200 హమాస్ లక్ష్యాలపై వైమానిక దళం బాంబింగ్ చేసింది. ఐడీఎఫ్ దళాలు చేపట్టిన భూతల ఆపరేషన్‌కు మద్దతుగా ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై ఐడీఎఫ్ స్పందిస్తూ.. తమ నెగెవ్ బ్రిగేడ్ గాజాలోని పలు హమాస్ స్థావరాలను ధ్వంసం చేసిందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర గాజాలోని బెయిట్ హౌస్‌లో ఉన్న ఓ పాఠశాలలో హమాస్ స్థావరాన్ని గుర్తించారు. దీనిని ఇజ్రాయెల్ దళాలపై దాడులకు వాడుతున్నట్లు చెప్పారు. ఆ స్కూల్ కాంప్లెక్స్‌లోనే దళాలు రెండు సొరంగాలకు చెందిన ద్వారాలను కనుగొన్నాయి. వీటిల్లో ఒక దానిలో ఇజ్రాయెల్ దళాల కోసం ఏర్పాటు చేసిన ట్రాప్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు. క్షిపణులు, గన్స్‌తో సంచరిస్తున్న హమాస్ కార్లను తాము ప్రధానంగా లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ నౌకదళం కూడా గాజాతీరంలో హమాస్ అబ్జర్వేషన్ పోస్టులే లక్ష్యంగా దాడులు చేసింది. బందీగా ఉన్న యోనాతన్ సమారానో అనే యువకుడిని హమాస్ హత్యచేసినట్లు ఇజ్రాఎల్ దళాలు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాయి. అతడి మృతదేహం ఇప్పటికీ హమాస్ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నాయి. అక్టోబర్ 7న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో ఇతడిని కిడ్నాప్ అనంతరం అతడితో సంబంధాలు తెగిపోయాయి. కొన్నాళ్లకు అతడతోపాటు ఉన్న మిత్రుల మృతదేహాలు బయటపడ్డాయి. అతడిని కూడా హమాస్ కాల్చేసినట్లు తర్వాత తెలిసింది. యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన ఓ బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఆధ్వర్యంలోని బృందం ఇజ్రాయెల్‌లోని కీలక అధికారులు,వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా అథారిటీ నేత మహమూద్ అబ్బాస్‌తో భేటీ కానున్నారు.

# నాసా కంటే ఎక్కువ డేటా ట్రాన్స్‌ఫర్!



**టోక్యో,డిసెంబరు 4 :** ప్రస్తుత పరిస్థితుల్లో ఏ చిన్న సందేహం వచ్చినా తెలుసుకునేందుకు ఇంటర్నెట్‌లో వెతుకుతుంటాం. సాంకేతిక అందుబాటులోకి వచ్చాక ఇంటర్నెట్ వినియోగం పెరిగిపోయింది. అందుకే వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించేందుకు కంపెనీలు పోటీపడుతున్నాయి. తాజాగా జపాన్‌కు చెందిన పరిశోధకుల బృందం ప్రపంచంలోనే అధిక ట్రాఫిక్ కలిగిన ఇంటర్నెట్‌ను సరఫరా చేసి రికార్డు నెలకొల్పారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా సెకనుకు 22.9 జరిగిన యూరోపియన్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టికమ్యూనికేషన్‌లో ఈ పరిశోధన నివేదికను సమర్పించారు. జపాన్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ (ఎన్ఐసీటీ) సెకనుకు 22.9 పెటాబిట్‌ల (1పెటాబిట్ అంటే 10 లక్షల మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.ప్రపంచంలోనే అత్యధిక ట్రాఫిక్ కలిగిన డేటాను ఇంటర్నెట్ ద్వారా సరఫరా చేశారు. దీంతో ఇంటర్నెట్‌లోని మొత్తం ట్రాఫిక్‌ను సెకండ్ బై సెకండ్ 22 సార్లు ప్రసారం చేయవచ్చు. నాసా కూడా సెకనుకు 46 టెరాబిట్‌ల డేటాను మాత్రమే ట్రాన్స్ ఫర్ చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచం అత్యంత వేగంగా దాదాపు సెకనుకు 10 గిగాబిట్ డేటాను ట్రాన్స్ ఫర్ చేసే అవకాశం ఉంది. కానీ చాలా వరకు సెకనుకు వందల మెగాబిట్ డేటాను మాత్రమే సరఫరా స్పీడ్‌ను సాధించడానికి కొన్ని అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను ఉపయోగించింది. డేటాను ప్రసారం చేయడానికి ఒక కోర్ ఛానల్‌కు బదులుగా, 38 ఫైబర్ కేబుళ్లను వినియోగించింది.

వీటిలో ఒక్కోటి 3 మోడ్‌ల చొప్పున మొత్తం 114 ఛానెల్‌ల ద్వారా డేటాను ప్రసారం చేశారు. ప్రతి ఛానెల్‌లోని ప్రతి మోడ్ ద్వారా 750 వేవ్‌లెంత్, 18.8 టెరాహెడ్జెస్ బ్యాండ్ విడ్త్‌తో ఈ డేటాను పంపించినట్లు తెలిపింది. అయితే కనెక్షన్‌లోని కొన్ని లోపాలు సవరించి ఆప్టిమైజ్ చేయడం వల్ల దాని ప్రస్తుత వేగం సెకనుకు 24.7 పెటాబిట్‌కు చేరుకోగలదని బృందం సభ్యులు తెలిపారు. అయితే, ఇకపై మనకు కావాల్సిన ఎంత డేటా అయినా సెకనులో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అనుకుంటున్నారేమో. ఈ డేటాను డీకోడ్ చేయడానికి సంక్లిష్టమైన సిగ్నల్ ప్రాసెసింగ్ ఉంటుందని చెప్పింది. దీనికి ఎంఐఎంఓ రీసీవర్లు అని పిలువబడే ప్రత్యేక పరికరాలు నెట్‌వర్క్‌లో ఇన్‌స్టాల్ చేయాలని వివరించింది. ప్రస్తుతం 4కోర్ వర్షన్ ద్వారా ఒక్కోమోడ్ విధానంలో సెకనుకు 1పెటాబిట్ డేటా ట్రాన్స్ ఫర్ చేసే అవకాశం ఉందని తెలిపింది.




# మాల్దీవులు నుంచి దళాలు వెనక్కి

## అంగీకరించిన భారత్: మయిజు

**మాలే, డిసెంబరు 4:** ద్వీప దేశమైన మాల్దీవుల్లో మోహరించిన దళాలను వెనక్కి తీసుకునేందుకు భారత్ అంగీకరించినట్లు ఆదేశ అధ్యక్షుడు మహ్మద్ మయిజు వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాకు తెలియచేశారు. దుబాయ్ వేదికగా పర్యావరణ సదస్సు కాప్-28 సమావేశాలు కొనసాగుతున్న విషయం విదితమే. అయితే ఈ సందర్భంగా భారత్ ప్రధాని మోడీ, మయిజు సమావేశం అయ్యారు. దీనిలో అభివృద్ధి, ఆర్థిక తదితర అంశాలపై చర్చలు జరిపారు. 'సదస్సులో భాగంగా ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చలు జరిపాం. అయితే మా దేశంలో ఉన్న భారత దళాలను వెనక్కి తీసుకోవాలని మరోసారి కోరాం. దీనికి ఢిల్లీ ప్రభుత్వం అంగీకరించింది. అంతేకాకుండా అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించాం' అని మయిజ్జు పేర్కొన్నారు. కాగా ప్రధాని మోడీ మాల్దీవులు అధ్యక్షుడితో జరిపిన చర్చలను ఎక్స్ వేదికగా తెలిపారు. 'అధ్యక్షుడు మయిజు'తో సమావేశం సందర్భంగా అభివృద్ధి సహకారం, ఆర్థిక సంబంధాలతోపాటు భారత్-మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించాం' అని తెలిపారు. ఇదిలా ఉండగా, భారత్‌కు చెందిన దాదాపు 70 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం మాల్దీవుల్లోఉంటోంది. భారత్‌సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. తాను అధికారంలోకి వస్తే భారత్ బలగాలను వెనక్కి పంపిస్తానని మయిజు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మాల్దీవులకు అధ్యక్షుడిగా మయిజు ప్రమాణం చేసిన ఒక రోజు వ్యవధిలోనే తమ దేశం నుంచి భారత దళాలను వెళ్లిపోవాలని, తాము పూర్తి స్వతంత్రంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# నా మాటలను బిజెపి వక్రీకరించింది..

## సనాతన వివాదంపై ఉదయనిధి



**చెన్నై, డిసెంబరు 4:** సనాతన వివాదంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి స్పందించారు. కరూర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రధాని మోడీ, బిజెపిని తప్పు పట్టారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తాను చేసిన ప్రకటనపై మరోసారి వివరణ ఇచ్చుకొన్నారు. తాను గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీవాడుకొన్నారని ఆరోపించారు. 'నేను నరమేధానికి పిలుపు ఇచ్చినట్లు ప్రధాని చెప్పారు. ఈ క్రమంలో నేను అనని మాటలు కూడా అన్నట్లు మోడీ ప్రజలకు చెప్పారు. కానీ నేను ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని మాత్రమే అన్నాను. దానిని వారు చిలువలు పలువలుగా వక్రీకరించారు. దీంతో దేశం మొత్తం నా వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి' అని పేర్కొన్నారు. 'నా తలపై ఓ బాబా రూ.5కోట్లనుంచి రూ.10కోట్ల బహుమతిని ప్రకటించారు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో నడుస్తోంది. నాకు న్యాయస్థానాలపై నమ్మకం ఉంది. వారు క్షమాపణ కోరారు. నేను మాత్రం అటువంటిదేమీ ఉండదని చెప్పాను. నేను స్టాలిన్ కుమారుడిని, కలైంజ్ఞర్ మనవడిని. వారి భావజాలాన్ని మాత్రమే గౌరవిస్తానని వెల్లడించాను' అని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ నెలలో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ, 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై దేశ వ్యాప్తంగా దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

# ఇండొనేసియాలో బద్దలైన అగ్ని పర్వతం

## 11 మంది పర్వతారోహకుల మృతి

**జకార్తా, డిసెంబరు 4:** ఇండోనేషియాలోని పశ్చిమ ప్రాంతంలో ఓ అగ్ని పర్వతం బద్దలైంది. ఈ ఘటనలో 11మంది పర్వతారోహకులు మృతి చెందారు. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. సుమత్రా దీవిలో మౌంట్ మరపిలో ఉన్న అగ్నిపర్వతం విస్ఫోటనంచెందడంతో బూడిత ఆకాశంలో మూడు వేల మీటర్ల ఎత్తుకు వ్యాపించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. 'అగ్ని పర్వతం విస్ఫోటనం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో మొత్తం 75 మంది పర్వతారోహకులు ఉన్నట్లు మా వద్ద సమాచారం ఉంది. వారిలో 49 మందిని కాపాడాం. 11 మంది మరణించారు. మరో 12 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. కాపాడిన వారిలో కొందరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. గల్లంతైన వారి ఆచూకీ కనుగొనేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి' అని పడాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధిపతి అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఇండోనేషియాలోని మౌంట్ మరపి ప్రాంతంలో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీచేశారు. వారాంతం కావడంతో పర్వతారోహ కులు ట్రెక్కింగ్ చేసే సమయంలో అగ్ని పర్వతం ఒక్కసారిగా విస్ఫోటనం చెందడంతో

# అసెంబ్లీలో పెరిగిన మహిళా ఎమ్మెల్యేలు

## 2014లో 9 మంది ఎన్నిక, 2018లో 6కు పడిపోయిన సంఖ్య
## ఈసారి 10 మందికి పెరిగిన ప్రాతినిధ్యం



**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి మహిళా ఎమ్మెల్యేల సంఖ్య పెరగనుంది. మొదటిసారి రెండంకెల సంఖ్యలో మహిళలు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే ఈ సంఖ్య కూడా బాగా తక్కువనే చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలతో పాటు, స్వతంత్రులు అందరూ కలిపి మొత్తం 221 మంది మహిళలు తాజాగా జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలోకి దిగారు. వీరిలో కేవలం 10 మంది మాత్రమే విజయం సాధించారు. వీరిలో కాంగ్రెస్ నుండి అత్యధికంగా 6గురు, బిఆర్ఎస్ నుండి 4గురు మహిళలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా పాలకుర్తి నుండి యశస్వినీరెడ్డి, ములుగు నుండి దనసరి అనసూయ, వరంగల్ తూర్పు నుండి కొండా సురేఖ, నారాయణపేట్ నుండి చిట్టెం పర్ణికారెడ్డి, సత్తుపల్లి నుండి మట్టా రాగమయి కోదాడ నుండి పద్మావతిరెడ్డి విజయం సాధించారు. బిఆర్ఎస్ నుండి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాశ్యనందిత, మహేశ్వరం నుండి సబితాఇంద్రారెడ్డి, ఆసిఫాబాద్ నుండి కోవల లక్ష్మి, నర్సాపూర్ నుండి వాకిట సునీతాలక్ష్మారెడ్డి గెలుపొందారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో మొత్తంగా 221 మంది మహిళలు పోటీ చేయగా, వీరిలో ప్రధాన రాజకీయ పార్టీల నుండి 34 మంది మహిళలు ఎన్నికల గోదాలోకి దిగారు. అత్యధికంగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) నుండి 13 మంది మహిళలకు టిక్కెట్ దక్కింది. కాంగ్రెస్ పార్టీ నుండి 12 మందికి, భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుండి 8 మంది, జనసేన పార్టీ నుండి ఒకరికి అసెంబ్లీ టికెట్లు దక్కాయి. అయితే వీరిలో 10 మంది మాత్రమే గెలుపొందారు.

కాంగ్రెస్ నుండి 6 గురు మహిళలు, భారత రాష్ట్ర సమితి నుండి 4గురు ఉన్నారు. గెలిచిన ఈ 10 మందిలో నలుగురు తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన వారే కావడం విశేషం. 2014 అసెంబ్లీ ఎన్నికల నుండి చూస్తే 10 మంది మహిళలు తెలంగాణ అసెంబ్లీలోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. వీరిలో సబితాఇంద్రారెడ్డి, గొంగిడి సునీతారెడ్డి, దనసరి అనసూయ, హరిప్రియ, పద్మాదేవేందర్‌రెడ్డి, కోవాలక్ష్మి, సునీతాలక్ష్మారెడ్డి, బడే నాగజ్యోతి, 2014 ఎన్నికల్లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్, ప్రస్తుత భారత రాష్ట్ర సమితి) నుండి పద్మాదేవేందర్‌రెడ్డి, కోవ లక్ష్మి, కొండా సురేఖ, బొడిగె శోభ, గొంగిడి సునీతారెడ్డి, అజ్మీరా రేఖానాయక్, కాంగ్రెస్ నుండి గీతారెడ్డి, డీకె అరుణ, పద్మావతిరెడ్డి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే 2018 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఆ సంఖ్య 6కు పడిపోయింది. ఆ ఏడాది అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కేవలం 6 గురు ఎన్నికయ్యారు. వీరిలో సబితాఇంద్రారెడ్డి, దనసరి అనసూయ అలియాస్ శీతక్క, భానోతు హరిప్రియ, అజ్మీరా రేఖానాయక్, గొంగిడి సునీతారెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి ఉన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా నేతలకు రాజకీయ పార్టీలు గణనీయమైన సంఖ్యలో టిక్కెట్లు కేటాయించాయి.

సిట్టింగ్ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, గొంగిడి సునీతారెడ్డి, హరిప్రియ, పద్మాదేవేందర్‌రెడ్డిలను బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరిలోకి దింపింది. మాజీ ఎమ్మెల్యేలు, వారి బంధువులైన కోవా లక్ష్మి, సునీతాలక్ష్మారెడ్డి, బొడిగ నాగజ్యోతి, జి లాశ్యానందితకు టికెట్లు ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయించింది. కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ మరియు, కొత్తగా టిక్కెట్లు ఇచ్చింది. దనసరి అనసూయ, పద్మావతిరెడ్డి, కొండా సురేఖ, సునీతారావు, సింగాపురం ఇందిర, పి విజయారెడ్డి, ఎం యశస్వినిరెడ్డి, చిట్టెం పర్ణికారెడ్డి, జి వెన్నెల, సరిత, కోట నీలిమలను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. నమరోవైపు భారతీయ జనతా పార్టీ అమరాజుల శ్రీదేవి, టి అరుణతార, డాక్టర్ భోగ శ్రావణి, రాణి రుద్రమరెడ్డి, మేఘారాణి, కంకనాల నివేదితారెడ్డి, భూక్యా సంగీతలను ఎంపిక చేసింది.

# సతీష్‌కుమార్ ఓటమి భరించలేక యువకుడి ఆత్మహత్యాయత్నం

## అధైర్యపడకండి.. అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే వొడితల

**హుస్నాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఓటమి పాలు కావడం పట్ల మనస్థాపానికి గురైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కూతాటి విజయ్ భాస్కర్ ఆదివారం రాత్రి విషతుల్య రసాయనాలు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు విజయ్‌భాస్కర్‌ను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంతకు ముందు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు నిరాకరించిన విజయ్‌భాస్కర్‌తో బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్‌కుమార్‌తో వైద్యులు ఫోన్‌లో మాట్లాడించారు. సతీష్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓట ములు సహజమని వాటి కోసం ఇలా చేయడం సరికాదని నచ్చజెప్పి వైద్యం చేయించుకునేందుకు ఒప్పించారు. తన ఓటమి పట్ల కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెంది ఇలాంటి కార్యక్రమాలు పాల్పడి తనను బాధించ వద్దన్నారు. ఓడిపోయినా నమ్ముకున్న కార్యకర్తల కొరకు ఎప్పటికి అండగా ఉంటానన్నారు.

# బిఆర్ఎస్ ఓటమితో ఆగిన భూనిర్వాసితుని గుండె



రాచకొండ సత్తయ్య (ఫైల్)

**ములుగు, డిసెంబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి పాలైందన్న విషయాన్ని తెలుసుకొని భావోద్వేగానికి గురై గుండెపోటుతో వ్యక్తి మరణించిన సంఘటన ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. కొండపోచమ్మ సాగర్‌లో భూములు కోల్పోయి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందని కుటుంబాలకు ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నేరుగా సిఎం కెసిఆర్ వారితో మాట్లాడి వారికి రావాల్సిన ప్యాకేజీలన్నింటినీ అందిస్తామని ఓ సమావేశంలో ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం రోజు ఎన్నికల కౌంటింగ్ పూర్తయి బిఆర్ఎస్ ప్రభుత్వానికి సరిపడా సీట్లు రాక కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్న విషయం తెలుసుకున్న రాచకొండ సత్తయ్య(50) తన మేనల్లుడు నవీన్‌తో ఫోన్‌లో మాట్లా డుతూ హామీ ఇచ్చిన ప్రభుత్వమే లేనప్పుడు మాకు ప్యాకేజీ ఇచ్చేది ఎవరు అంటూ భావోద్వేగానికి గురై చాతిలో నొప్పి వస్తుం దంటూ స్పృహ కోల్పో వడంతో అతన్ని స్థానికులు ఆసుపత్రికి తరలి స్తున్న క్రమంలో మా ర్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు, మృతునికి బంధువులు కోరుతున్నారు.

# మళ్లీ ఉద్యోగంలోకి లచ్చిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** డిప్యూటీ కలెక్టర్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి తిరిగి ఉద్యోగంలో చేరారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో సోమవారం సిసిఎల్ఎ నవీన్ మిట్టల్‌ను కలిసి లచ్చిరెడ్డి రిపోర్ట్ చేశారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ శకం ముగిసింది

## ● బిజెపి ఎంపి అరవింద్

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కెసిఆర్ శకం ముగిసిందని, బిఆర్ఎస్ ఇవే చివరి ఎన్నికలు అని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సంవతసçం క్రితం వరకు తెలంగాణ బిజెపి చాలా స్ట్రాంగ్‌గా ఉందన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ చాలా డెవలప్ అయి అధికారంలో వచ్చిందన్నారు. తెలంగాణ రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. హుందాతనమైన భాష ఇప్పుడు వస్తుందన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఈ తరహా భాష ఉండదని, దాడుల సంస్కృతి ఉండదని భావిస్తున్నా మన్నారు. నీచమైన రాజకీయాలకు స్వస్తి పలుకుతూ స్వచ్ఛమైన రాజకీయాలు చేద్దామన్నారు. ఎందుకు బిజెపికి ఎనిమిది సీట్లు వచ్చాయన్న చర్చ అనవసరం, బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే అని ప్రజలకు అర్థమైంది అందుకే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. లిక్కర్ కేసులో కవితను జైలుకు పంపకపోవడం కూడా ఒక కారణం, దీనిపై పార్టీలో చర్చ అవసరం అన్నారు. రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్‌లు పార్టీలే ఉంటాయన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపికి అధికారంలోకి వస్తుందన్నారు. బలమైన అభ్యర్థి లేని చోటు నుంచి నేను పోటీ చేశానన్నారు. నా పార్లమెంటు పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలు గెలిచింది. కోరుట్ల ప్రజలందరికి దన్యవాదాలు తెలిపారు. నన్ను పార్లమెంటు అభ్యర్థిగానే చూశారు ప్రజలు అన్నారు. ఒక్క నయాపైస పంచకుండా రాజకీయాలు చేశానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచింది. నాపైన గెలిచిన అభ్యర్థి రూ.34కోట్లు ఖర్చు చేశారు. రేవంత్‌రెడ్డి కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చారని, ఈ సందర్భంగా నా శుభాకాంక్షలు అని తెలిపారు.

# యాసంగి విత్తన రాయితీలకు మంగళం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. ప్రస్తుత యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# కాంగ్రెస్ పార్టీ పాలించలేదు.. తెలంగాణ ఐదేళ్లు వెనక్కి

## బండి సంజయ్ మార్పుతో బిజెపికి దెబ్బ : మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి



మీడియా సమావేశంలో బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పరిపాలన చేయలేదని., సుమారు 7లక్షల కోట్ల అప్పులో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించలేదని బిజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జితేందర్‌రెడ్డి మాట్లాడారు. గెలుపోటములు రాజకీయంలో సహజమేనని తన కొడుకు మిథున్‌రెడ్డి సుమారు 20వేల ఓటర్ల వరకు సాధించాడని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు మార్పు కోరుకున్నారని, బీఆర్ఎస్ వొద్దనుకున్నారని కేసీఆర్‌కు సెలవు చెప్పాలని నిర్ణయించుకున్నారని అందుకు నిదర్శనమే ఈ ఫలితాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చే అవకాశం లేనందునా, తెలంగాణలో కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం సాధ్యంకాదన్నారు. కాంగ్రెస్ అంటే స్కాంలు, మాఫీ యాలు, బెల్ట్ షాపుల దందా ఉంటుం దన్నారు. బీజేపీలో నాయకత్వ మార్పులు చోటు చేసుకోవడంతో రాష్ట్రంలో పట్టు కోల్పోయినట్లు వెల్లడించారు. బీజేపీ అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను పక్కన పెట్టడంతో క్రమంగా కాంగ్రెస్ చేతిలోకి వెళ్లిపోయిందని చెప్పారు. యువకులు బండి సంజయ్ నాయకత్వాన్ని కోరుకున్నారని బండి వల్ల పార్టీకి పెద్ద ఎత్తున హైప్ వచ్చిందన్నారు. బీజేపీనుంచి బండి సంజయ్ ను తప్పించడంతో ప్రజలకు ఆల్టర్నేటివ్ లేక కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని పేర్కొన్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే సమన్యాయం జరుగుతుం దన్నారు. 2024లో కేంద్రంలో మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వమే వస్తుందని, ఇటీవల 3రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాలే అందుకు నిదర్శనమన్నారు. సమావేశంలో బీజేపీ మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, ప్రేమేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

# కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సిబిఐతో విచారణ జరపాలి

## ఆరు గ్యారంటీలకు ప్రాధాన్యత ఇవ్వాలి
## కేంద్రంలో కాంగ్రెస్ సర్కారు అవశ్యకత ఉంది: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఇఎన్‌సి అనుమతులు లేకుండా రుణం ఎలా పొందారని, దీనిపై సిబిఐ విచారణ చేపట్టాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలోని ఇందిరాభవన్‌లో ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యమ నాయకుడిగా కెసిఆర్‌కు రెండుసార్లు అధికారం అప్పగిస్తే 60 వేల కోట్లతో మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని 6 లక్షల కోట్ల అప్పులతో అప్పుల కుప్పగా మార్చారని, దాంతో రాష్ట్రం దశాబ్దకాలం వెనకబడిందని అన్నారు. కామారెడ్డిలో కెసిఆర్ ఓటమి ప్రజలకు కెసిఆర్ పట్ల వ్యతిరేకతకు అద్దం పడుతోంది. కమీషన్ల కక్కుర్తితో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేస్తే డబుల్‌బెడ్ ఇల్లు రద్దుచేస్తారని ప్రచారంచేసి, లబ్దిదారులను భయాందోళనలకు గురిచేశారని ఆరోపించారు. మోడీ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర సరుకుల ధరలు పెరిగి, సామాన్యులపై భారం మోపారని, నల్లచట్టాలు తాత్కాలికంగా ఉపసంహరించుకున్నప్పటికీ రైతుల మెడపై ఇంకా నల్ల చట్టాల కత్తి వేలాడుతూనే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల శాఖ అనుమతి లేవని పేర్కొన్నారని, సిడబ్ల్యూసి అనుమతి లేకుండా రుణ సౌకర్యం ఎలా కల్పించారని, అనుమతులు ఎలా మంజూరు చేశారనే అంశాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలన్నారు.

# కెసిఆర్ పాలన బిసిలకు చీకటిమయం

## బిఆర్ఎస్ ఓటమి శుభపరిణామం : జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 4, ప్రభాతవార్త:** కేసీఆర్ పాలన బీసీలకు చీకటి పాలన అని, అందుకే కేసీఆర్‌ను ఓడించటంలో బీసీలే కీలక పాత్ర పోషించారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం దోమలగూడలోని బీసీ కార్యా లయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు ద్రోహం చేసిన బీఆర్ఎస్ ఓడిపోవటం, ప్రగతి భవన్ నుండి కేసీఆరన ఫామ్‌హౌస్‌కు పోవటం శుభపరిణామమని అన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో బీసీల సమస్యలపై ఏనాడూ స్పందించలేదని, కనీసం వినతి పత్రాలు స్వీకరించటానికి కూడా సమయం కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నియంతలా వ్యవహరించి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ధర్నాచౌక్‌ను ఎత్తివేయాలని నిర్ణయాలని తీసుకున్నారని గుర్తు చేశారు. సింగరేణి, ఆర్టీసీ వంటి సంస్థలలో కార్మిక సంఘాలు, కుల సంఘాలు ఉండకూడదని నిర్ణయించటం ఆయన నియంత పాలనకు నిదర్శనమని, అదేవిధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నే మార్చాలంటూ అహంకారపూరితంగా వ్యవహరించారని ఆరోపించారు. తెలంగాణ సొమ్మును రెడ్డి, వెలమ నాయకులకు దోచి పెట్టారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నియంత పాలనకు చోటు లేదని ఈ ఎన్నికలు నిరూపించాయని అన్నారు. ఇప్పటికైనా పాలకులు బీసీల సత్తా తెలుసుకుని బీసీలకు సముచిత స్థానం కల్పించకపోతే బీఆర్ఎస్‌కు పట్టిన గతే వారికీ పడుతుందని హెచ్చరించారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు అభినందనలు తెలుపుతున్నామని, కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి, మానవ విలువకు గుర్తింపు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ నాయకులు తాటికొండ విక్రంగౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, గూడూరు భాస్కర్, పానుగంటి విజయ్, బూడిద మల్లికార్జునయాదవ్, పాలకుర్తి కిరణ్‌గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

# సినీ రచయిత చంద్రబోస్‌కు గురజాడ పురస్కారం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** సినీగేయ రచయిత, ఆస్కార్ అవార్డ్ విజేత చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారం దక్కింది. ఈ మేరకు ఈ పురస్కారాన్ని సోమ వారం చంద్రబోస్‌కు ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గప్రసాదరావు ఈ పురస్కారాన్ని బోస్‌కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాకవి గురజాడ విశిష్ట పురస్కారం అందుకోవడం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. గురజాడ స్వగృహ సందర్భన దైవ క్షేత్రంతో సమానంగా ఈ పురస్కారాన్ని భావిస్తున్నానని తెలిపారు. విజయనగరం నేలపై గురజాడ ఇంటిలో అడుగుపెట్టగానే ఏదో తెలియని అనుభూతి కలిగిందన్నారు. మహనీ యుడు పేరున ఇస్తున్న అవార్డు తనకు దక్కడం గర్వంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం తాను రాసిన మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది అనే పాటను పాడిన చంద్రబోస్ ఆహుతులను అలరించారు.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా ప్రొ.కోదండరాం?

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సి) చైర్మన్‌గా టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాంను నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీకి జరగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య ప్రధాన అంశంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులు పేపర్ లీకేజ్‌లు, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో వైఫల్యం వంటి సమస్యలను ఎదుర్కొన్నారు. దీంతో టీఎస్‌పీఎస్‌సి చైర్మన్‌ను మార్చకపోవడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది. ఈ కారణంగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఓట్లు వేశారు. ఎన్నికల ప్రచార సమయంలోనే కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. దీంతో టీఎస్‌పీఎస్‌సికి నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడు పదవులకు దూరంగా ఉన్న ప్రొ.కోదండరాం వంటి విద్యావేత్తకు పదవి అప్పగిస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే టీఎస్‌పీఎస్‌సి చైర్మన్‌గా ప్రొ.కోదండరాంను నియమించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

# ఒంటెలను వధిస్తున్న ముఠా అరెస్టు



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఒంటెలను వధించే ముఠా, పక్కన సజీవంగా వున్న ఒంటె.

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** అక్రమంగా ఒంటెలను వధిస్తున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వధించే దుకు సిద్ధంగా వున్న నాలుగు ఒంటెలను, ఒంటెలను వధించేందుకు వున్న వేట కత్తులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్ సోమవారం మీడియాకు వెల్లడించారు. కర్నాటకలోని బీదర్‌కు చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ (30) ఓ కసాయి.

గతంలో కొన్ని మటన్ దుకాణలలో పనిచేసి ప్రస్తుతం నగరంలోని టోలిచౌకిలో సొంతంగా గొడ్డు మాంసం దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇతని సహచరులు టోలిచౌకికి చెందిన మహమ్మద్ సల్మాన్ (23), సిరాజ్ ఖాన్ (40) కూడా మాంసం దుకాణాలలో పనిచేసిన అనుభవం వుంది. ఇలా ముగ్గురు కలిసి కొంతకాలంగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి హైదరాబాద్‌కు అక్రమగా ఒంటెలను తరలించి వా టిని ఇక్కడ చట్ట విరుద్దంగా వధించి మాంసాన్ని కిలో 400 రూపాయలకు అమ్ముతున్నారు. ఇలా ఇప్పటి వరకు వీరు మూడు ఒంటెలను వధించి వాటి మాంసాన్ని టోలిచౌకి పరిసరాలో అమ్మారు. మరో నాలుగు ఒంటెలు వీరు తమ వద్ద బంధించి, వధించేందుకు రెడీ అవుతున్నారు. కాగా ఈ ముఠా గురించి సమాచారం అందుకు న్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం రాత్రి టోలిచౌకి ప్రాంతంలో వీరి స్థావరంపై దాడిచేసింది. ఈ సం దర్భంగా సజీవంగా వున్న నాలుగు ఒంటెలను, రెండు వేట కత్తులు, కర్ర దుంగలు, మాంసం తూకం వేసేందుకు వున్న యంత్రాలు జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుల ను తదుపరి విచారణ నిమిత్తం గోల్కొండ పోలీసులకు అప్పగించగా ఒంటెలను అటవీ శాఖకు అప్పగించారు.







# సల్మాన్‌భట్‌కు అఫ్ఘాన్ క్రికెట్ బోర్డు ఆఫర్

**కరాచి, డిసెంబరు 4 :** భారత పరనయటనకు ముందు అఫ్ఘానిస్తాన్ క్రికెట్‌బోర్డు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. జట్టు బ్యాటింగ్ కన్సల్టెంట్ పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సల్మాన్ బట్‌ను నియమించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఆఫ్ఘన్ క్రికెట్‌బోర్డు తమ సీనియర్‌పురుషులజట్టు బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా బాధ్యతలుచేపట్టాలని ఆఫర్‌చేసింది. అయితే బోర్డు ప్రతిపాదన ఆతడు అంగీకరిస్తాడా లేదా అన్నది వేచి చూడాలి. భారత్‌లోసిరీస్‌కు ఆఫ్ఘన్ జట్టు బయలుదేరుతోంది.మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడుతుంది. జనవరి 11న మొహాలి వేదికగా తొలి టి20తో ఈ సిరీస్‌ప్రారంభం అవుతుంది. పాక్ సెలక్షన్‌కమిటీ సభ్యుడుగా సల్మాన్‌భట్‌ను ఎంపికచేసారు. అయితే పెద్ద ఎత్తున విమర్శలు వచానచయి. స్పాటఫ్ ఫిక్సింగ్‌కు పాల్పడిన ఆటగాడిని సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఎలా నియమిసానతరని దేశ మాజీ ఆటగాళ్లు విమర్శించారు. దీనితో చీఫ్ సెలక్టర్ వహాబ్‌రియాజ్ 24 గంటలు తిరక్కుండానే పదవినుంచి తప్పించాడు. దీనితో ఇపుడు ఆఫ్ఘన్ బోర్డు ఆతడికి కన్సల్టెంట్‌గా సేవలందించాలని ఆఫర్ ఇచ్చింది.

# అంపైర్‌కు తగిలిన బాల్

## ఆసీస్ విక్టరీకి బ్రేక్

**బెంగళూరు, డిసెంబరు 4:** చిన్నస్వామి స్టేడియంలో జరిగిన చివరి మ్యాచ్‌లో ఆన్‌ఫీల్డ్ అంపైర్ వీరేందర్ శర్మను తాకి ఆగిపోవడంతో ఆస్ట్రేలియా విజయావకాశాలు దెబ్బతిన్నాయి. దీనితో ఆస్ట్రేలియా కెప్టెన్ మాథ్యూవేడ్ షాక్ అయ్యాడు. ఆసమయంలో మాథ్యూవేడ్ ఇచ్చిన రియాక్షన్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. మరోవైపు వేగంగా వచ్చిన బాల్ కాస్తా వీరేందర్‌శర్మ కాళ్లమధ్యలో తగిలింది. అయితే అంపైర్‌కు ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. చివరిరెండు బాల్స్‌లో తొమ్మిది పరుగులు అవసరం అయితే అర్ష్‌దీప్‌సింగ్ వేసిన బంతిని ఆసీస్ బానయటర్ నాథన్ ఇల్లిస్ స్ట్రైట్‌గా కొట్టాడు. అయితేనేరుగా వచ్చిన బంతిని అర్ష్‌దీప్ ఆపలేకపోవడంతో నేరుగా వెళ్లి ఆన్‌ఫీల్డ్ అంపైర్ వీరేందర్‌శర్మకు తగిలి ఆగిపోయింది. ఆంపైర్‌ను తాకి ఉండకపోతే బాల్ కాస్తా బౌండరీకి వెళ్లేది. అప్పుడు ఆసీస్ విజయలక్ష్యం ఒక్కబంతికి ఐదు పరుగులుగా మారేది. అయితే బాల్ అంపైర్‌ను తగిలి ఆగిపోవడంతో ఆసీస్ విజయావకాశాలు దెబ్బతిన్నాయి.

# టెంబా బవుమాకు క్రికెట్ సౌతాఫ్రికా ఝలక్!








**జోహాన్స్‌బర్గ్, డిసెంబరు 4 :** భారత్‌తో జరిగే టి20, వన్డే, టెస్టు సిరీస్‌లకోసం క్రికెట్ సౌతాఫ్రికా తమ జట్లను ప్రకటించింది, ఇంతకాలం రెగ్యులర్ కెప్టెన్‌గా ఉన్న టెంబా బవుమాను పరిమిత ఓవర్ల క్రికెట్‌నుంచి తప్పించింది. స్టార్‌పేసర్ కగిసో రబాడాను కూడా వన్డే, టి20లకు ఎంపిక చేయలేదు. టెస్టులకు మాత్రం టెంబా బవుమానే కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టి20 వన్డేలకు మాత్రం ఎయిడెన్ మార్‌క్రమ్ కెప్టెన్సీ తీసుకుంటున్నాడు. భారత సెలక్షన్ కమిటీ దక్షిణాఫ్రికా సిరీస్‌కోసం మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లతోకూడిన జట్టునుప్రకటించింది. టెస్టులకు రోహిత్‌శర్మ, వన్డేలకు కెఎల్‌రాహుల్, టి20లకు హార్దిక్‌పాండ్యాలు సారథ్యం వహిసానతరు. సీనియర్‌ప్లేయర్లు రోహిత్‌శర్మ, కోహ్లీల విజ్ఞప్తిమేరకు సెలక్షన్ కమిటీ వారిద్దరికీ పరిమిత ఓవర్ల సిరీస్‌కు రెస్ట్ ఇచ్చింది. కాగాదక్షిణాఫ్రికా జట్టులో ఎయిడెన్‌మార్‌క్రమ్, ఒట్నీల్ బార్ట్‌మ్యాన్,మాథ్యూ బ్రిట్జ్కీ, సంద్రే బర్గర్, గెరాల్డ్ కొయెట్జీజ, డొనొవన్ ఫెరియేరా, రీజా హెండ్రిక్స్, మారోంక జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్‌మహారాజ్, డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, ఆండీల్ ఫెలుక్వాయో,తబ్రేజ్ షంషీ,ట్రిస్టన్ స్టబ్స్, లిజాడ్ విలియమ్స్‌లు ఉంటారు. వనేనడ సిరీస్‌కోసం మార్‌క్రమ్ కెప్టెన్సీతోపాటు ఒట్నీల్ బార్ట్‌మ్యాన్, సంద్రే బర్గర్, టోనీ డిజోర్జీ, రీజా హెండ్రిక్స్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్‌మహారాజ్, మిహ్లాలి పొంగ్వానా, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్దర్, అండీల్ ఫెలుక్వాయో, తబ్రేజ్‌షంషీ, రస్సీ వన్‌డర్‌డస్సెన్, కైల్ వెర్రిన్, లిజాడ్ విలియమ్స్‌లుంటారు. ఇక టెస్టుసిరీస్‌కోసం కెప్టెన్‌గా టెంబా బవుమా, డేవిడ్ బెడింగ్హామ్, సంద్రే బర్గర్, గెరాల్డ్ కొయట్జీ, టోనీ డి జోర్జీ డీన్ ఎల్గార్ మార్కో జాన్సెన్; కేశవ్ మహరాజ్,ఎయిడెన్ మార్‌క్రమ్, వియాన్ ముల్దర్, లుంగి ఎంగిడి, కీగన్ పీటర్సన్, కగిసో రబాడ, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెర్రిన్‌లు ఉంటారు.

# డీకాక్ కోసం సన్‌రైజర్స్ వేట!

**ముంబయి, డిసెంబరు 4 :** ఐపిఎల్ 2024 నాటికిజట్లను పటిష్టంచేసుకునేందుకు ఫ్రాంచైజీలు తాపత్రయపడుతున్నాయి. ఇప్పటికే హార్దిక్ పాండ్యాను 1.5 కోట్లకు ముంబయి ఇండియన్స్ సొంతంచేసుకోగామరో స్టార్ బ్యాటర్ కమ్ కీపర్ క్వింటన్ డీకాక్‌ను ట్రేడింగ్‌లో కొనుగోలుకు సన్‌రైజర్స్ తాపత్రయపడుతుంది. దక్షిణాఫ్రికా జట్టులో కీలకంగా ఉంటే ఈ స్టార్ ఓపెనర్ ఇప్పటివరకూ లక్నో సూపర్‌ఝెయింట్స్‌నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్‌ట్రేడ్‌చేసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. డీకాక్ ప్రస్తుతంమంచి ఫామ్‌లో ఉన్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో దుమ్మురేపాడు. కొన్ని సీజన్లనుంచి ఎస్‌ఆర్‌హెచ్‌కు మంచి ఓపెనింగ్‌జోడీ లేకపోవడంతో స్టార్ ఓపెనర్ అయినా డీకాక్‌ను సొంతంచేసుకోవాలని చూస్తోంది. లక్నో మేనేజ్‌మెంట్‌తోపాటు డీకాక్‌ను కూడా ఎస్సార్‌హెచ్ సంప్రదింపులు జ.రిపిందని సమాచారం. ఐపిఎల్‌మ ఇనీ వేలంలో డీకాక్‌ను 6.75 కోట్లకు లక్నో జట్లు కొనుగోలుచేసింది. తదుపరి సీజన్‌కు కూడా ఆతడిని లక్నో రిటైన్‌చేసుకుకుంది. ఇప్పటివరకూ 96 ఐపిఎల్ మ్యాచ్‌లు ఆడిన డీకాక్ 2907 పరుగులుచేసాడు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్‌ప్రకటించిన డీకాక్ కేవలం టి20ల్లో మాత్రమే ఆడుతున్నాడు. ఐపిఎల్ 2024కు వేలం ఈనెల 19న దుబాయ్ వేదికగా జరుగుతుంది.





# ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కోలకు సిఎండిగా పనిచేస్తున్న డి ప్రభాకర్‌రావు తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు సోమవారం రాజీనామా లేఖను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి సమర్పించారు.



వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు అందులో ఆయన పేర్కొన్నారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ దాదాపు తొమ్మిన్నరేళ్ల పాటు ప్రభాకర్‌రావు ఈ పదవిలో కొనసాగారు. 22 ఏళ్ల వయసులో విద్యుత్ శాఖలో చేరారు. 2014 జూన్ 5వ తేదీనజెన్కో సిఎండిగా బాధ్యతలు స్వీకరించారు. అదే ఏడాది అక్టోబరు నెలలో ట్రాన్స్‌కోకు ఇన్‌చార్జిగా అదనపు బాధ్యలను తెలంగాణ సర్కార్ అప్పగించింది. మొదటగా ప్రభాకర్‌రావును రెండేళ్ల పదవీ కాలానికి సిఎండిగా ప్రభుత్వం నియమించింది. తర్వాత ఆయన పదవీ కాలాన్ని పొడిగిస్తూ వస్తోంది. తాజాగా జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి మెజార్టీ రాకపోవడంతో సీఎం కేసీఆర్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలోనే ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి పదవికి ప్రభాకర్‌రావు రాజీనామా చేసినట్లు సంబంధిత శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ఓకె

## మండలిలో బిఆర్‌ఎస్ సభ్యులదే మెజారిటీ

## కాంగ్రెస్ నుంచి ఒక్క సభ్యుడే.. చర్చలు ఏకపక్షమే

## బిల్లుల ఆమోదంలో సర్కార్‌కు చిక్కులు తప్పవు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారం చేపట్టనున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి శాసనసభలో తిరుగుండనప్పటికీ, పెద్దలసభ శాసనమండలిలో మాత్రం ఇబ్బందులను ఎదుర్కొనక తప్పని పరిస్థితి ఉంది. బిల్లుల ఆమోదం విషయంలో అధికార పక్షం ప్రతిపక్ష బిఆర్‌ఎస్‌పై ఆధారపడక తప్పదు. బిఆర్‌ఎస్ పార్టీ మద్దతు లేకుండా పెద్దల సభలో బిల్లులు ఆమోదం పొందలేని పరిస్థితి రానుంది. అందుకు కారణం మండలిలో కాంగ్రెస్‌కు ఒకే ఒక సభ్యుడు మాత్రమే ఉండడం కారణంగా చెప్పవచ్చు. శాసనమండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా బిఆర్‌ఎస్ సభ్యుల సంఖ్య 32 అందులో ఎమ్మెల్యేల ద్వారా ఎన్నికైన వారు 14, స్థానిక సంస్థల ద్వారా 14 మంది, పట్టభద్రుల నుంచి ఎంపికైన వారు ఇద్దరు, గవర్నర్ కోటా ద్వారా నియమితులైన ఎస్ మధుసూధనాచారి, బసవరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్,గోరేటి వెంకన్న ఉన్నారు. మజ్లిస్ నుంచి ఇద్దరు మిర్జా రియాజ్ ఉల్ హుస్సేన్ , మిర్జా రహమత్ బేగ్, బిజేపి నుంచి ఒకరు ఎ వెంకటనారాయణ రెడ్డి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒకే సభ్యుడు టి జీవన్‌రెడ్డి ఉన్నారు. ఇద్దరు ఇండిపెండెంట్లు అలుగుబెల్లి నర్సిరెడ్డి, కూర రఘోత్తం ఉన్నారు. కాగా గవర్నర్ కోటాకు సంబంధించిన నామినేటెడ్ ఖాళీలు రెండు ఉన్నాయి. ఈ రెండు ఖాళీలు భర్తీ చేసుకుంటే అధికార పార్టీ సభ్యుల సంఖ్య 3 కి చేరుకునే అవకాశం ఉంది. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం నలుగురు సభ్యులు శాసనసభ ఎన్నికల్లో పోటి చేసి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. వారు తమ పదవులకు రాజీనామా చేస్తే వాటిని భర్తీ చేసుకునే వీలుంది. ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో కసిరెడ్డి వెంకటరెడ్డి (కల్వకుర్తి ), పాడి కౌశిక్ రెడ్డి (హుజూరాబాద్ ), పల్లా రాజేశ్వర్ రెడ్డి ( జనగామ), కడియం శ్రీహరి( స్టేషన్ ఘన్‌పూర్ ) ఉన్నారు. ఎమ్మెల్లేల నుంచి ముగ్గురిని, పట్టభద్రుల స్థానం నుంచి ఒకరిని భర్తీ చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి అధికార కాంగ్రెస్‌కు ఎన్ని దక్కుతాయో చూడాల్సి ఉంటుంది. 2025 వరకు కొత్త ఖాళీలను భర్తీ చేసుకునే అవకాశం లేదు. వచ్చే ఆగస్టు 6 న ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకరరావు పదవీ విరమణ చేస్తారు.

# కెసిఆర్ నియంత పాలనకు ప్రజల చరమగీతం

## కూనంనేనిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ అవినీతి, కుటుంబ, నియంత పాలనకు చరమగీతం పాడారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. కొత్తగూడెంలో సీపీఐని గెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్‌లో నారాయణతోపాటు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, ప్రజాపక్షం సంపాదకులు కె శ్రీనివాస్‌రెడ్డి ఘనస్వాగతం పలికి, శాలువా కప్పి, పుష్ప గుచ్ఛంతో అభినందనలు తెలిపారు. కూనం నేని అభినందించిన వారిలో పార్టీ, ప్రజాసంఘాల నేతలు పల్లె నరసింహా, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఏ గోవింద్ రావు, దశరథ్, శ్రీరాములు, రాజ్‌కుమార్, సురేందర్, అంజయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సీపీఐ మిత్రపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు అభినం దనలు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి, కుటుంబ, నియంత పాలన, బీఆర్‌ఎస్ నాయకుల అరాచకాలు దౌర్జన్యాలతో ప్రజలు విసిగిపోయి చిత్తుగా ఓడించి చిరునామా లేకుండా చేశారని అన్నారు. సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా గెలిపించిన రాష్ట్ర ప్రజలకు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని నారాయణ విజ్ఞప్తి చేశారు.

# యుద్ధ వీరులకు నివాళులర్పించిన ఇఎన్‌సి

## ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద నేవీ డే వేడుకలు



**విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త:** నేవీ దినోత్సవం సందర్భంగా సోమవారం యుద్ధ వీరులకు ఈఎన్‌సీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో గల అమరవీరుల స్తూపంవద్ద నివాళులర్పించారు. విక్టరీ ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద వైస్ అడ్మిరాజేష్ పెంధార్కర్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సాయి కాంత్ వర్మ, జీవిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ,మాజీ వైస్ ప్రెసిడెంట్ నేవీ ఫౌండేషన్ వైజాగ్ చాప్టర్ ఎడిఎంటి సుధాకర్ అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ 1612 లో సూరత్ లో మొదటి నావికా స్థావరం స్థాపించబడినప్పుడు భారత నౌకాదళం యొక్క ప్రయాణం తరచుగా బ్రిటీష్ ఇండియా కంపెనీతో ముడిపడి ఉండేదని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ భారతదేశం యొక్క సముద్ర వారసత్వం తోపాటు సముద్రయాన వారసత్వం 10 ,11 వ శతాబ్దాలలో చోళ సామ్రాజ్యం నాటివి అని మరాఠా నౌకాదళం శతాబ్దాలుగా పరివర్తనకు ఇటీవలి ఉదాహరణ అని అన్నారు ప్రారంభ రోజుల నుండి నేటి ఆధునిక సాంకేతికంగా అభివృద్ధి చెందిన శక్తి వరకు భారత నౌకాదళం అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ట్రఫాల్గర్ యుద్ధం జ్ఞాపకార్థం నేవీ డే (అప్పటి రాయల్ ఇండియన్ నేవీ) యొక్క మొదటి పునరావృతం 21 అక్టోబర్ 1944 న జరుపబడిందని చెప్పారు. 1972 మే లో సీనియర్ నేవల్ అధికారి కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీ డే ప్రస్తుత అవతార్‌లో ఉండేదని నేవీ డే అప్పటి నుండి 1971 నాటి భారతదేశం - పాకిస్తాన్ యుద్ధంలో అరేబియా సముద్రం బంగాళాఖాతంలో జరిగిన అత్యంత విజయవంతమైన నౌకాదళ చర్య జ్ఞాపకార్థం జరుపుకుంటారని వివరించారు. దీని ప్రకారం నేవీ వీక్ ప్రతి ఏడాది డిసెంబర్ 1 నుండి 7 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని అయితే డిసెంబర్ 4 వ తేదీ న నేవీడే గా గుర్తించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈఎన్‌సీ లోని సిబ్బంది తోపాటు సేశ సేవకు మాజీ ఉద్యోగులు అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటై ఓడించారు

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్‌ఎస్ రహస్యంగా ఒక్కటి కావడం వల్లనే తాను ఓడిపోయానని బహుజనసమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు, సిర్పూర్ బీఎస్పీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన కాగజ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడారు. కొత్త సర్సాల, కాగజ్‌నగర్ పోలింగ్ కేంద్రాల వద్ద బీఎస్పీ ఏజెంట్లను బీఆర్‌ఎస్ గుండాలు మారణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేసినా ఓటర్లు బీఎస్పీని ఆదరించి ఓటేశారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిరంతరం ప్రజలను భయపెట్టే దోపిడీ, భూకబ్జాదారులను ఓడించామన్నారు. బహుజన గొంతుకగా నిలచి బీఎస్పీకి కొత్త ఆశలు రేకెత్తించిన ప్రజలకు ధనయవాదాలు చెబుతున్నట్టు తెలిపారు. ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుని రాబోయే రోజుల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతంచేసి, పార్టీని విజయం సాధించేందుకు శ్రేణులను సిద్ధం చేస్తామని ప్రవీణ్ తెలిపారు. బీఎస్పీ మేనిఫెస్టోలో పొందుపరచిన హామీల పరిష్కారానికి ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

# బ్యాడ్‌లక్ అంటే వీరిదే

## అధికార పార్టీకి దూరం చేసింది

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** నెలరోజుల క్రితం వరకు వాళ్ల కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగారు...పార్టీ ఇచ్చిన బాధ్యతల్లో ఎదురులేని వారు.. శాసనసభ ఎన్నికల్లో టికెట్టు దక్కకపోవడంతో పార్టీకి రాజీ నామా చేశారు. కాంగ్రెస్ పనైపోయిందని మళ్లీ భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) అధికారంలోని వస్తుందని ఆ పార్టీలో చేరారు. పరిస్థితి తిరగబడింది. దురదృష్టవంతులయ్యారు. కాంగ్రెస్ పార్టీ కథ కంచికే...అనుకుంటే ఏకంగా అధికారంలోకి రావడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. కాంగ్రెస్‌లోనే ఉంటే ఏదో పదవి లభించేదని, ఫిరాయించడంతో ఎటూకాకుండా పోయామని బాధపడే పరిస్థితి ఏర్పడింది. అలాంటి వారిలో పిసిసి అధ్యక్షుడిగా, మూడు సార్లు మంత్రిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య మొదటి వరుసలో ఉంటారు. తనకు టికెట్ దక్కకపోవడంతో పార్టీ మారి జనగామలో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడంలో సఫలీకృతులయ్యారు. కానీ, కాంగ్రెస్‌లో ఉంటే నామినేటెడ్ పోస్టు అయినా దక్కేదని, కానీ అవకాశాలు కోల్పోయారని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. అదే విధంగా మాజీ మంత్రి నాగం జనార్ధనరెడ్డి బిఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన ఆనందం కూడా దక్కలేదు. ఆయనక్కూడ నీటి పారుదల లేదా వైద్య ఆరోగ్య సలహాదారు పదవి వచ్చేదని అంటున్నారు. సరికదా ..ఆయన కోరుకున్నట్లుగా కాకుండా నాగర్‌కర్నూలులో కాం గ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. అదే విధంగా చాలా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందించిన నంది కంటి శ్రీధర్ (మేడ్చల్), గాలి అనిల్‌కుమార్ (నర్సా పూర్), పటేల్ ప్రభాకర్ రెడ్డి (గద్వాల ) పాల్వాయి స్రవంతి( మునుగోడు) కంఠారెడ్డి తిరుపతిరెడ్డి (మెదక్), టికెట్లు దక్కకపోవడంతో పార్టీ మారారు. విద్యార్థి నేతలు కురువ విజయ్‌కుమార్, మానవతారాయ్,దరువు ఎల్లన్న ఇంకా చాలామంది నేతలు పార్టీ ఫిరాయించారు. ప్రస్తుతం బాధపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు.

# అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీ వీళ్లదే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** తెలంగాణలో ఎన్నికల పర్వం ముగిసింది. ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కొందరు అభ్యర్థులు విజయం సాధించారు. రాష్ట్రంలో 20మందికి పైగా ఎమ్మెల్యేలు 50వేలకుపైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అత్యధికంగా కుత్బుల్లాపూర్‌లో కేపీ వివేకానంద్(బిఆర్‌ఎస్) 85,576 ఓట్ల మెజారిటీ సాధించారు. సిద్దిపేటలో హరీశ్‌రావు(బిఆర్‌ఎస్) 82,308 ఓట్లు, చంద్రాయణ గుట్టలో అక్బరుద్దీన్ ఓవైసి (ఎంఐఎం) 81,660 ఓట్లు,కూకట్‌పల్లిలో మాధవరం కృష్ణారావు (బిఆర్‌ఎస్) 70,387 ఓట్లు, నకిరేకల్ నుంచి వేముల వీరేశం(కాంగ్రెస్) 68,839 ఓట్ల మెజారిటీతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. 50వేల మెజారిటీ సాధించిన వారిలో కాంగ్రెస్ నుంచి 13 మంది, బిఆర్‌ఎస్ నుంచి నలుగురు, ఎంఐఎం నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఒకరు ఉన్నారు. ఇదిలా ఉండగా, చేవెళ్లలో కాలె యాదయ్య(బిఆర్‌ఎస్) కేవలం 268 ఓట్ల అతి తక్కువ మెజారిటీతో గెలిచారు. యాకత్‌పురాలో జాఫర్ హుస్సేన్(ఎంఐఎం) 878 ఓట్ల మెజారిటీతో బయట పడ్డారు. జుక్కల్‌లో లక్ష్మీకాంతరావు(కాంగ్రెస్),1152 ఓట్లు, దేవరకద్రలో మధు సూదన్‌రెడ్డి(కాంగ్రెస్) 1392 ఓట్లు మెజారిటీతో గట్టెక్కారు.

# పుణ్య స్నానాలకు వెళ్లి శారదానదిలో ఇద్దరు మహిళలు మృతి

## జోగారావుపేటలో విషాదం

**కశింకోట డిసెంబరు 4 ప్రభాతవార్త:** కార్తీక మాసం పురష్కరించుకొని పుణ్యస్నానాలకు శారదా నదిలోకి దిగిన ఇద్దరు మహిళలు నీటి ప్రవాహంలో చిక్కుకొని మృతి చెందిన ఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జోగారావుపేటలో చోటుచేసుకుంది. కశింకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కార్తీక సోమవారం మూడవ వారం కావడంతో జోగారావుపేటకు చెందిన 5గురు మహిళలు నదిస్నానానికి సోమవారం తెల్లవారుజామున శారదానదికి వెళ్ళారు.నదిలో స్నానాలు చేసి దీపాలు వెలిగించి నదిలో వదులుతున్న సమయంలో నలుగురు మహిళలు కాలుజారి నదిలో పడడంతో అక్కడ లోతు ఎక్కువడా ఉండడంతో ఒక మహిళ తేరుకొని ఒడ్డుకు చేరుకుంది.మిగతా ముగ్గురు మునిగిపో తుండగా ఒడ్డున ఉన్న ఆమే చీరఅందించి ఒకరిని అతిక ష్టం గా ఒడ్డుకు లాగి కాపాడకలిగింది. ఆమే అప్పటికే స్పృహ కోల్పోయింది. వారిలో మారేపురెడ్డి లక్ష్మి(40), అరట్ల మంగ(35) మృతి చెందారు. మృతులు వ్యవసాయ కుటుం బాలకు చెందినవారు. విషయం తెలుసు కున్న కశింకోట అదనపు ఎస్సై జె.నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





మృతులు మారేపురెడ్డి లక్ష్మి,అరట్ల మంగ(ఫైల్)

# ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు గడువు 7 వరకు పెంపు

## అపరాధ రుసుం రూ. 500తో జనవరి 3 వరకు అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపునకు గడువును పెంచారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 7 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 వరకు ఉన్న గడువును కాస్త 7 వరకు పొడిగించారు. నవంబర్ 1 నుంచి ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి వార్షిక పరీక్షలను 2024మార్చిలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ 7 తరువాత అపరాధ రుసుంతో వచ్చే ఏడాది జనవరి 3 వరకు పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెబర్ 14 వరకు, రూ. 200తో డిసెంబర్ 21 వరకు.. అపరాధ రుసుం రూ. 500తో 2024 జనవరి 3 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు.

# కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోకపోవడంపై సిపిఎంలో భిన్నాభిప్రాయాలు!

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకపోవడంపై సీపీఎంలో ఇప్పుడు భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకొని శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే.. సీపీఐ లాగా తమ పార్టీ నుంచి కూడా కనీసం ఒక్కరైనా అసెంబ్లీలో అడుగుపెట్టే వారమనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నట్టు తెలుస్తోంది.

## పొత్తు ఉండి ఉంటే అసెంబ్లీలో అడుగుపెట్టే వారమంటున్న కొందరు నేతలు

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ మాట్లాడి పొత్తులు కొనసాగించాలని కోరినట్టు రాష్ట్ర పార్టీకి చెప్పినప్పటికీ రాష్ట్రం నాయకత్వం పొత్తులకు ససేమిరా అనడంతో సీపీఎం ఒంటరిగానే అసెంబ్లీ ఎన్నికల్లో 19 సీట్లకు పోటీ చేసింది. సీపీఎం పోటీ చేసిన 19 స్థానాల్లో ఏ ఒక్క స్థానంలో కూడా డిపాజిట్ దక్కలేదు. కనీసం 5 వేల ఓట్లకు మించి ఏ నియోజకవర్గంలో కూడా రాలేదు. మొత్తం ఫలితాలను చూసిన అనంతరం పార్టీలోని కొందరు నేతలు కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగించి ఉంటే కనీసం మిర్యాలగూడెం నుంచి గెలిచి అసెంబ్లీలో పార్టీ ప్రాతినిధ్యం ఉండి ఉండేదనే అభిప్రాయం వ్యక్తం అయినట్టు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై సమీక్ష సందర్భంగా చారిత్రక తప్పిందంగా మాట్లాడుకోవల్సి వస్తదనే అభిప్రాయాన్ని పార్టీ రాష్ట్ర నేతలు ఒకరితో ఒకరు వ్యక్తం చేసుకుంటున్నట్టు ప్రచారం అవుతోంది.

## హృతిక్‌రోషన్ 'ఫైటర్' క్యారెక్టర్ ఫస్ట్‌లుక్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్‌రోషన్ హీరోగా దీపికా పదుకొనే హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం ఫైటర్.. యువ ప్రతిభావంతుడైన దర్శకుడు సిద్దార్ధ్ ఆనంద్ తెరకెక్కిస్తునాననరు. ఏరియల్ యాక్షన్ డ్రామా మూవీగా రూపొందుతోంది.. ప్రారంభం నుంచి అందరిలోనూ భారీ అంచనాలను రేకెత్తించింది. ఈ చిత్రాన్ని వయాకామ్ 18 స్టూడియోస్ , మార్ ఫ్లిక్స్ పిక్చర్స్ సంస్థలపై మమతా ఆనంద్, రామన్ చిబ్ , లంకు పాండే భారీఎత్తున నిర్మిస్తు న్నారు.. విషయం ఏంటంటే.. సోమ వారం నేషనల్ నేవిడే సందర్భంగా ఈ మూవీలో ప్యా టీ అనే పాత్ర పోషిస్తున్న హీరో హృతిక్ రోషన్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. విశాల్ శేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈమూవీలో అనిల్‌కపూర్, అక్షయ్ ఓబెరాయ్, సంజీదా షేక్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రం వచ్చేఏడాది జనవరి 25న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



## చాముండేశ్వరిని దర్శించుకున్న చెర్రీ



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తాజాగా శంకర్ దర్శకత్వంలో 'గేమ్ చేంజర్ ' చిత్రంలో నటి స్తున్నారు. ఈమూవీకి సంబంధించిన షూటింగ్ తాజాగా మైసూర్‌లో ప్రాంతంలో జరుగుతోంది. రామ్ చరణ్ తాజాగా మైసూరులోని చాముండేశ్వరి ఆలయాన్ని సందర్శిం చారు.. దీనికి సం బంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. కాగా పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా గేమ్ చేంజర్ మూవీ రూపొందుతోంది. ఈ చిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రము ఖ నిర్మాత దిల్‌రాజు ఈచినరతాన్ని భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంపై ఇప్పటికే అభిమానులు, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

## భారీ మూవీ 'యష్ 19'కు సర్వం సిద్ధం

కేజీఎఫ్1, కేజీఎఫ్2 చిత్రాలతో బాక్సాపీసు వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన రాకింగ్ స్టార్ యష్... పాన్‌ఇండియా స్టార్‌గా అవతరించారు. సినిమా సక్సెస్‌లో నటనకే పరిమితం కాకుండా గొప్ప చిత్రాన్ని రూపొందించంలో బహుమఖ ప్రతిభతో సినిమాను సక్సెస్ చేయించటం యష్ ఇన్‌వాల్వ్‌మెంట్ గురించి తెలిసిందే.. కేజీఎఫ్ చాప్టర్ 2 బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత యష్ తదుపరిమూవీ కోసం ఏడాదిపాటు సైలెంట్‌గా వెయిట్ చేశారు.ఇపుడు తదుపరి చిత్రం ఎలా ఉంటుందో అని అందరిలోనూ ఆసక్తి పెరిగిన నేపథ్యంలో తనపై నమ్మకంతో ఎదురు చూస్తున్న కోట్లాది మంది అభిమానుల కోసం బెస్ట్‌అవుట్‌పుట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.. ఎట్టకేలకు తన తదుపరి ప్రాజెక్టుకు సంబంధించిన బిగ్ అనౌన్స్‌మెంట్ ఇవ్వటానికి సిద్ధమయ్యారు.. ఈ విషయం తెలియగానే ఆయన అభిమానుల్లో సంతోషం నెలకొంది.. యష్ 19 అనే వర్కింగ్ టైటిల్‌తో యష్ తన తదుపరి చిత్రానికి సంబంధించిన అధికారక ప్రకటన ముహూర్తాన్ని కరారు చేశారు. యష్ నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్‌తో కలిసి సోషల్‌మీడియా వేదికగా యష్ 19 టైటిల్‌ను డిసెంబర్ 8న ఉదయం 9.55 గంటలకు ప్రకటించనున్నారు.. భారీ యాక్షన్ థ్రిల్లర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేసిన యష్ తదుపరి సినిమాను ఎలా చేయాలనే దానిపై ఆలోచించి అందరికీ నచ్చేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న కథాంశంతో ముందుకు రావటానికి ఆయన సిద్ధమ య్యారు. తన సోషల్‌మీడియా డీపీని లోడింగ్ అంటూ మార్చుకోవటం విశేషం.. రాకింగ్ తన ప్రొఫైల్ పిక్చర్‌నుకూడ చాలా మార్చటం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది.. ఇపుడు యష్ 19 అంటూ నెంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది..



## చిలకా ప్రొడక్షన్స్ నిర్మాణ రంగంలోకి...

వరల్డ్ యానిమేషన్ రంగంలో తనదైనగుర్తింపు పొందిన గ్రీన్ గోల్డ్ గ్రూప్ ఇపుడు చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ పేరుతో ఈ సంస్థ చిత్ర నిర్మాణ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ బ్యానర్ లోగోను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. యానిమేషన్ రంగంలో రెండు దశాబ్దాలకుపైగా రాణిస్తూ గుర్తింపు తెచ్చుకుంది.. ఈ సంస్థ 2010 నుంచి వారి




వ్యాపార రంగాన్ని మరింత విస్తరించింది.. 2021లో గ్రీన్ గోల్డ్‌ను స్థాపించి గాడ్‌ఫాదర్, దసరా, బంగార్రాజు, చార్లి వంటి చిత్రాలకు వర్క్‌చేసి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజీవ్ చిలకా మాట్లాడారు.. లయన్ కింగ్ సినిమా చూసి ఇలాంటి సినిమాను ఇండియాలో ఎందుకు తీయకూడదు అన్పించిందన్నారు. వరల్డ్ డిస్నీ నాకు ఎపుడూ ఓ ఇన్‌స్పిరేషన్ అనాననరు. యానిమేషన్ రంగంలోకి అడుగుపెట్టినపుడు చాలా ఇబ్బందులుండేవని, వాటిని అధిగమిస్తూ సిన్సియర్‌గా కష్టపడుతూ వచ్చామన్నారు.. కార్యక్రమంలో శ్రీనివాస్ చిలకా, నిర్మాత శరత్ మరార్‌పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఇలాంటి కొత్త ప్రయోగం చేసే వారికి, బ్యానర్లను పరిచయం చేయటం ఆనందంగాఉందన్నారు.. ఈప్రొడక్షన్స్ మంచిచిత్రాలను సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## నేను గ్రీన్ లైట్... మీరంతా.. షేకై పోవాలి..



ముంబై భామ దక్షా నగర్కార్.. 'హోరా హోరి' మూవీ తో ఎంట్రీ ఇచ్చింది.. తొలి సినిమాతోనే అందరినీ ఆకట్టుకుంది.. ఆ తర్వాత హుషారు సినిమా సక్సెస్ అందుకుంది. వెంటనే జాంబీ రెడ్డి వంటిమూవీతోమరో సక్సెస్‌తో టాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు పొందింది. అంతేకాదు రవితేజ 'రావణాసుర', బంగార్రాజు మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులను మెప్పించి వారికి చేరువైంది.. మాస్ ఆడియెన్స్‌లోఅమ్మడు క్రేజీ బ్యూటీ ముద్ర వేసుకుంది.సోషల్‌మీడియాలో యాక్టివ్‌గానే ఉంటోంది.కొత్త ఫోటో షూట్లతో తన అభిమానులకు అందాల విందు వడ్డిస్తూనే ఉ ంది.తాజాగా చీరకట్టు అందంలో తళుక్కున మెరిసి కుర్రకారుకు కిక్కిచ్చేలా ఫోజులిచ్చింది.ప్యారెట్ గ్రీన్ చీరలో అందాల విందును వడ్డించేలా ఉన్న ఫొటోలకు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. అందమైన ఫొటోతోపాటు 'నేను గ్రీన్ లైట్.. మీరంతా షేకైపోవాలి.. ' అంటూ క్యాప్షన్ పెట్టింది.

## అది కాస్త .. సవాల్‌గా అన్పించింది.

**నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం 'హాయ్ నాన్న'.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందింది.. ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతునాననరు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రాన్ని చెరుకూరి మోహన్, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తునాననరు. ఈచిత్రం డిసెంబర్7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మీడియాతో మాట్లాడారు..**

**'సీతారామం' తర్వాత మీపై చాలా అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా చేయటానికి స్ఫూర్తి ఏంటి?**

సీతారామం తర్వాత ప్రేక్షకులు ఇంకా వైవిధ్యమైన పాత్రల్లో చూడాలనుకుంటున్నారు.. కచ్చితంగా వారందరినీ అలరించాలి..అందుకే నా మనసుకు దగ్గరైన పాత్రలు ,సినిమాలుచేయటంపై దృష్టిపెట్టాను.. సీతారామం తర్వాత ప్రేక్షకుల్లో కచ్చితంగా అంచనాలు ఉంటాయి.. హాయ్ నాన్న చేయటానికి ప్రధాన కారణం కథ.హాయ్ నాన్న చాలా అద్భుతమైన కథ.. తెరపై విరాజ్, యష్ట ప్రయాణాన్ని చూసిన ప్రేక్షకులు కచ్చితంగా వారితో ప్రేమలో పడిపోతారు.

**మీ పాత్రలో ఉండే వైవిధ్యం ఏంటి?**



సీతారామం, హాయ్ నాన్న దేనికవే ప్రత్యేకమైన చిత్రాలు. సీతారామం 60,70ల్లో జరిగే కథ,, హాయ్ నాన్న నేటితరాన్ని ప్రతిబింభించేలా ఉంటుంది. ఇందులోనా పాత్ర కూడ న్యూఏజ్ అమ్మాయిగా ఉంటుంది. నాపాత్రలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి.. యష్ట పాత్రలో చాలా లేయర్స్ ఉంటాయి.. హాయ్ నాన్న హ్యూమన్‌రిలేషన్స్ ఎమోషన్స్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేస్తుంది.. అద్భుతమైన కథ, ఒక్క మాటలోచెప్పాలంటే డివైన్ చిత్రీకరణ చేస్తున్నపుడు అదే భావనతో నటించాను..

**ఫాదర్ నేపథ్యంలో ఉండే కథ కదా.. మీఫాదర్‌తో మీకు ఉన్న అనుబంధం గురించి చెప్పండి?**

నాన్న గురించి ఎంత చెప్పినా తక్కువే.. నా బిగ్గెస్ట్ ఇన్‌స్పిరేషన్ నాన్న.. ఈ రోజు నేను ఇలా ఉండ టానికి కారణం మా నాన్న.. ఎన్ని సమస్యలు ఉన్నా హాయిగా నవ్వుతూ జీవితాన్ని గడపాలని నేర్పించారు.. మంచి విషయాలు జరగటానికి సమయం పడుతుందని, జీవితంలో ఓర్పుతో ఉండాలని చెబు తుంటారు.. నాన్న నా జీవితానికి మూలస్థంభం.

**హీరో నానితో నటించటం ఎలా అన్పించింది?**

నానిచాలా సపోర్టివ్ , నటించేటపుడు చాలా విలువైన సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఆయన వండర్‌ఫుల్ కోస్టార్.. ఆయనతోనటిస్తుంటే పెర్ఫామెన్స్ మరింత ఎలివేట్ అవుతుంది. నానిగారితో వర్క్ చేయటం మంచి అనుభూతి..ఇందులో చాలా అద్భుతమైన పెర్ఫామెన్స్ ఉంటుంది.. మీరంతా తెరపైచూసి ఎంజాయ్ చేయాలని ఎదురుచూస్తున్నాను.

**హాయ్ నాన్న.. పై చాలా నమ్మకంగా కన్పిస్తున్నారు.. కారణం?**

నమ్మకం ఉంది..దీంతోపాటు నిజాయితీ ఉంది... చాలా నిజాయితీగా పనిచేశాం.. ఒక ఆరిస్టుగా ఎలాంటి సినిమా చేస్తున్నామో మన మనసుకి తెలిసిపోతుంది. కథని పాత్రలను బలంగా నమ్మి అంతే నిజాయితీతోచేసిన సినిమా ఇది.. నేనేకాదు,, నానిగారు, శౌర్యున్ మా డిఒపి పాను, సంగీత దర్శకుడు టీం అంతా నిజాయితీగా పనిచేసినవాళ్లే.. నానిగారు ఎంత హంబుల్‌గా ఉంటారో మనం దరికీ తెలిసిందే.

**హాయ్ నాన్నలో సవాల్‌గా అన్పించిన సన్నివేశం ఏంటి?**

హాయ్ నాన్నలో పాట పాడటం కాస్త ఛాలెంజ్‌గా అన్పించింది.. ఇందులో అమ్మాడి పాటలో పర్ఫెక్ట్‌గా లిప్ సింక్ చేయాలి.. నేను ప్రొఫెషనల్ సింగర్‌ను కాదు.. ప్రతి పదాన్ని ట్యూన్‌కి తగట్టు లిప్ సింక్ చేయాలి.. అది కాస్త సవాల్‌గా అన్పించింది.

**దర్శకుడు శౌర్యున్‌తో వర్క్ చేయటం ?**

శౌర్యున్ గారితో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్,. కొత్త దర్శకుడితో పనిచేస్తున్నామనే భావన రాలేదు.. తన విజన్, అప్రోచ్ చాలా క్లారిటీగా ఉంటాయి. తన క్రియేట్ చేసిన మ్యాజిక్ డిసెంబర్ 7న ప్రేక్షకులు చూస్తారు. విజువల్ ఎమోషనల్ ట్రీట్.. తన దర్శకత్వంలోమళ్లీ నటించాలని ఉంది.

**వైర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ హౌస్‌లో వర్క్‌చేయటం?**

వండర్‌ఫుల్ ప్రొడక్షన్ హౌస్.. మోహన్‌గారు, విజయేందర్‌రెడ్డి గారు ప్యాషనేట్ ప్రొడ్యూసర్లు.. గోవా, ఊటీ, ముంబై, హైదరాబాద్ ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్‌లో షూట్ జరిగింది.. ఎక్కడా రాజీపడకుండా సినిమాకు కావాల్సిన ప్రతిదీ సమకూర్చారు.. మరిన్నిచిత్రాలు చేయాలని ఉంది.

**తదుపరి ప్రాజెక్టుల గురించి చెప్పండి?**

ఫ్యామిలీ స్టార్ సినిమాచేస్తున్నాను.. అలాగే హిందీ సినిమాల షూటింగ్ జరగుతోంది.. తెలుగులో కొన్ని కథలువింటున్నాను..మంచికథ రావటానికి సమయం పడుతుంది..

## నిర్మాత సుధాకర్ కన్నుమూత



తెలుగుసినీ నిర్మాత ,కెమెరామెన్ మన్నం సుధాకర్ (62) సోమవారం మృతి చెందారు..కొద్దిరోజుల క్రితం ఆయన చెన్నైలోని తన ఇంట్లో కాలుజారి కిందపడ్డారు.. అప్పటి నుంచిఆయన చికిత్స తీసుకుంటూ పరిస్థితి విషమించి కన్నుమూశారు. సుధాకర్ స్వస్థలం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామం. తెలుగులో ఆయన 'నా మనసిస్తారా', 'వాలి','సేవకుడు', 'తారకరాముడు', 'ఆక్రోశం' వంటి సినిమాలను నిర్మించారు. సుధాకర్ మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

## మార్చిలో 'వార్ 2' స్టార్ట్...

ఎన్టీఆర్ ఇపుడు బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి వార్2 అనే సినిమాలో ఆయన నటించబోతున్నట్టు అధికారిక ప్రకటన వచ్చింది.. ఇదిలా ఉండగా ఏడాది క్రితం నుంచి ఈప్రాజెక్టుపై చర్చ జరుగుతూనే ఉంది. ప్రస్తుతం 'దేవర' షూటింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ ఈ ప్రాజెక్టును డిసెంబర్‌లో ముగించేసి, వెంటనే అదే నెలలోనే వార్2 షూటింగ్‌లో జాయిన్ కావాల్సి ఉంది.. అయితే దేవర ఆలస్యం అవ్వటంతో వార్2 వర్క్ ఆలస్యంగా వర్క్ జరుగుతూ వచ్చింది. ఇపుడు దీని కోసం కొత్త ముహూర్తం నిర్ణయించినట్టు తెలిసింది. విశ్వసనీయ సమాచారం



మేరకు 2024 మార్చి నెలలోవార్ 2 సినిమా షూటింగ్‌లో యంగ్ టైగర్ పాల్గొనున్నారని తెలిసింది.. మొదటి షెడ్యూల్‌లోనే యాక్షన్ ఎపిసోడ్స్ చిత్రీకరణ ఉంటుందని సమాచారం.. ఆపై మేనెలలో వార్2 షూటింగ్‌లోఆయన పాల్గొంటారని తెలిసింది.. కథ విషయానికొస్తే ఇద్దరు స్నేహితుల మధ్యలో విభేదాలురావటంతో కొట్టుకోవటం, మళ్లీ మంచి కోసం ఏకం అవుతారని తెలిసింది.. హృతిక్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో యాక్షన్ సన్నివేశాలను హాలీవుడ్ స్టంట్స్ కొరియోగ్రాఫర్‌తో డిజైన్ చేయించబోతున్నట్టు సమాచారం.

## నాగార్జున 'నా సామిరంగ' నుంచి వరలక్ష్మిగా ఆషికా రంగనాధ్

తన దశాబ్దాల కెరీర్‌లో ఎందరో ప్రతిభావంతులైన దర్శకులను కింగ్‌నాగార్జున పరిచయంచేశారు. ఇపుడు తన తాజాచిత్రం నా సామిరంగ..తో మరో నూతన దర్శకుడు విజయ్ బిన్నీకి అవకాశం ఇచ్చారు. ఈసినిమాలో ఆషికా రంగనాధ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సోమవారం మేకర్స్ ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. పోస్టర్ ద్వారా 'వరలక్ష్మి'గా పరిచయమైన ఆషికా రంగనాధ్ సాంప్రదాయ దుస్తుల్లో ఆభరణాలతో ఆకర్షణీయంగా ఉంది.. ఆషికా అద్దం ముందు నిల్చొని బీడీ తాగుతూ బయటి నుంచి తనను గమనిస్తున్న నాగార్జునను అనుకరిస్తున్నట్టు మేకర్స్‌న ఒక గ్లింప్స్‌ను కూడ విడుదల చేశారు.. ఇందులో దూరం నుంచి ఒకరినొకరు మెచ్చుకుంటూ కన్పించటం చాలా డిలైట్



ఫుల్‌గా ఉంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నాగార్జున మ్యాసీగా కన్పించగా, అషికా రంగనాథన హాఫ్ శారీలో అచ్చ తెలుగు అమ్మాయి లుక్‌లో ఆకట్టుకుంది.. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ను త్వరలో విడుదలచేస్తామని మేకర్స్ తెలిపారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్‌అందిస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్లూరి మ్యాసివ్ బడ్జెట్‌తో భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.. బ్లాక్‌బస్టర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, మాటలు అందంచారు. 'నా సామి రంగ' 2024 సంక్రాంతి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది..

## 'హరోం హర' పెద్ద విజయం సాధిస్తుంది: సుధీర్‌బాబు

హీరో సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరిఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌పి బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇటీవలే తెలుగు, మలయాళం, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో విడుదలైన హరోం హర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.ఈ నేపథ్యంలో యూనిట్ టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ను నిర్వహించింది. సుధీర్‌బాబు మాట్లాడుతూ, నా జీవితంలో నేను ఏంసాధించినా అది సూపర్ స్టార్ కృష్ణగారి గిఫ్ట్ అని, ఆయన ఆశీస్సులు నాకు ఎపుడూ ఉంటాయని నమ్ముతున్నానని అనాననరు. మా ట్రైలర్ లాంచ్ చేసిన ప్రభాస్, మమ్ముట్టి, టైగర్ ష్రాఫ్, విజయ్ సేతుపతి, కిచ్చా సుదీప్ గార్లకు ధన్యవాదాలు అన్నారు. టీజర్‌కు మంచి రివ్యూలు వచ్చాయని తెలిపారు.. ముందుగా నిర్మాత సుమంత్‌గారికి థాంక్స్ చెప్పాలన్నారు. సాగర్ ఈ కథ చెప్పినపుడు చాలా బాగా నచ్చిందన్నారు. పరిశ్రమకు ఇలాంటి మంచి నిర్మాతలు కావాలని అందరి సపోర్ట్ ఉండాలన్నారు.. ఈసినిమా విజయంతర్వాత మైత్రీ, సితార, వైజయంతీ లాంటి బ్యానర్స్‌లానే కథను నమ్మి ఎంతైనా పెట్టి నిర్మాణ సంస్థగా ఎస్ఎస్‌సి కూడ పరిశ్రమలోకి వచ్చినట్టేనని నమ్ముతున్నానని అన్నారు. సాగర్ తనను కొత్తగా ప్రజెంట్ చేశారన్నారు..టీజర్ అద్భుతంగా వచ్చిందన్నారు. ఈచిత్రంలో ఒక బలమైన పాత్ర పోషించానని, హరోం హర బాక్సా ఫీసు వద్ద పెద్ద విజయాన్ని సాధిస్తుందని తెలిపారు..నా కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక, నిర్మాత సుమంత్ జి.నాయుడు మాట్లాడారు.



## 'తికమకతాండ' మూవీ ట్రైలర్

ప్రముఖ దర్శకుడు విక్రమ్ కె.కమార్ చేతులమీదుగా 'తికమకతాండ' చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు..కార్యక్రమంలో చిత్ర దర్శకుడు వెంకట్, హీరోలు హరికృష్ణ, రామకృష్ణ, హీరోయిన్లు యాని, రేఖ, నిరోష తదితరులు పాల్గొనాననరు. ట్రైలర్ విడుదల అనంతరం విక్రమ్ కె.కుమార్ మాట్లాడారు.. మంచి విజయం సాధించాలని కోరుకుంటూ యూనిటకు బెస్ట్‌విషెస్ తెలిపారు.. ఈచిత్రాన్ని డిసెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తిరుపతి సత్యం సమర్పిస్తున్న ఈచిత్రాన్ని టిఎస్ ఆర్ మూవీ మేకర్స్ పతాకంపై తిరు పతి శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు.. సురేష్ బొబ్బిల్లి సంగీతం అందిస్తున్నారు.



# చర్మం పొట్టు రాలుతోంటే...



ఈ కాలంలో చర్మం పొడిబారడం, ఎండిపోయి జీవం కోల్పోయినట్టుగా ఉండటం చాలామందిలో కనిపించే సమస్యే! కొందరిలో ఇది చాలా ఎక్కువగా ఉంటుంది. చర్మమంతా పొట్టులా రాలి మంట, నొప్పి కలుగుతాయి. ఈ సమస్యకు కొన్ని సహజ చిట్కాలు సాయపడతాయి.

**కలబంద :** ఇది చర్మానికి చల్లదనం ఇవ్వడమే కాదు.. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు దురద, నొప్పి వంటివాటిని తగ్గిస్తాయి. తాజా కలబంద గుజ్జును సమస్య ఉన్నచోట కాస్తే సరి. ఫ్రిజ్‌లో ఉంచుకుని తరచూ రాసినా ఉపశమనం కలుగుతుంది.

**ఐస్:** చలికాలం వేడి వేడి నీటితో స్నానం హాయిగా అనిపిస్తుంది. కానీ చర్మం మరింత పొలుసుల్లా రాలుతుంది. గోరువెచ్చని నీటితోనే స్నానం చేయాలి. ఇంకా సమస్య ఉన్నచోట అప్పుడప్పుడూ ఐస్‌తో రుద్దితే మట తగ్గుతుంది.

**ఆలివ్‌నూనె :** పొలుసులు రాలడం అంటే చర్మానికి తగినంత తేమ అందడం లేదని అర్థం. అలాంటప్పుడు ఆలివ్ నూనెను పలుచని పూతలా వేయాలి. ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీంతో సమస్య తగ్గుతుంది.

**పాలు:** ఒక పలుచని వస్త్రాన్ని పాలల్లో ముంచి, సమస్య ఉన్నచోట ఉంచండి. పావుగంటయ్యాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే చాలు. పాలల్లోని లాక్టిక్ యాసిడ్ చర్మకణాలను లోతుగా శుభ్రం చేయడమే కాదు.. సహజ తేమనీ అందిస్తుంది.

**టీట్రీ ఆయిల్ :** కొబ్బరి, జొజోబా నూనెలను సమపాళ్లలో తీసుకొని దానికి కొన్నిచుక్కల టీట్రీ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాస్తే సరి. కొబ్బరి, జొజోబా నూనెలు తేమను అందిస్తే.. టీట్రీ ఆయిల్‌లోని యాంటీ మైక్రోబియల్ గుణాలు సూక్ష్మజీవులను నిర్మూలించడంలో సాయపడతాయి. ❑

## లిక్విడ్ లిప్‌స్టిక్ వేస్తున్నారా ?

ఎంత అందంగా మేకప్ వేసుకున్నా.. సరైన లిప్‌స్టిక్ ఎంచుకోకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. వీటి ఎంపికలో కాస్త జాగ్రత్తలు పాటించి చూడండి. చుక్కల్లో చందమామలా మెరిసిపోవచ్చు.

- ముందుగా మీకు నప్పే లిప్‌స్టిక్‌ని ఎంచుకోండి. అది మీ డ్రెస్‌కి నప్పేది అయితే మరీ మంచిది. ఏది వేసినా ముందుగా మాయిశ్చరైజ్ చేయడం మర్చిపోవద్దు. ముఖ్యంగా మ్యాటీ తరహా లిప్‌స్టిక్‌ని వేసినప్పుడు రాయకపోతే రంగు సమానగా పరుచుకోదు. ప్యాచులుగా కనిపించి చూడ్డానికీ బాగోదు.
- లిక్విడ్ లిప్‌స్టిక్‌ని ఎంచుకుంటే సమానంగా పరుచుకుంటుంది. పైగా త్వరగా చెరిగిపోదు ఎక్కువ సేపు ఉంటుంది.
- మొత్తం మేకప్ అయ్యాక ఒక్కసారి టిష్యూ పేపర్‌తో అద్దండి. అదనంగా ఉన్న రంగు పోతుంది. ❑

# సంపద సృష్టిలో లక్ష్మీమూర్తులు





మనసున్న మారాణులు .. సంపద సృష్టించడంలో లక్ష్ములు.. దాతృత్వంలో అన్నపూర్ణలు అయ్యారీ మగువలు. ఎడెల్ గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రపిస్ట్ లిస్ట్-2023లో స్థానం సంపాదించుకున్న వారిలో వీరి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే..

**విద్య, వైద్యం కోసం రూ.110 కోట్లు ... సుస్మిత బాగ్చి**

ఎంత సంపాదించామన్నది కాదు.. సమాజానికి మనం ఏం చేశామన్నదే ముఖ్యం అంటారు సుస్మిత. ఈమె ప్రముఖ ఒడియా రచయిత్రి. కటక్‌లో పుట్టిపెరిగారు. పొలిటికల్ సైన్స్‌లో పిజి చేసి ఢిల్లీ విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పనిచేశారు. పదిహేనేళ్ల వయసులో సుబ్రతో బాగ్చీతో పరిచయం కాస్తా పెళ్లికి దారితీసింది. ఆయన మైండ్‌ట్రీ వ్యవస్థాపకుల్లో ఒకరు విప్రోలో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగరీత్యా ఈ దంపతులు కొన్నాళ్లు యూఎస్‌లో ఉన్నారు. అక్కడే వీరికి పాఠశాలల్లో బోధించడం, వివిధ సామాజిక ప్రయోజనాల కోసం నిధులు సేకరించడం అలవడింది. తర్వాత ఇండియాకు తిరిగొచ్చి మరికొందరితో కలిసి సుబ్రతో మైండ్‌ట్రీ సంస్థను నెలకొల్పారు. తమ సంపదలో కొంత విద్య, వైద్యంపై ఖర్చు చేయాలనేది సుస్మిత దంపతుల ఆలోచన. అందుకోసమే భువనేశ్వర్‌లో 750 పడకల క్యాన్సర్ ఆసుపత్రి, పాలియేటివ్ కేర్‌లకోసం తమ 20 ఎకరాల భూమిని రాసిచ్చారు. బెంగలూరులో ఐఐఎస్‌సికి 832 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం రూ. 425 కోట్ల విరాళం అందించారు. తాజాగా 2023 సంవత్సరానికిగానూ విద్య, వైద్య రంగాలకోసం రూ.110 కోట్ల రూపాయలను వితరణ అందించి ఈ దాతృత్వ జాబితాలో స్థానం సంపాదించుకున్నారు.

**రూ.170 కోట్లు అందుకే ! రోహిణి నీలేకని ....**

ఇన్ఫోసిస్ సహ, వ్యవస్థాపకుడు నందన్ నీలేకని భార్యగానే కాదు.. సామాజిక సేవకురాలిగానూ రోహిణి అందుకున్నారీమె. ముంబయిలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. అక్కడే ఎలిఫెన్‌స్టోన్ కాలేజీ నుంచి ఫ్రెంచ్ సాహిత్యంలో పట్టా పొందారు. కాలేజీ రోజుల్లోనే నందన్ పరిచయం.. ఆపై పెళ్లి.. జర్నలిస్టుగా కెరియర్‌ను ఆరంభించిన ఆమె.. ఇన్ఫోసిస్ కష్టాల్లో ఉన్న తొలి నాళ్లల్లో నందన్‌కు అండగా నిలిచారు. తన దగ్గరున్న 10 వేల రూపాయలను ఆ సంస్థ లో పెట్టుబడి పెట్టారు. ఆ తర్వాత ఇన్ఫోసిస్ సంస్థ విజయాల బాటలో నడవడంతో రోహిణి సంపద కూడా పెరిగింది. అదే సమయంలో రోహిణిలో ఉండే ఉదార భావాలు సామాజిక సేవపై దృష్టిపెట్టేలా చేశాయి. నీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అర్ఘ్యం ఫౌండేషన్, ప్రతిభగల విద్యార్థులకోసం ఏక్‌స్టెప్, అక్షర ఫౌండేషన్‌లను ఏర్పాటు చేశారు. రోహిణి మంచి రచయిత కూడా! 'నోని' అనే కలం పేరుతో పిల్లలకోసం అనేక రచనలు చేశారు. దేశ, విదేశాలకు చెందిన అనేక ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సభ్యురాలిగానూ ఉన్నారు. నీలేకనికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడు రూ.170 కోట్లను సేవకోసం ఖర్చుపెట్టి ఈ జాబితాలో పదో స్థానాన్ని



**ఆ సాఫ్ట్‌వేర్ ఉద్యోగే సంపన్న దాతగా మారి... రాధా వెంబు**

ప్రపంచ వ్యాప్తంగా ఈ-మెయిల్ సర్వీసెస్ అందించే సంస్థల్లో ఒకటైన జోహోను మేటిగా నిలబెట్టడంలో రాధ వెంబుది కీలకపాత్ర. అన్న శ్రీధర్ వెంబుతో కలిసి ప్రారంభించిన 'జోహో కార్పొరేషన్' లోకి సాధారణ ఉద్యోగిగా అడుగుపెట్టారామె. 16 ఏళ్ల సంస్థ ప్రయాణంలో కఠిన సవాళ్లెన్నో దాటి అంతర్జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి సంస్థగా నిలబెట్టారు. వివక్షలేని, స్వేచ్ఛా పని వాతావరణంలో ఉద్యోగులు పనిచేసుకునే వెసులుబాటు కల్పించి జోహో పని సంస్కృతికో గుర్తింపు తెచ్చారు. ఇవన్నీ ఆ కంపెనీని విజయాల బాటలో నడిపించాయి. తాజాగా ఆమె అత్యంత ధనవంతురాలిగా సంపన్నుల జాబితా లోనూ చోటుదక్కించుకున్నారు. ఈ ఏడాది సామాజిక సేవకోసం 13 కోట్లు వెచ్చించడంతో ఫిలాంత్రఫిస్ట్‌ల జాబితాలో స్థానం సంపాదించుకున్నారామె. రాధ సామాజిక, సేవాకార్యక్రమాలు అంటే ఇష్టమని చెబుతారు. ❑

# హెల్తీగా రాగి డోనట్స్

**కావలసినవి :**
మైదాపిండి- 1 కప్పు, పంచదార పొడి- 1 కప్పు, వైట్ వెనిగర్, వెనీల ఎసెన్స్ బేకింగ్ సోడా -2, టీస్పూన్ చొప్పున, ఉప్పు-అర టీస్పూన్, మజ్జిగ-2 కప్పు, గుడ్లు -1, రాగిపిండి-1 కప్పులు, నూనె- 2 టేబుల్ స్పూన్లు...

**తయారీ విధానం :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో మైదాపిండి, పంచదార పొడి, బేకింగ్ సోడా, వెనీలా ఎసెన్స్, గుడ్లు, నూనె, వైట్ వెనిగర్, రాగిపిండి, తగినంత ఉప్పు వేసుకుని.. కొద్దికొద్దిగా మజ్జిగ పోస్తూ బాగా కలిపి పెట్టుకోవాలి. అవసరం అయితే కొద్దిగా నీళ్లు కలుపుకోవచ్చు. డోనట్స్ మేకర్‌కి కొద్దిగా నూనె రాసి, కలిపి పెట్టుకున్న మిశ్రమాన్ని కొద్దికొద్దిగా వేసి ఓవెన్‌లో బేక్ చేసుకోవాలి. అభిరుచిని బట్టి చాక్లెట్ క్రీమ్, డ్రైఫ్రూట్‌తో నచ్చిన విధంగా గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑



# కొబ్బరి పీచు పారేస్తున్నారా !



**కొబ్బరికాయలతోపాటే వచ్చే పీచుని.. పారేస్తున్నారా? దాని ప్రయోజనాలు తెలిస్తే మీరలా పారేయరు...**

- పాత్రలు తోమడానికి స్టీల్ స్క్రబ్బర్ కన్నా కొబ్బరి పీచు సౌకర్యంగా ఉంటుంది. ప్లాస్టిక్ స్క్రబ్బర్‌తో పోలిస్తే పర్యావరణహితం కూడా..
- ఇత్తడి పాత్రలో కొబ్బరి పీచును పొట్టులా చేసి వేసి అందులో కొద్దిగా కర్పూరం వేసి మండిస్తే ఇంట్లో దుర్వాసనలు దూరమవుతాయి. దోమల బెడద కూడా ఉండదు.
- నరిసిన జుట్టుకు ఇది డైలా కూడా ఉపయోగపడుతుంది. ఒక పాత్రలో కొబ్బరి పీచు వేసి నల్లగా మరేంతవరకూ వేయించుకోవాలి. తర్వాత దాన్ని మెత్తగా పొడిగా చేసుకుని అందులో కొబ్బరి నూనె, ఆవనూనె వేసి ప్లేస్ట్‌గా చేసుకుని తలకు పట్టించుకోవాలి. ఆరాక కడిగేస్తే జుట్టు రంగు మారుతుంది.
- కొంతమంది ఆర్థరైటిస్ కారణంగా బాధపడుతుంటారు. అలాంటి వారికి కొబ్బరి ఔషధంలా పనిచేస్తుంది. ఈ పీచుతో టీ తయారు చేసుకొని తాగడం వల్ల దీనిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పులను నయం చేస్తాయి. ❑

# అమ్మాయికి ఇలా చెప్పి చూద్దాం !



పాపకి పీరియడ్స్ గురించి ఏ వయసు నుంచి చెప్పాలి? ముందే చెబితే అనవసర కుతూహలం మొదలవుతుందేమో.. అలాగని చెప్పకపోతే తెలియక కంగారుపడుతుందేమో మీరూ ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నారా? పదేళ్ల వయసు నుంచే అమ్మాయిలకు ఈ విషయాల గురించి తల్లులు కొద్దికొద్దిగా అవగాహన తీసుకురావచ్చు. ఇందులో బిడియ పడాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని గురించి ఎంత ఆత్మవిశ్వాసంతో మాట్లాడితే పిల్లలు కూడా అంతే చక్కగా అవగాహన చేసుకుంటారు. అదేదో రహస్యంలా దాచిపెట్టి, బయపడుతూ చెబితే.. అది మాట్లాడకూడని అంశంగా భావిస్తారు నెలసరి, ఆ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, శుభ్రత గురించి చెబుతూ ఉంటే పిల్లలు దీనో సహజమైన విషయంగా భావిస్తారు.

- పిల్లలు కుతూహలంకొద్దీ లేదా అమాయకత్వంతో నెలసరి గురించి ఎన్నో ప్రశ్నలు అడుగుతుంటారు. అలాంటప్పుడు 'నోర్ముయ్.. ఎక్కడ నేర్చుకుంటున్నావ్? ఎవరు నేర్పుతున్నారు. అంటూ బెదిరించడం తిట్టడం చేయొద్దు. ఎంత వరకూ చెప్పాలో అంతవరకూ అవగాహన కలిగిస్తే సరిపోతుంది.
- ఈ మధ్యకాలంలో ఆరోగ్యం, లైంగిక విషయాలపై అవగాహన తెచ్చే ఎడ్యుకేషన్ వీడియోలు, మెనుస్ట్రుపీడియా వంటి వెబ్‌సైట్‌లు, పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. అమ్మాయి పెద్దదవుతోంది అనుకున్నప్పుడు ఇలాంటి వీడియోలని మీ పర్యవేక్షణలో చూపించి అవగాహన కల్పించవచ్చు. ఈ సమయంలో ఏమి తినాలి, శుభ్రంగా ఎలా ఉండాలి, శానిటరీ నాప్కిన్స్ వాడకం వంటివి నేర్పించవచ్చు. ❑

# అందుకే గుడ్డు.. సూపర్‌ఫుడ్ .. !

**ఉడికించిన కోడిగుడ్డు, పాలు అల్పాహారంగా తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్న విషయం తెలిసిందే. ఇతర అల్పాహారాల్లో లభించని పోషకాలు ఇందులో నిక్షిప్తమై ఉండడమే ఇందుకు కారణం. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు.. ఇవన్నీ కోడిగుడ్డులో పుష్కలంగా లభిస్తాయి.**

- పిల్లలకు అందించే ఆహారంలో కోడిగుడ్డు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో ఉండే విటమిన్ ఎ, ల్యూటిన్, జియాక్సాంథిన్.. లాంటి యాంటీఆక్సిడెంట్లు కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడడంతోపాటు రేచీకటి నుంచి విముక్తి కలిగిస్తాయి.
- ఒక కోడిగుడ్డులో 1.5 గ్రాముల పచ్చసొన 213 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్, 75 క్యాలరీలు ఉంటాయి. మన రోజూ తీసుకునే ఆహారంలో కొలెస్ట్రాల్ 300 మిల్లీగ్రాములకు మించకూడదు. కాబట్టి రోజూ ఒక గుడ్డు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన కొలెస్ట్రాల్‌లో అధిక మొత్తం లభించినట్లే.
- జీవక్రియలు సక్రమంగా సాగడంతో పాటు ఆరోగ్యంగా ఉండడానికి కోడిగుడ్డులోని ప్రొటీన్లే కారణం. అలాగే ఇందులో విటమిన్ పి తప్ప మిగిలిన అన్ని విటమిన్లు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి.
- తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రొటీన్లు, ఖనిజాలు ఉండే



కోడిగుడ్డు.. ఎముకలు, కండరాలు.. దృఢంగా తయారు కావడానికి తోడ్పడుతుంది. ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.

- కోడిగుడ్డులోని తెల్లసొనలో ప్రొటీన్లు, నియాసిన్, రైబోఫ్లేవిన్, క్లోరిన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, సల్ఫర్, జింక్.. వంటి ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. అలాగే పచ్చసొనలో విటమిన్ ఎ,డి,ఇ అధికంగా ఉంటాయి. వీటితో పాటు ఫోలికామ్లం, ఐరన్,క్యాల్షియం, కాపర్, సల్ఫర్‌లు కూడా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా అవసరం. అలాగే గడ్డులో లభించే ఐరన్ శరీరంలో సులభంగా కలిసిపోతుంది.
- శరీరం, గుండె ఆరోగ్యానికి అవసరమైన ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుడ్డులో అధిక మొత్తంలో ఉంటాయి.

**ప్రయోజనాలెన్నో.......**

- కోడిగుడ్డులో లభించే ఫోలేట్ పుట్టుకతో సంక్రమించే వ్యాధులను చాలావరకు తగ్గిస్తుంది.
- ఉదయం పూట ఇతర అల్పాహారానికి బదులు గుడ్డు తీసుకునే వారు బరువు తగ్గుతారని ఓ అధ్యయనంలో వెల్లడైంది. అలాగే గుడ్డులో ఉండే పెప్టైడ్స్ వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కూడా రుజువైంది.
- మరో విషయం ఏంటంటే.. మహిళల్లో ఎవరైతే రోజూ క్రమం తప్పకుండా కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకుంటారో వారిలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం 24 శాతం తక్కువని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. దీనికి కారణం గుడ్డులో ఉండే కోలిన్ అనే పదార్థం. ఇది మెదడు, నాడీ మండలాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా చాలా అవసరం. ఒక గుడ్డు నుంచి 20 శాతం వరకు కోలిన్ లభిస్తుంది. ఇది కాలేయ జబ్బులు తగ్గించడంలో, ధమనులు దృఢంగా ఉండడానికి తోడ్పడుతుంది.
- గుడ్డులో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. శరీరానికి ఎండ తగలకపోవటం, సరైన పోషకాహారం తీసుకోపోవటం వల్ల ప్రస్తుతం చాలామంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. దీంతో మధుమేహం, ఎముకలకు సంబంధించిన సమస్యలు పొంచి ఉంటున్నాయి. అందువల్ల గుడ్డును ఆహారంలో చేర్చుకోవటం మంచిది.
- ప్రొటీన్లతో నిండిన గుడ్డులో మనకు అవసరమైన అన్నిరకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా చేసినప్పుడు తిరిగి శక్తిని పుంజుకోవటానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ❑

# ఆచరణ ముఖ్యం సుమా !

ఆధ్యాత్మికం



మనం చేసే పనుల్లో ఏ విధమైన దోషము లేకుండా చూసుకోవాలి. నిత్య జీవితంలో సత్సంకల్పములు, సద్గుణములు, సత్ ప్రవర్తన అల వరచుకుంటే చాలును. ఏదో తపస్సులకు, యోగాలకు, ధ్యానాలకు పోనక్కరలేదు.

డ్యూటీ ఈజ్‌గాడ్. కర్తవ్య నిర్వహణే దైవారాధనగా భావించాలి. భగవద్గీతలో చూస్తే కర్మ, ఉపాసన, జ్ఞానం (వర్క్, వర్షిప్, విజ్‌డమ్) అని చెప్పబడింది. ఈ రోజుల్లో గీతాపారాయణము, గీతా ప్రచారములు, బాగా జరుగుతూనే వున్నాయి. గీతలోని ఏడునూర్ల శ్లోకాలను కంఠస్థం చేసేదానికన్నా, ఒక్క శ్లోకామునైనా ఆచరణలో పెట్టాలి. మనం ఎన్ని గ్రంధములు చదివినప్పటికిని, ఎంత మంది మహనీయులుబోధలు విన్నప్పటికీనీ వాటికి మనం హృదయంలో ఎంత చోటు ఇస్తున్నామో, దేనిని మనం ఆచరణలో పెడుతున్నామో, అది మాత్రమే భద్రంగా నిలుస్తుంది. కావున, విన్న విషయాలనూ, చదివిన విషయాలనూ ఆచరణలో పెట్టి భద్రం చేసుకోవాలి. కేవలం కట్టు, బొట్టు, భాష, వేషము ఇవి కేవలం బాహ్య సంబంధమైనవే. ఆచరణే అంతర్‌శుద్ధి చేసేది. అలాంటి ఆచరణే ముఖ్యం. ఆచరణలో లేకపోతే ఎన్ని పుస్తకాలు చదివినా ఏమిటి ప్రయోజనం? పుస్తకములోనిది మస్తకములో చేర్చుకోవాలి. అప్పుడు మస్తకమే ఒక పుస్తకమైపోతుంది. దీనిని హస్తము ద్వారా ఆచరణలో పెట్టినప్పుడే చదివినందుకు సార్థకత. ఆచరణే ముఖ్యం సుమా! ప్రతినిత్యమూ ఒక గంట అయినా భగవతాధ్యానము చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. భగవన్నామము మీ నాలుకపై నాట్యంమాడాలి. జీవితాన్ని ఆనందమయం గావించుకోండి.

- డా.పులివర్తి కృష్ణమూర్తి

# సన్నబడేందుకు తినండి..

**సాధారణంగా తింటే బరువు పెరుగుతామనుకుంటాం. కానీ వీటిని తింటే తగ్గొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందామా!**

**నట్స్ :** అన్ని రకాల నట్స్‌లోనూ వెజిటబుల్ ప్రొటీన్ శాతం ఎక్కువగా దొరుకుతుంది. గుండెకు మేలు చేసే అన్‌శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, విటమిన్ ఇ, మెగ్నీషియం, పొటాషియం, సహజంగా మొక్కల నుంచి అందేస్టీరోల్స్ వంటివన్నీ లభిస్తాయి. రోజూ గుప్పెడు నట్స్‌ని ఎంచుకోవడం వల్ల సగటున కనీసం ఐదుశాతం కొలెస్ట్రాల్‌ని తగ్గించే శక్తి ఉంటుందట. ముఖ్యంగా గంటల తరబడి కదలకుండా కూర్చునే ఉద్యోగినులు వీటికి ప్రాధాన్యం ఇవ్వడం మంచింది.

**పండ్లూ కూరగాయాలు :** వీటిల్లో శాచురేటెడ్ ఫ్యాట్‌లు తక్కువగా ఉంటాయి. సమతుల పోషకాలు కలిగిన ఆకుకూరలు, కాయగూరల్ని రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. అప్పుడు అందం, ఆరోగ్యం కూడా, టిఫిన్ తిన్న తరువాతఓ పండు తినాలి. చపాతీ, అన్నం కంటే ఎక్కువగా కూరతీసుకోవడం మంచిది. ఫలితంగా జీర్ణప్రక్రియ మెరుగ్గా ఉంటుంది. జీవక్రియా రేటు బాగుంటుంది. ఫలితంగా ఆరోగ్యకమైన బరువు మీ సొంతమవుతుంది.

**సోయా:** సోయా ఉత్పత్తుల్లో సహజంగానే శాచురేటెడ్ ఫ్యాట్ తక్కు వగా ఉం టుంది. అలానే ఇందు లోని కొన్ని రకాల ప్రొటీన్లు శరీరంలోని కొలెస్ట్రాల్‌ని సమన్వయం చేస్తాయి. పదిహేను గ్రాముల సోయా ఉత్పత్తులను రోజూ తీసుకోవడం వల్ల మీ శరీరంలో కనీసం ఆరు శాతం కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. అంతేకాదు పాలూ, పెరుగూ తినని వారు ప్రత్యామ్నాయంగా దీన్ని ఎంచుకోవచ్చు.



**ఓట్స్-బార్లీ :** ఓట్స్, బార్లీ రెండింటిలోనూ అధి మోతాదులో శరీరంలో కరిగే పీచు ఉంటుంది. ఈ బీటా గ్లూకోన్ జెల్‌లా రూపాంతరం చెంది కొలెస్ట్రాల్‌ని పేగులు గ్రహించకుండా అడ్డుకుంటుంది. అందుకే అదనంగా కొవ్వు పేరుకునే అవకాశం తక్కువ. త్వరగానూ బరువు తగ్గొచ్చు. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.